REGISTERED No. 1118

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA

Founder
K NAGESWARA RAO

Editor
S. SAMBHU PRASAD

Vol. 27 } మద్రాసు 31-12-40 మంగళ వారము MADRAS, TUESDAY DECEMBER 31, 1940 { No. 266

314863

కావలెను

పురాతనమైన ఒక బొంబాయి యిన్సూరెన్సు కంపెనీకి మంచి మరతులమీద అర్హులైన ఏజంట్లు కావలయును. శాశ్వతమైన ఉద్యోగములు. చెంగానే టి యస్. రావు, బిసెంట్ రోడ్డు, బెజవాడ అని వ్రాయుడు.

ఇండ్లకు వైరింగు

బి. సాంబశివరావు అండ్ బ్రదర్స్, హౌస్ వైరింగ్ కంట్రాక్టర్స్ & లెంపరరీ లైటింగ్ సప్లైర్స్, బ్రాడీపేట, గుంటూరు.

ఏజంట్లు కావలెను

పట్టుగుడ్డలు, వర్టింగులు, చీరెలు, నూట్లు వివిధరకములు చిల్లరగా, టోకుగా అమ్ముటకు ఏజంట్లు కావలెను. పూర్తివివరములకు నమూనాలకు వ్రాయుడు.
Golden Eagle Knitting, Ludhiana.

కావలెను

సిల్కు, నూలు, పులెస్ గుడ్డలకు ఏజంట్లు కావలెను. మరతులు సరసం. కాంపిల్సు ఉచితం. అల్లికవస్తువులుకూడా కాంపిల్సుతో పంపబడును.
GIRSON KNITTING WORKS,
Ludhiana.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే కంపెనీ లిమిటెడ్.,

ఈ రైల్వే ట్రిప్లికేన్ టౌన్ బుకింగు ఆఫీసును నెం. 71 పైక్రాఫ్ట్సు రోడ్డుకు మార్చబడుననియు, సదరు బుకింగు ఆఫీసు కార్యనిర్వాహము యీ క్రొత్త విలాసమునకే జరుగుననియు యిందు మూలముగా ప్రజలకు తెలియజేయడమైనది.
టి. స్టీఫెన్‌సన్,
చీఫ్ కమర్షియల్ మానేజరు.

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్.

(1907 సం॥లో స్థాపితము)

చందాచేసిన మూలధనం రు. 47,92,800
చెల్లించిన మూలధనం ,, 12,79,280
రిజర్వుడి ఇతరధనములు ,, 19,20,096

విదేశమారకము మొదలగు అన్నివిధము లగు బ్యాంకింగ్ వ్యాపారములు జరుపబడును.

వివరములకు యీబ్యాంకుయొక్క ఏ ఆఫీసునైనను వ్రాయుడు.

శ్రీదుర్గాకళామందిరము

బెజవాడ.

1-1-41 బుధవారం మొదలు

ఎమ్. ఆర్. కృష్ణమూర్తి, పి. ఎస్. రత్నాబాయి, పి.ఎస్.సరస్వతిబాయి మున్నగు విఖ్యాత నటీనటులు నటించిన

నల్లతంగాల్

NALLA THANGAL

తమిళ చిత్రము.

రాబోవు తెలుగు ఫిల్ము:—
మిస్ శాంతకుమారి నటించిన
ధర్మపత్ని
10—1—41 శుక్రవారం మొదలు.

అర్షరసాయనశాల

ముక్త్యాల (కృష్ణా)

మా ప్రసిద్ధౌషధములను ఒకసారి వాడిచూడుడు:
1. అభ్రకభస్మము (అమృతమువంటిది)
2. వసంతకుసుమాకరము (ప్రమేహములకు పెన్నిధి)
3. మహాసూతికాభరణము (బాలింతలకు పరమౌషధము)
4. సువర్ణ సుందరరసము (సర్వమేహములకు సంజీవి)
5. క్షీరబలాతైలము (వాతరోగములకు వజ్రాయుధము)
6. మహా సూర్యావర్తి (పైత్యరోగాలను పారదోలును)

ఇంకా సమస్తాయుర్వేదౌషధములు దొరకును. స్వయముగా వచ్చిగాని, ఉత్తరప్రత్యుత్తరముల ద్వారాగాని సలహా పొందవచ్చును

Consulting Physician:—
ఆయుర్వేదభూషణ పెం॥
వేటూరి శంకరశాస్త్రి ఎ ఎం ఎ॥

అమ్మకపు నోటీసు

మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచర్
Civil Suit No 483 of 1930
O S A No 85 of 1932

అప్పిలెంటు.—పి టి కృష్ణస్వామిఅయ్యంగారు.
రెస్పాండెంట్సు - జే గౌరియమ్మ
మరియు ఇతరులు.

తణ్జీగారు - జి నరసింహులు చెట్టి (రిసీవరు)

7-11-1940 తేదీన పై సూటు విషయంలో యీకోర్టువారు జారీచేసిన వారంటు ప్రకారం యీక్రింద అస్తిని 17-1-1941 నేదీ శుక్రవారం సాయంత్రము 4 30 గంటలకు మద్రాసు షెరీఫ్ గారిచే అస్తి అమరణంలో వేలము వేయబడును

డోర్ నెం 60 రు ఇల్లు స్థలము, గోవిందప్ప నాయక్ వీధి, జి టి మద్రాసు

అమ్మకముయొక్క పూర్తివివరములు అమ్మకపుప్రకటన మద్రాసు షెరీఫ్ ఆఫీసులో గోరకు ప్రకటన కాపీలలో చూచుకొనవచ్చును.
20-12-40 | మద్రాసు షెరీఫ్.

టెండరు నోటీసు

కృష్ణజిల్లా, తిరువూరుతాలూకా, కోదూరు గ్రామము తాలూకా 'సి' ఖండము అమ్మకము విషయమై,

ది 29-2-40 తేదీగల క్రయదస్తావేజు రీత్యా యీ బ్యాంకివారికి దఖలుపడి స్వాధీనములో యున్న కృష్ణజిల్లా తిరువూరుతాలూకా కోదూరు గ్రామములోని 'సి' ఖండతాలూకా రమారమి యు 918-17 పెంట్లు మెరకపల్లము ధూనులున్నూ అందలి యాపత్తు ఫలవృక్షములతో సహా తిరిగి అమ్మబడును. బలయువారు ది 16-1-41 తేదీలోగా ఈదిగువ విలాసమునకు స్టీడుకవరులో టెండరు చేసికొనవలయును రు 100-0-0 లు (రూపాయలు) ధరావతు ఈ బ్యాంకు లేనిచో టెండర్లు స్వీకరింపబడు ది 16-1-41 నే వాడవలసి టెండర్లు తీసికొనుటకు టెండర్లు దాఖలుపేరుతో లోబడి

ఒకరికొకరు వీడకు జాన్, తో అనుస్తూ పిలుస్తుంది అటు కలిసినందువల్ల ఫీటరు ఎంతో

సిద్ధమగు ఆహారము లేక దిద్ధిగ ఇవ్వవచ్చును అది ——నుపాలు, ప్రత్యేక మీ జీర్ణశక్తికి తగినది.

యుండి

దీనిని జాగ్రతగా చదువుకొనుడి

1 ఒకశేరు పాలలోనుండి ¼ శేరు వెన్న తీయుట
2 పాలుగుపైలకు రబ్బరు సాల్యూషన్ తయారుచేయుట
3. మ్యూకిక్ కలర్ తయారుచేయుట
4 మైనపువత్తులు చేయుట
5 మ్యూజిక్ పాములను చేయుట
6. వనస్పతి సంబంధమగు చీనిని తయారు చేయుట
7 ఇమిటేషన్ బంగారమును తయారు చేయుట
8 జుట్టు ఉంగరములతో చట్టుకొనుటకు నూనెను తయారుచేయుట
9 లైంజూస్ గ్లిసరిక్ ఆయిల్ తయారు చేయుట

పైవాటిలో దేనికైనను పూర్తి వివరములు, తయారుచేయు విధము ఒకరూపాయకు వ్రాసి పంపబడును పోస్టేజి 4 అణాలు రు. 5/-ల ఆర్డరుకు పోస్టేజి ఉచితము. పోస్టేజి బిళ్లలు అంగీకరింపబడును. మరియు 1940 ట్రేడ్ మార్కున్ను ఆర్టు వివరములకు వ్రాసివచో ఉచితముగా తెలుపబడును

ది గ్లోబ్ ట్రేడింగ్ కంపెనీ,
పేటెంటు అండ్ ట్రేడ్ మార్కు ఏజంట్లు,
బెజవాడ.

రోజాపుష్ప లేహ్యము

మధురమయినది మలబద్ధకము, అజీర్ణము, కడుపు వాయువు, మూలవ్యాధి మొదలగు వాటిని హరించి కాలవిరేచనమును చక్కగా కలిగించును 15 తులా డబ్బి రు 0-10-0 వి పి చార్జి రు 0-7-0.

పి. శి. ఏ. అండు కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పెరిపేపి, బెల్లూరు

ది హిందుస్థాన్ మ్యూచుయల్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

ప్రధానకార్యాలయము
మచిలీపట్టణము.

నూతన సంవత్సర ప్రారంభ సందర్భమున వారి పట్టాదార్లకు, ఏజెంట్లకు యితర సంబంధీకుల కందరకు నూతన సంవత్సరము సౌఖ్యదాయకముగ నుండు గాక యని కోరుచున్నారు.

భీమావలన కుటుంబ చికాకులు నశించును. కనుక మీ జీవితములను భీమాచేసికొని సుఖజీవనమును గడుపుడు. ఇదే మా నూతన సంవత్సర సందేశము.

శ్రీరామకోటి సీతారామాంజనేయ దక్షిణయాత్రా స్పెషల్ ట్రైన్

ఏలూరునుండి ది 2-1 41 తేదీ గురువారంనగలు 1¾ గంటలకు బయలుదేరును.

వైకుంఠ ఏకాదశీలకు శ్రీరంగం ప్రత్యేక దర్శనము

మద్రాసు, చెంగల్పట్టు, కంచి, చిదంబరం, వైదీశ్వరంకోవెల, కుంభకోణం, శ్రీరంగం, జంబుకేశ్వరం, తియుచునాపల్లి, రామనాథపురం, (నవపాషాణం, దర్భశయనం) రామేశ్వరం, ధనుష్కోటి, మధుర, తిరుకోట్టియలూరు, తిరువన్నామలై, తిరుపతి, కాళహస్తి, నెల్లూరు, మొదలగు క్షేత్రములు.

3-వ తరగతి టిక్కెటు 1-కి భోజనం, యాత్రికులపన్ను, యుద్ధపన్ను సహా ఏలూరు నుండి రు. 41-0-0

నెల్లూరునుండి వచ్చువారికి	రు. 34—8—0	బెజవాడనుండి ..	రు. 40—0—0
ఒంగోలు	37—0—0	రాజమండ్రి	43—0—0
తెనాలి ..	39—8—0	కాకినాడ .	44—8—0

ఏ స్టేషనులో ఎక్కినవారిని మరల ఆయాస్టేషనులో దింపబడును.

పూర్తి వివరములకు.
శ్రీరామకోటి సీతారామాంజనేయ యాత్రా స్పెషల్ ట్రైన్, ఏలూరు.
(ఏజంట్సు—రామమోహన్ కంపెని)

జీవితయాత్ర ప్రారంభదినములలోనే మితవ్యయమును ప్రోత్సహించి మీ పిల్లవానికి తగినంత ఆస్థిని కూడ బెట్టుడు.

పిల్లలకు ద్రవ్యమును కూడ బెట్టుటకై ఉద్దేశింపబడిన బిడ్డల డెఫర్డు ఎష్యూరెన్సు ననుసరించి ఒక పాలసీని "ఓరియంటల్" కంపెనీలో తీసుకొనుడు

ఈ కంపెనీ భారత జీవితభీమా కంపెనీలలో కెల్ల చాల ఎక్కువ పలుకుబడిగలది. గట్టి పునాదిగలది.

బిడ్డల డెఫర్డు ఎష్యూరెన్సు

తండ్రి తన కుమారునికొఱకు ద్రవ్యమును కూడ బెట్టుటకు ఇదొక క్రొత్త స్కీము దీని ననుసరించి కొంచెము ప్రీమియం చెల్లించుచు తండ్రి తన బిడ్డకు హోల్ లైఫ్ లేక ఎండోమెంటు పాలసీని తీసుకొనవచ్చును బిడ్డకు 22 సం॥ లకు పైన నిర్ణయించిన వయస్సపుడు భీమా రిస్కు ప్రారంభమగును

ఓరియంటల్ గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

1874, స్థాపితము — హెడ్ ఆఫీసు బొంబాయి

వివరములకు ఈ దిగువ విలాసములకు వ్రాయుడు -

బ్రాంచి సెక్రటరీ
ఓరియంటల్ లైఫ్ ఆఫీసు,
గాడేవారి వీధి, విశాఖపట్టణము

బ్రాంచి సెక్రటరీ
ఓరియంటల్ లైఫ్ ఆఫీసు,
ఆర్మేనియన్ వీధి, మద్రాసు

సాధన ఔషధాలయము

ఢాకా (బెంగాలు)
అధ్యక్షుడు: జోగేష్ చంద్రఘోష్,
(ఆయుర్వేదశాస్త్రి),
ఎం. యె, ఎఫ్. సి. యస్. (లండన్),
ఎం. సి యస్.,
(అమెరికా), పూర్వము బగల్పూరు కాలేజిలో రసాయనశాస్త్రోపాధ్యాయుడు
బ్రాంచి —
17-A, బ్రాడ్వే, మద్రాసు.

సర్వజ్వరవటి:— ఏలాటి జ్వరమునైనను, యిది తప్పకగుణపఱచును, మలేరియా, కాలాజ్వరం, ఇన్‌ఫ్లుయంజా మొదలగు సకలవిధ జ్వరములకు యద్భుతముగా పనిచేయును. ఒకపర్యాయము, యీ సర్వజ్వరవటి, వాడినవారు రెండవ మందుకై ఆలోచనచేయ నవసరము లేదు.

శుక్రసంజీవన్:— అన్నివిధములగు వీర్యసంబంధ వ్యాధులను కడిపి వీర్యమును వృద్ధిచేయు ఔషధము వీర్యమును వృద్ధిపరచి, శరీరమునకు కాంతి, బలమును చేకూర్చును.

N. B —అన్నిరకముల మందులు వాటివుపయోగములుకల మాయొక్క పెద్దక్యాటలాగునకు మాకువ్రాసి ఉచితముగా బడయుడు.

Sole Agents —ఆంధ్ర, హైదరాబాద్ & నైజాం, జిల్లాలకు,

శ్రీనివాస మెడికల్ అండ్ ఫ్యాన్సి మార్టు,
రేపల్లె (M. & S. M. Ry) గుంటూరు డిస్ట్రిక్టు.

ఆంధ్రజిల్లాలలో మా మందులుఅమ్ము సబ్ ఏజంట్సు:

నెల్లూరు జిల్లా

శ్రీసీతారామా మెడికల్ స్టోర్సు, కోట
శ్రీ సుబ్బారావు అండ్ బ్రదర్సు, గూడూరు
శ్రీ సదాశివ మెడికల్ హాలు, ట్రంకురోడ్, నెల్లూరు
యం. యస్ రామా ఫార్మసీ, ఆత్మకూరు.
భవాని మెడికల్ స్టోర్సు, కావలి

గుంటూరుజిల్లా

తాతా జాలయ్యశెట్టిగారు, ఒంగోలు,
ముదూరు యానాదిశెట్టిగారు, చీరాల.
కె సుబ్బారాయుడుగారు, బాపట్ల.
పి వి పార్థసారథిగారు, పొన్నూరు.
గుడివాడ హనుమంతరావుగారు, తెనాలి
డి కోటయ్యదాసుగారు, పట్నం బజారు, గుంటూరు
ది మెడికల్ స్టోర్సు, సత్తెనపల్లి.
ది ఆయుర్వేదిక్ అండ్ అల్లోపతిక్, మెడికల్ కన్సర్న్—వర్షరావుపేట
జవహర్ స్టోర్సు, చిలకలూరుపేట

కృష్ణాజిల్లా

వెంకటరమణ మెడికల్ హాల్, పాత్రరోడ్ బెజవాడ, బ్రాంచి, గవర్నరుపేట
మారుతీ మెడికల్ స్టోర్సు, కంకిపాడు
చర్కా మెడికలు హాలు, పామర్రు
ఆనంద ఫార్మసీ, మచిలీపట్టణం.
చన్నగిరి కోటయ్య బ్రదర్సు, అవనిగడ్డ
ది గుడివాడ మెడికల్ స్టోర్సు, గుడివాడ
ధనంజయా అండ్ కో, నూజివీడు-తిరువూరు.
శ్రీ గణపతి అయిరన్ అండ్ స్టీలువర్కు నూర్టు మైలవరం
హనుమాన్ అండ్ కో, నందిగామ.
కంభంపాటి నాగభూషణంగారు, జగ్గయ్యపేట.

పశ్చిమగోదావరిజిల్లా

శ్రీ కుసుమ హర్షాధ మెడికల్ హాలు, ఏలూరు
ధన్వంతరి మెడికల్ హాలు, తాడేపల్లిగూడెం
ది మెడికల్ ఎంపోరియమ్సు, తణుకు.
వి యస్ స్వామి & సన్సు, పాలకొల్లు
రాధాకృష్ణ మెడికల్ స్టోర్సు, నర్సాపూరు
ఇర్రింకి సత్యనారాయణమూర్తిగారు, భీమవరం
సన్నిధి శ్రీరంగనాయకులుగారు, ఆకివీడు

తూర్పుగోదావరిజిల్లా

బారం సత్యనారాయణగారు, రాజోలు
డెల్టా మెడికల్ స్టోర్సు, అమలాపురం
S. K. C. మెడికల్ స్టోర్సు, క్రొత్తపేట
శ్రీ లక్ష్మీ మెడికల్ స్టోర్సు రామచంద్రపురం.
కరణ్జి కనకయ్య బ్రదర్సు, మండపేట
ది హోల్సేల్ మెడికల్ స్టోర్సు, రాజమండ్రి
కె జగ్గన్నరావు & సన్సు, సామర్లకోట-పెద్దాపురం.
హెల్త్ & కో, కాలేజివీధి, కాకినాడ
శ్రీ కృష్ణ మెడికల్ హాలు, పిఠాపురం.
పి గంగరాజు సన్సు, తుని.

విశాఖపట్టణం జిల్లా

పి సీతారామయ్యగారు, ఎలమంచిలి.
డ్రగ్ స్టోర్సు, అనకాపల్లి.
వి కామరాజుగారు యీశ్వర ఫార్మసీ, మెయిన్ బజార్, విశాఖపట్టణం.
ది యూనియన్ అండ్ కో, విజయనగరం.

నైజాం జిల్లాలు

బొమ్మిడి రామకృష్ణయ్య & సన్స్, ఖమ్మంమెట్టు.



ఆంధ్రదేశ వార్తలు

పాలకొండ

డిశంబరు 28 — పాలకొండ తాలూకా అయ్యవారుపేట గ్రామమునందు నిన్న టి దినము సుమారు పగలు 11 గంటల సమయమున ఒకని యింటికి నిప్పంటుకొని సుమారు 200 పూరి యిండ్లు అగ్నికి ఆహుతి అయెను. వారిజవాడ మాత్రము మిగిలియుండెను.

* * *

భద్రిరాము గ్రామార్జునం సుమారు 30 సంవత్సరములు కలిగిన శ్రీ కొండ్రు లక్ష్మగారి వద్దకు జా, 3 సంవత్సరముల నుండి కంటలు వస్తున్నవి ఆదిగాగల యిబ్బందులను విన్నవించి యుద్ధమునకై విరాళములు అర్పింపలేమని తెలిపిరి.

నంద్యాల

డిసెంబరు 29 — ప్రొద్దుటూరు సేవాసదనము యొక్క సహాయార్థము, ఆంధ్ర ఉదయశంకరుడని కీర్తిగాంచిన రాజమండ్రి వాస్తవ్యులగు శ్రీయుత బి. వి. నరసింహారావు బి. ఏ. బి. యిడి, గారు నిన్న టిరాత్రి యిచట బాలకొండ హాలునందు భరతనాట్య ప్రదర్శనము జరిపిరి. నృత్త, నృత్యకలయిక, భారతీయాదర్శ చిత్రపుల భంగిమలు, శరీరావయవ విన్యాసము, అలంకరణము, ఆరాధన, చల్లబేయుట, గాలిపటగిసుంబేయుటాది అలరింపు కథాఘట్టములగా, వసంతోత్సవము, జంట, అద్వైతము, మేనరికము, యౌకికపాటలను అభినయించి విశేషప్రేక్షకుల అశేష అభినందింపబడిరి. ప్రొద్దుటూరు మిస్ యశోజాగాగాను, గుడివాడ పర్వతినేని వీరయ్య చౌదరిగారు సంగీతప్రదర్శన మొర్చిరి.

(స్వ. వి)

భీమవరం

భీమవరం, డిశంబరు 29:— కాంగ్రెసు కార్యదర్శి [illegible] మధ్యాహ్నం [illegible] సరణలో [illegible] దంతు [illegible] తను సమీక్షమై [illegible] కలోగల పత్యా [illegible] చేయవలసిన [illegible] గాకాకు 31 [illegible] గథమమన [illegible] మ

[illegible] ఆసిల్లను [illegible] కతిశిక్ష" [illegible] లో పొరబా [illegible] లాయపం వెంక [illegible] ం వ్రాయబడినది [illegible] గారు సదరు ముద్దా [illegible] ఖ్రం వ జరైరి.

ఇచ్చటకు సుమారు 5 మైళ్లదూరములోనున్న మహాదేవపట్న గ్రామమందు నిన్న సాయంత్రం ప్రమాదవశమాచే రెండు పెంకుటిళ్లు ఒకయిల్లు కాలిపోయాయి. క్రొత్తగా కట్టినటువంటి ఒకగాది కూడా అంటుకొని సుమారు 50 రూ/- వరకు నష్టములకలిగింది. కాని ప్రజలు తమకాలంలో శ్రద్ధతీసుకొన్నందువల్ల యితరస్థలము కల్గలేదు.

మున్న ముంగళవారం కృంగవృక్షం గ్రామం లోకూడా ఒకయిల్లు తగులబడిపోయినది.

భీమవరం రిజిస్ట్రార్ డివిజన్ ఆఫీసుగారైన శ్రీ ఇజాక్ సాయ్యూల్ గారు సంగళవారం వాడు ఏలూరు రివెన్యూడివిజన్ ఆఫీసుగారికి చార్జీ అప్పగించిరి (స్వ వి.)

తాడేపల్లిగూడెం

డిసెంబరు 28 — ఇచ్చటి ఎక్సయిజు పరిశీలకులు పి. వి. కృష్ణారావునాయుడుగారు నిన్న రాత్రిలోపలనలో పిరమల్లు సీతమ్మ, పోతుల వీరాస్వామి అనువారు అక్రమముగ సారా తయారు చేయుచుండిగా ప్రత్యక్షం అరెస్టు చేసి 18½ డ్రామములసారా, 14 గాలనులసారాతయారు కుపయోగించు 'వాష్' తయారుచేసే పరికరాలు స్వాధీన మొనర్చుకొనిరి

* * *

నిన్న పాతూరులో కలిగిన అగ్నిప్రమాదమున కాలిపోయినయిండ్లు 21 మాత్రమే. ప్రమాదకారణము పొయిలో ఆరెని విడిచినిప్పు రసులు కొని ప్రాకె

* * *

ఇసీవల ఆంధ్ర పత్రికలో 'డిక్టేటర్' నామము గూర్చిన వార్తల్లో ఆ సంఘము పేట పాడు విద్యార్థిసంఘము. కాని ఎస్. టి. వి. ఎస్ సిందరూ సోషలిస్టులు విద్యార్థిసంఘ మని పొరపాటు వార్త నిచ్చితిమని విద్యార్థిసంఘం నాకు పాఠకులను 'పెంటపాడు విద్యార్థి సంఘము'గా సవరించ ప్రార్థించుచున్నారు.

కొల్లేగ్రామీయ పనిని నిర్వహించుకొలను గ్రామంలో కలరా వ్యాధి ప్రబలుచున్నట్లును, డిశంబరు 24 నుండి సోకిన 50 మందిలో ఇప్పటికి 21 గురు మరణించిరనీ, ఇచటి ఆరోగ్యశాఖవారు చేపట్ట చికిత్సలార్పరుచున్నారని ఇచటి ఆరోగ్యశాఖ వారివలన తెలియుచున్నది. (స్వ. వి.)

* * *

ఆరోగ్యవార్తలు

డిశంబరు 26:— నిన్న ఏజన్సీగ్రామము పోతవరంలోనూ, నేడు కృష్ణాయపాలెం, కోవాల గ్రామాల్లో బహిరంగసభలు, బహుమానములిచ్చుట మొదలగు వాటితో ఆరోగ్యవార ఉత్సవాలు జరిగినవి. మూడు గ్రామాల్లోనూ జిల్లా ఆరోగ్యశాఖాధికారి డా॥ ఆర్. సాంబమూర్తిగారధ్యక్షతనంగీంచిరి. మునిపల్లె కేశవరావు, యద్దనపూడి వేంకటరత్నంగార్లు మొదలగువారు మాట్లాడిరి.

కర్నూలు

ప్లేగు నివారణ ప్రయత్నములు

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, డిశంబరు 26:— ప్లేగు విస్తారముగా వ్యాపించియున్న ఆదోని పట్టణమునుండియూ, యిప్పటికిప్పుడు ప్లేగుజాడ్యం సోకుచున్న పత్తికొండ నుండియు కర్నూలు పట్టణమునకు ప్రతినిత్యము బస్సులు వచ్చుచున్నందువలన, ఆదోని సమీపగ్రామములనుండి కేవలకొండ గ్రామమునుండియు అనేకమంది ప్రజలు నూడ యీపట్టణమునకు వచ్చి తమ స్నేహితుల యొక్కయు బంధువులయొక్కయు గృహములలో నివాసమేర్పరుచుకొని యున్నందున కర్నూలు పట్టణమునకు కూడ ప్లేగుజాడ్యము సోకవచ్చునన భయముతో కర్నూలు మున్సిపల్ ఆరోగ్యశాఖవారు అనేక నివారణపద్ధతులను తీసుకొనుచున్నారు. రెండు నెలల నుండి యిద్దరు ప్లేగు ఇన్స్పెక్టర్లను కూడ యిందుకొరకై ప్రత్యేకముగా నియమించి సుంకేసులనుండియు ఆదోని మార్గములనుండి వచ్చుబస్సులను తనిఖీచేసిన పిదప పరీక్షలను మనుష్యులను యీపట్టణములోకి వదలుచున్నారు. కర్నూలుకు అతిసమీపములో నుండు లంజపోలూరు గ్రామములోకూడ ఎలుకలు పడుచున్నట్లును, ముస్లిగికి వ్యాధి సోకినట్లును వార్తలు వచ్చినందువల్ల కర్నూలు ఆరోగ్యశాఖవారు ప్రజలకు యీ ప్లేగు వ్యాధి యొక్క కీడును తెలియపరచుటకును ప్రజలను టీకాలు వేసుకొనుటకు ఉత్సాహపరచు నిమిత్తం మొన్న టిదినం ఒక పూరేగింపును బహిరంగసభ ఏర్పాటుచేసిరి.

కర్నూలు పురపాలకసంఘ ఆఫీసునుండి ఒక గొప్ప పూరేగింపు బయలుదేరి పురవీధులవెంబడి పోవుచు వేలకొలది కరపత్రములు పంచిపెట్టిరి. జిల్లా కలెక్టరగు ఖానుబహదూరు మహమ్మదు హుమయూనుసాహెబు, మునిసిపల్ చేర్మన్ జాటూరు రామయ్య, డాక్టరు జాను, హుసేను సాబు మొదలగువారు ఉపన్యసించిన పిదప జిల్లా కలెక్టరుగారు మాట్లాడుచు ప్లేగుజాడ్యము సోకుటకు ముందు యెలుకలుపడుట ప్రారంభిమగనియు, వాటిని తక్షణం నాశనముచేసి ఆరోగ్యశాఖవారికి తెలుపవలసినదనియు, ప్రజలు కూడ నిష్కారణముగా భయపడక ఆరోగ్యశాఖవారి యొక్క సచురుకుగా పరిచేయునట్లు చేయవలసిన బాధ్యత ప్రజలపై నున్నదనియు అందరు తప్పక టీకాలు వేసుకొనవలసినదని హెచ్చరించిరి.

ప్లేగుజాడ్యము యెట్లుసోకునో, అది చేరుకీడును మాజిక్ల్యాంటన్ ద్వారా ప్రజలకు చూపెట్టబడెను. అచ్చట వచ్చియున్న కొలదిమంది ప్రజలకు హెల్త్ ఆఫీసుగారు టీకాలు వేసిరి.

జనులకు టీకాలువేయు నిమిత్తం ప్రత్యేక పెద్దు మున్సిపాలిటీవారు యేర్పాటు చేసియున్నారు. స్థానికముగా నున్న వైద్యులకు కూడ టీకామందు లిచ్చి వారిదగ్గరికి వచ్చుచోటలకు టీకాలు వేయుటకు యేర్పాటులు గావింపబడియున్నవి. మున్సిపల్ ఆస్పత్రిలోను, ప్రభుత్వ ఆస్పత్రిలోను కూడ యేర్పాటులు చేసియున్నారు. ప్రతివార్డులో కూడ మాజిక్ల్యాంటరను లెక్చర్లు యేర్పాటులు చేయుచున్నారు.

* * *

జిన్నాగారి జన్మదినోత్సవము

కర్నూలు, డిసంబరు 26:— కర్నూలు ముస్లింలీగువారు జిన్నా జన్మదిన సందర్భమున రాజీతోలలో ఒక బహిరంగసభను యేర్పాటుచేసిరి. మౌల్వీమహమ్మద్ ఉమ్మర్ సాబ్ గారు అధ్యక్షత వహించిరి. అబ్దుల్ వాహాబ్ బుఖారి, యం. యల్. సి. ఖాజామియ్యా, వైస్ ప్రెసిడెంటు ఆఫ్ కాంగ్రెస్ మాట్లాడిరి. జిన్నాగారికి ఆయురారోగ్యములు భగవంతుడు ప్రసాదించవలెనని అందరు తెలిపిరి.

మునిసిపలు ఉద్యోగుల బాధ్యతలు

బెజవాడలో మునిసిపలు ఉద్యోగుల మహాసభ సమావేశం

అన్యతు స్వాగతోపన్యాసాలు

(స్వకీయవిలేఖరి)

బెజవాడ, డిసెంబరు 29:— దక్షిణ రాజధాని మునిసిపల్ ఉద్యోగుల ఫెడరేషను పన్నెండవ మహాసభలు ఈరోజు ఉదయం బెజవాడ మునిసిపల్ హైస్కూలు భవనమునందు కాకినాడవాస్తవ్యులు లక్కరాజు సుబ్బారావుపంతులుగారి నేతృత్వమున అతివైభవముగా జరిగెను. పూరేగింపుపిదప, సభ ప్రార్థనలతో ప్రారంభించబడెను.

ప్రారంభోపన్యాసము

సుంటూరువాస్తవ్యులు లక్కవదింపల్లి వెంకటలక్ష్మీనరసింహారావుగారు సభాప్రారంభము చేయుమా ఇట్లు చెప్పిరి:— నేను మూడు సంవత్సరములనుండి ఈ మునిసిపాల్టీల వ్యవహారములతో సంబంధం వదలుకొని అజ్ఞాతవాసము చేయుచున్నాను అందువల్ల ఇవ్వాడు జరుగుసమయములు అంత ఎక్కువగా తెలియవు. కాని నేను 1921 నుండి 37 వరకు మునిసిపాల్టీలతో గల సంబంధమువల్ల ఈ పదవి నాకిచ్చిరి తలచెదను. ఈరోజున ఈసభ మహాక్లిష్టపరిస్థితులలో జరుగుచున్నది. అసలు లోకల్ సెల్ఫ్ గవర్నమెంటు అంటే త్రిశంకుస్వర్గము. ఇది చాలా కష్టమైనది దీనికి ఐ. సి యస్ ఉద్యోగులు వ్యతిరేకులు. అందువల్ల చట్టంలో ఉన్న అధికారములు రూల్సులలో లాగివేసినారు అందువల్ల లోకల్ సెల్ఫ్గవర్నమెంటు నామమాత్రముగా ఉన్నది. ఇక ఈడిపార్టుమెంటే ఇట్లావుంటే దీనిలోవుండే ఉద్యోగుల సుఖం చూచేది ఎవరు? ఈఉద్యోగులు ఎవరికి పనికిరాని వారుగా చూడబడుచున్నారు. జస్టిసుపార్టీవారు ఏదో కొంత చేద్దామని వచ్చినగాని, ఐ. సి యస్. వారి చేతులలో పడి ఏమి చెయ్యలేక పోయినారు. అప్పుడే మహాత్మా గాంధిగారు ఈ ఉద్యోగములలోనికి కౌన్సిలులోనికి వెళ్లి గే ఉద్యోగులకి లొంగిపోతామని కౌన్సిలులోకి వెళ్లవద్దన్నారు. తరువాత కాంగ్రెసువారు వచ్చారు. వారికి ఉద్యోగులు పట్టికాగితాలు చేతికిచ్చి, పన్నులు వేసుకోండి పని చేసుకోండి అన్నారు. ఈ మంత్రివర్గానికి శ్రకటరీలు అడ్డు వచ్చి పని సాగనివ్వకపోయినారు. అందులో పమ్మెలు కార్మికవుద్యమాలు వచ్చి క్రమినలలా అమెంటుమెంటు అట్టుకు కాంగ్రెసువారు పొప్పుకొనిరి. అందువల్ల చాలా అధ్వాన్నమైనది. లోకల్ సెల్ఫ్గవర్నమెంటు అంటే చాలా ముఖ్యమైనదిగాని, విదేశప్రభుత్వమువల్ల దాని వుపయోగం లేకుండాపోయినది. ఈ గవర్నమెంటు విధానములో లోకల్ సెల్ఫ్గవర్నమెంటు కోడెళ్లదుటిడి; ఐ.సి యస్ వారు కూతుళ్లవంటివారు. కాంగ్రెసు ప్రధాని సి. రాజగోపాలాచారిగారు ఒకప్పుడు ప్రధానిగా మాట్లాడుచూ సివిలిసర్వీసు లోటన్నవంటివారు ఇతర ఉద్యోగులు పాట్లకాయలవంటివారని చెప్పినారు ఈ మునిసిపల్ ఉద్యోగులనుగురించి ఎవరు లెక్క చేయరు ఎవరికి అక్కరలేదు గనుక మీలోమీరే సమావేశమై మీ విషయములనుగురించి పట్టుదలతో పనిచేసిన కొంతమేలు కలుగకపోదు. మీరు కమీషనర్లు ఎదో చేసెదరని అనుకొనవద్దు. ఎప్పుడయితే మునిసిపాలిటీలు కలెక్టర్లఅధికారం క్రింద పెట్టినారో అనాడే వీరి అధికారం పోయినది. మా గుంటూరునందు మునిసిపల్ కమీషనరు ఒకకలెక్టరుగారిని వృత్తిపన్నుఅడిగితే కోపము వచ్చి ఆరోజునుండి పగసాధింపు జరుగెను. ఇక కమీషనర్లు కలెక్టర్లకు మించి ఎట్లుపోగలరు గనుక మీశక్తిమీద మీరు ఆధారపడవలెను.

* * *

తరువాత బెజవాడ మునిసిపల్ చైర్మెన్ సి. రాజగోపాలాచారిగారు వైస్ చైర్మెన్ పోతిని గణపతిరావుపాత్రుడుగారు వుపన్యసించిరి మధ్యాహ్నం సబుజక్టుకమిటీ మీటింగుజరిగెను.

స్వాగతోపన్యాసము

బెజవాడ మునిసిపలు సంఘ సభ్యులను పశ్చాత్ సంఘాధ్యక్షులును అగు డాక్టరు జంఘాల దక్షిణామూర్తిగారు ప్రతినిధులకు స్వాగత మొసగుచు ఇట్లుపన్యసించిరి:—

1938 వ సంవత్సరములో అనగా 7 సంవత్సరములక్రితము ఈమహాసభసమావేశం ఈనగరంలో జరిగినది. మరల ఈసమావేశమును ఈసంవత్సరం జరుపుటకు అవకాశం కలిగినందులకు సంతసించుచున్నాము. 1928 సంవత్సరమున నెల్లూరులో ఈమహాసభ ప్రథమ సమావేశం జరిగినది. ప్రతి సంవత్సరం మునిసిపలు ఉద్యోగులు తమ సాంవత్సరిక సమావేశములందు తెలుపుచున్న కష్టములను ప్రభుత్వమువారు శ్రద్ధతో పరిశీలించుచు తగు సౌకర్యములను కలుగజేయుచున్నారు. అన్ని మునిసిపలు నగరములలోను మునిసిపలు ఉద్యోగులసంఘములు స్థాపింపబడినవి కేవలం మునిసిపలు ఉద్యోగులస్థితి 10 సంవత్సరములక్రితము కన్న ఎంతో తృప్తికరముగ నున్నది. కాని గవర్నమెంటు సర్వీసుకు మునిసిపలు సర్వీసుకు ఎట్టి తేడా లేకుండునంతవరకు మనము పనిచేయుచుండుట అవసరము.

మునిసిపలు ఉద్యోగి

మునిసిపలు ఉద్యోగిపని మిగుల కష్టమైనది. తన ఉద్యోగ ధర్మములతోపాటు పన్నులు చెల్లించువారికి సేవచేయుట నగరాభివృద్ధికై పాటుపడుట మునిసిపలు ఉద్యోగి విధియై యున్నది. ఎన్నికలసమయములందు ఉద్యోగులు అనవసరముగ అపనిందలకు గురికావచ్చును. రాజకీయ విభేదములవల్ల కౌన్సిలర్ల ఆగ్రహమునకు వీరు ఆకారణముగ గురియగుచున్నారు. ఈకారణములవల్ల రాష్ట్రములో అన్ని మునిసిపాలిటీలలోను పని చేయువారి నందరిని ఒకటేశాఖగ ఏర్పరచిన ఈక్లిష్టస్థితి కొంతవరకు తొలగిపోవును.

కమీషనర్లు

పరిపాలన విషయములందు అనుభవముగల వారిని కమిషనర్లుగ నియమించుటవల్ల కొంత లాభము కలిగినను కొంత నష్టముకూడ కలుగుచున్నది కమిషనులు కేవలము అధికారులు చలాయించినవారు కారుగనుటచే ప్రజాప్రతినిధులతో మెలగు విషయమై వారికి అనుభవము తక్కువ ఈ కారణమువల్ల కొన్ని మునిసిపాలిటీలలో కమిషనర్లకు కౌన్సిలర్లకు ఘర్షణ ఏర్పడుచున్నది. కాని కౌన్సిలర్ల దాక్షిణ్య మతికి అవసరము కనుక అతడు నిష్పక్షపాతబుద్ధితో ప్రవర్తించును కావున మునిసిపాలిటీ విషయములందు అనుభవముకలిగి ఉన్నతశీలముగలవారిని కమిషనర్లుగ నియమించిన ఎంతో రాద్ధాంతకలగదు మునిసిపాలిటీలలో పనిచేసినవారినే కమీషనర్లుగ నియమించుట శ్రేష్టమైన పద్ధతి

జీతములు

మునిసిపలు ఉద్యోగులు ప్రభుత్వోద్యోగులు చేయవలసినే చేయుచున్నారు. కాని జీతములలో ఎంతో వ్యత్యాసమున్నది. ఉద్యోగము పిరమిచుకొనిన పిమ్మట అల్పమగు మొత్తము ప్రావిడెంటుఫండులో వచ్చునుగాని మరెట్టి సౌకర్యములేదు. జమానులకు మేస్త్రీలకు, కూలీలకు ప్రావిడెంటుఫండు సౌకర్యము లేదు.

ఉద్యోగులను నియమించు అధికారము కమీషనర్లకుండ కూడదనియు, ఇందులకు అపాయింటుమెంటు కమిటీలనే ర్పరుపవలయు ననియు కమిషనర్ల ఉత్తరువులపై ఉద్యోగాలు గావించుకొను అప్పీళ్ల విషయమున ప్రభుత్వమువారు త్వరలో ఉత్తరువులను ప్రకటింపవలయునని సూచించుచు సన్మాన సంఘాధ్యక్షులు తన ఉపన్యాసము ముగించిరి-

అధ్యక్షోపన్యాసము

పిమ్మట సహసభ అధ్యక్షులు శ్రీలక్కరాజు సుబ్బారావుగారు ఈ క్రింది విధమున ఉపన్యసించిరి:—

స్థానిక స్వపరిపాలనము

పూర్వము భారత దేశములో ప్రతి గ్రామము ఒకవిధమగు స్వపరిపాలన మనుభవించియుండెడిది. ప్రతిసామాన్యపౌరుడును తన హక్కులను బాధ్యతలను గుర్తెరిగి ప్రవర్తించుచుండెడివాడు. కాని క్రమక్రమముగ ఈస్థితి అంతరించి సమష్టిబాధ్యతా సూత్రముతో ప్రజలు మరచిపోయిరి.

1884 సంవత్సరమున రిప్పనుప్రభువుగారి హయాములో స్థానిక స్వపరిపాలనచట్టము అమలులకు తేబడెను.

మునిసిపలు ఉద్యోగి

మునిసిపాలిటీవారు చేయుచున్న దంగాలు ప్రజాసేవయే వారు చేయుతనిసేవ లేకేలేదు మునిసిపాలిటీలు తమ ఉద్యోగులద్వారా ఈ సేవ చేయించుచున్నారు కావున మునిసిపలు ఉద్యోగి నిజమగు సేవచేయుచున్నది మునిసిపలు ఉద్యోగి లనియే చెప్పవలెను. వారు ప్రజాక్షేమమునే ప్రమాణముగ కైకొని నిరంతర దీక్షతో కృషిచేయువారుగ నుండవలెను, కడుపుకొలువారు తృప్తికరముగ పనిచేయుచుండవలెను. కావున మునిసిపలు ఉద్యోగులు ఆర్థికక్లిష్టస్థితి అనుభవించని విధమున తగు జీతము పొందుచుండవలెను. బుజువార్ప్రకర్తకులను సమర్థులను ఆకర్షించు విధమున మునిసిపలు ఉద్యోగులజీతములు నిర్ణయించవలెను అంతేకాక మునిసిపాలిటీలో పెద్ద ఉద్యోగము ఖాళీపడినప్పుడు అమునిసిపాలిటీలో ఎక్కువకాలము పనిచేసిన అనుభవమున్నవారికి ఆ ఉద్యోగమునివ్వవలెను గాని కొత్తవారికి పెద్ద ఉద్యోగముల నిచ్చుట పరియుక్తపద్ధతి కాదు.

రిక్రూటుమెంటు

మునిసిపలు ఉద్యోగుల నియామకము విషయమై ఎట్టి నిబంధనలుగాని, నిర్ణయములు గాని లేవు. ఇంతవరకు ఒక్కొక్క మునిసిపాలిటీవారు తమకు తోచినవిధమున తగు ఉద్యోగులను నియమించుకొనుచుండిరి. కాని కడచిన 10 సంవత్సరములనుండి పద్ధతి మారినది. మునిసిపలు ఉద్యోగుల కనీసపు అర్హతలు నిర్ణయింపబడినవి. అన్ని మునిసిపాలిటీలు ఒకటే నియమము పాటించుటట్లు చేయుట అవసరము.

శిక్షణ

మునిసిపలు ఉద్యోగి సక్రమమగు విధమున తన బాధ్యతను నిర్వహింపవలయునని అందులకు తగు సమర్థతను సంపాదించుకొనవలెను ఇంగ్లాండులో మునిసిపలు ఉద్యోగులందు ప్రవేశించువారికి శిక్షణ తరగతులు ప్రవేశపరీక్షలు గలవు ఇంగ్లండులో స్థానిక స్వపరిపాలనోద్యోగుల సంఘమున 80 వేల మంది సభ్యులున్నారు స్థానిక స్వపరిపాలనసంస్థలయందలి ఉద్యోగుల నందరిని వీరు శ్రద్ధతో గమనించుచుండెదరు మునిసిపలు ఉద్యోగులను ఒకచోటు నుండి మరియొకచోటునకు బదిలీచేయుపద్ధతి ఎన్ని విధములో లాభకరమైనది. ఇందులకు 1930 సంవత్సరం జిల్లా మునిసిపాలిటీల చట్టము కొంత అవకాశ మొసగుచున్నది. కాని రాష్ట్రమునందలి మునిసిపలు ఉద్యోగులనందరిని ఒకటే సర్వీసుగ నేర్పరచి ప్రభుత్వమువారు తగు ఉత్తరవులను ప్రకటించినగాని దీనివల్ల పూర్తిలాభము పొందుటకు వీలుండదు.

రాజకీయపక్షములకు ఏర్పడు తగాదాలు విభేదములవల్ల మునిసిపలు ఉద్యోగులకు నష్టము కలుగనివిధమున తగు కట్టుబిట్టములను గావించుట అవసరము.

కమీషనర్లు

మునిసిపాలిటీలు నిర్వర్తింపవలసిన కార్యములు క్రమముగ అధికమగుచున్నందున కమిషనర్లను నియమించుట అవసరమగుచున్నది- కమిషనర్లుకూడ రాజకీయములతో ఎట్టి సంబంధము లేనివారై యుండవలెను.

మునిసిపలు ఉద్యోగుల బాధ్యతలు మిగుల భారమైనవియు, మునిసిపలు ఉద్యోగుల మీద నే ఆనగరపు సాంఘికజీవితము, తద్వారా జాతీయ వికాసము ఆధారపడియుండునని యు, ఈ కారణముచేత అన్ని విధముల సమర్థులైనవారిని, ఉన్నతశీలము గలవారిని ఆకర్షించువిధమున జీతములను నిర్ణయించవలెనియు చెప్పి అధ్యక్షుడు తనఉపన్యాసమును ముగించెను.

తూ॥ కృష్ణాజిల్లా మహిళా మహాసభ

జనవరి మూడవవారం గరికిపర్రులో జరుగుతుంది

వుయ్యూరు, డిసెంబరు 29.— పై సభ బెజవాడ తాలూకా గరికిపర్రులో జనవరి మూడోవారంలో కరపటానికి ఏర్పాట్లు జరుగుచున్నాయి. మహాసభా సందర్భంలో సంగీత పోటీలూ, కుట్టు పరిశ్రమల ప్రదర్శనాలూ ఏర్పాటు చేయబడుతున్నాయి. మహాసభకు అధ్యక్షురాలుగా ప్రతినిధులే ఎన్నుకుంటారు ప్రారంభికులుగా శ్రీమతి భారతీదేవిగారు ఆహ్వానించారు. మహాసభ జయప్రదంగా జరిగేందుకోసం అధ్యక్షురాలూ, కార్యనిర్వాహక సభ్యురాండ్రు గన్నవరం తాలూకాలో పంపాలను చేస్తున్నారు. (స్వ, వి,)

ఎ. సి. సి సిమెంటు సహస్ర విధములుగా ఉపయోగింప వచ్చును.

పూర్తి వివరములకు వ్రాయుడు ఎ. సి. సి. సిమెంటు నుపయోగించు ప్రతివారికిని, ఉచితముగా నిపుణుల యొక్క సలహాలు యివ్వబడును.





ప్రచురించినది:— అసోసియేటెడ్ సిమెంటు కంపెనీస్ లిమిటెడ్, బొంబాయి.

విక్రయపు యేజంట్లు: బెస్ట్ అండ్ కంపెనీ, ఫస్ట్ లైన్ బీచ్, మద్రాసు

కాకినాడ, విశాఖపట్టణము.

ధనమిచ్చి సంపాదించుకున్న చోటనే ఔషధాన్ని వెదకండి!

ప్రదర్శనాభివల్ల కలిగేలాభాలు

విశాఖపట్నంలో అఖిలభారత మెడికలు సమావేశం

ఐరిశ్రమ్మ ప్రదర్శన ప్రారంభోత్సవాన్ని శ్రీ బి. సి. రాయిగారు జరుపుట

విశాఖపట్నం, డిసెంబరు 27:— నేటి ఉదయం 10 గం. మిసెస్ ఏ. వి. యస్. కళాశాలా భవనములో 17 వ అఖిల భారత మెడికల్ సమావేశ సందర్భమున ఏర్పాటుగావింపబడిన ఇండస్ట్రియలు ఎగ్జిబిషనును ఆల్ ఇండియా మెడికల్ కౌన్సిలు అధ్యక్షులు డా॥ బి. సి. రాయ్, ఎం. డి. ఎం. ఆర్. సి. పి., ఎఫ్. ఆర్. సి. యస్. గారు ప్రారంభించిరి. ప్రదర్శన ప్రారంభోత్సవమునకు అనేకమంది డాక్టరులు, వైద్యవిద్యార్థులు, పలువురు పురప్రముఖులును విచ్చేసిరి. డా॥ భూపాల్ సింగుగారు అధ్యక్షత వహించిరి.

డా॥ రాయ్‌గారు ప్రదర్శనమును తెరచు సందర్భమున, వాటి ప్రాశస్త్యము, ప్రాముఖ్యతల గూర్చి వివరించుచు ఇటుల ప్రసంగించిరి.

"ఇట్టి ప్రదర్శనము లన్నియు డాక్టరులకు మిక్కిలి ఆవశ్యకమును ఆగత్యమునై యున్నవి. డాక్టరులు ఉపయోగింపవలసిన మందులన్నియు ప్రదర్శనములవల్ల జ్ఞప్తియందుండును. ప్రత్యక్ష వీక్షణమువలన అవి ఎప్పుడును విస్మరింపబడనేరవు. డాక్టర్లు జాబితాలోని మందులన్నియు ఉపయోగింపబడి నూతన ఔషధముల కొరకు అన్వేషించు కాలమును, ప్రదర్శనకు లా సంగతిని అవగతము చేసికొని, డాక్టర్ల సహాయము చేకొని తగిన ఆవశ్యకమైన ఓషధుల తయారుచేసి ఇచ్చునందినము తప్పక చేకూరగలదు. సుమారు ఒక కోటి రూ. విలువగల ఔషధములు హిందూదేశమునకు దిగుమతి యగుచున్నవి. ప్రస్తుత సమయములో మనకున్న మందుల నిలువ పరిపోవగనే మనమేమి చేయవలెనో తోచక అంధకారములో నుండకలసినదే. కాబట్టి ఉత్సాహకరములగు ప్రదర్శనములవలన డాక్టర్లకును, మాన్యుఫాక్చరర్లకును పన్నిహిత సంబంధము యేర్పడి, కావలసిన మందుల ఉత్పత్తి, సరఫరా జరుగుటకు మంచి అవకాశమున్నది.

వ్యాధియున్నచోటనే ఔషధం కూడ వుండును

అసలు దేశములో ఏ వ్యాధి ఎచ్చట అంకురించునో దానిని, నివారించు ఓషధులు కూడ ఆ ప్రాంతములోనే ఉత్పన్నమగును. ఇందు సందేహములేదు. దృష్టాంతరమునకు అస్సాంలో బ్లాక్-వాటరు జ్వరము అనువ్యాధి విశేషముగ నుండును. ఆ పరిసరములయందే ఆ జబ్బును నిర్మూలించు ఒకవిధమైన ఔషధము సమృద్ధిగ దొరకుచున్నది. ఓషధి ప్రభావము అసామాన్యము. డా॥ తెలివితేటలు నిష్ఫలమైన సమయములందు ఎట్టి బలీయమైన వ్యాధియైనను, ఓషధులకు వశము కాకమానదు. సృష్టివైచిత్రియులలో ముఖ్యముగ గమనింపదగిన విషయమే యిది. బ్రహ్మాండమైన హాలాహలము (విషము) ఉండనిండు. దానిప్రక్కనే విషమును హరిమార్చగల దివ్యౌషధి సృష్టింపబడియుండును. కాబట్టి వ్యాధులుండుచోట తప్పక వాటినిమోచనకారి కూడ స్థావర మేర్పరచుకొనియే ఉండును. డాక్టరు అందరూకూడ జాగ్రత్తగ కూడి తమ విజ్ఞానము నుపయోగించి పనిచేసినచో "మహిలో యికమందు లేదు" అన్న బోదకాలు జబ్బుకు కూడ దివ్యమైన మందు లభ్యమయితీరును. కార్యతత్పరతి, బుద్ధికౌశలము, పరిమితముఖ్యముగ మెడికలు వృత్తికి ముఖ్యలక్షణములు. సహనశక్తి ప్రతివైద్యుడు చూపవలెను.

బెంగాలు ఇమ్యూనిటీ కంపెనీవారు పెరేయి అండ్ వాక్సీన్సు తయారు చేయుటకు ప్రారంభించినప్పుడు ప్రజలలో చాలమంది అట్టిమందులు పాశ్చాత్య ప్రభావముచేత (Magic by the-west) కేగాని ఉత్పత్తి కాజాలవని తలపోసిరి. కాని యిప్పుడాకంపెనీ ఆ మందులనే మంచి శ్రేష్ఠతమైనవిగనే తయారు చేయుచుండుటగాక మిక్కిలి తక్కువధరకుకూడ యిచ్చుచుండుట విశేషము నిజముగా మనదేశము యిప్పుడు కడుబీదదేశము. పేదజనులుకూడ రోగగ్రస్థులు కాకుండ సంరక్షింపబడవలసి యున్నారు. కావున భారతదేశములో కావలసిన మందులన్నియు ఉత్పత్తిచేయబడి దారిద్ర్య పీడితులగు ప్రజలుకూడ రోగపీడితులు కాకుండ ఉండుటకు తగిత సౌకర్యములు గావింపబడవలెను. ఉత్పత్తిదారులందరును పాశ్చాత్యధరల అనుకరణ పద్ధతుల ద్రుంచి సామాన్యప్రజల అందుబాటులో నుండులాగున మందులు సరఫరా చేయవలెను.

* * *

డా॥ కే. యస్. రే.

పురపాలక సంఘ స్వాగతము

విశాఖపట్నం, డిసెంబరు 27:— అఖిలభారత వైద్యసహకారసభ కధ్యక్షత వహించిన డా॥ కే. యస్. రే. గారికి సాయంకాలం 6 గంటలకు విశాఖపట్టణ పురపాలక సంఘమువారు టౌను హాలులో గొప్ప స్వాగత మొసగిరి. శ్రీ చైరు మేనూ మద్ది పట్టాభిరామరెడ్డిగారు డా॥ రే గార్ని పూలమాలాలంకృతుల గావించిరి. ప్రార్థన జరిగిన పిమ్మట శ్రీ చైరుమేనుగారు డా. కే. గార్కి స్వాగత పత్రము సమర్పించిరి. అధ్యక్షులరే గారు స్వాగతమునకు కృతజ్ఞతలర్పించు, వైద్యవృత్తియొక్క ప్రాముఖ్యతను వివరించి, ప్రజారోగ్య రక్షణలే వైద్యుని ముఖ్యవిధియనియు, మానవసేవకు ఎప్పుడును వారు సంసిద్ధులగ నుండవలెననియు ప్రబోధించుచు, మెడికలు ఆస్పోసియేషను వారు తప్పక ఆంధ్ర మెడికలు డిగ్రీలు గుర్తింపబడుటకు శక్తి వంచన లేక కృషిసల్పుదురనియు త్వరలోనే ఆమోదము బడయగలవనియు వాగ్దానము చేసిరి.

డా॥ విశ్వనాథన్ (మద్రాసు) గారు మాట్లాడుచు, అధ్యక్షులును, వారి సాయకులనగు డా॥ రేగారు నడివిడుతుల మెడికలు ఆస్పోసియేషను వారి అభిమానమంతయు ఆంధ్రమెడికలు డిగ్రీల గుర్తింపు పైనే ఉన్నదనియు, దాన్ని గూర్చి మరల చెప్పవలసిన అవసరము లేదనియు, మెడికలు ఆస్పోసియేషను ప్రభుత్వము, స్థానిక సంస్థలు, జనబాహుళ్యము, అందరికీ సహాయము పల్పుటకును సహకారము చేయుటకు పనిచేయునని తెల్పిరి.

శ్రీ బుద్ధవరపు జగన్నాథరావుగారు అభివందనముల తెలియజేసిరి. (స్వ. వి.)

శ్రీ కె. కోటిరెడ్డిగారికి "ఏ" క్లాసు యివ్వాలి

మహమ్మదీయుల హెచ్చరిక

తరగతిభేదముల కసమ్మతి

(స్వకీయ విలేఖరి)

కడప, డిసెంబరు 30:— నిన్నటిదినము కడప మునిసిపల్ కౌన్సిలు వైస్ చైర్ మెన్ గారైన సయ్యద్ అహమద్ గారి అధ్యక్షతక్రింద అంజుమాన్ ముఫాద్ ఇస్లాం యాజమాన్యమునకూడిన మహమ్మదీయుల మహాసభలో 1. చెన్నరాష్ట్రప్రభుత్వమువారు రాజకీయశేరస్థులకు ఒసగు తరగతులవిషయమై అవలంబించుచున్న విధానము చాల అసంతృప్తికరముగా ఉన్నదనియు 2. ఈ విషయములో ఇండియాదేశములోని రాష్ట్రీయ ప్రభుత్వములన్నియు పంజాబుప్రభుత్వమువారు చూపిన ఆదర్శప్రాయమగు విధానము అవలంబించుటకు యుక్తమనియు, 3. రాజకీయ శేరస్థులెల్లరు ప్రస్తుత ప్రభుత్వము వారు ఇండియాసమస్యను పరిష్కరించుటలో చూపుచున్న అనాదరణ భావమును నిరసించు ఉద్దేశమును మాత్రమే చూపించుటకుగాను చట్టములను ఉల్లంఘించుచు సత్యాగ్రహము చేయుచున్నారనియు, అందువల్ల వారినెల్ల ఒకే తరగతిలో—(ఏ) క్లాసులో యుంచుట ఉత్తమమను తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

శ్రీయుత కె. కోటిరెడ్డి బి. ఎ; బి. ఎల్. ఎల్. ఎల్. బి, బార్ అట్‌లా, 1928 మొదలు వరుసగా రాష్ట్రీయ శాసనసభ్యులును, ఆంధ్రవిశ్వవిద్యాలయ సిండికేటు సభ్యులును; ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ ఉపాధ్యక్షులును అగువారికి జమ్మలమడుగు సబ్ డివిజనల్ మేజస్ట్రేటుగారు (ఏ) క్లాసు ఒసగియుండగా ప్రభుత్వమువారు వారిని (బి) క్లాసుకు మార్చుటను గురించి ఈ సభవారు చాలతీవ్రముగా విచారపడుచున్నారనియు, వారిని మరల (ఏ) క్లాసులో నియించవలెననియు,

అటుల చేయుటయందు ప్రభుత్వమువారు జాగు చేయక త్వరలో చర్య పుచ్చుకొనని యెడల ఈ కడప జిల్లాలోనుండు మహమ్మదీయుల మనస్సులను ప్రత్యక్షముగా నొప్పించిన వారయ్యెదరని ప్రభుత్వమువారిని హెచ్చరించుచున్నారనియు తీర్మానములు ఆమోదింపబడెను:—

* * *

స్థానిక ప్రభుత్వ హెడ్ క్వార్టర్సు వైద్యశాలలో మహమ్మదీయ డాక్టరు లేనందున జగడు జనసంఖ్య గలిగి తెలుగుభాషరాని మహమ్మదీయ రోగులకు తమ రోగములను డాక్టర్లకు తెలుపుకొనుట కష్టముగానున్నందున ఉర్దూభాష తెలిసిన ఒక డాక్టరును ఈయారి ఆస్పత్రికి నియమింపవలెనను మరియొక తీర్మానము ఆమోదింపబడెను.

శ్రీబాలసరస్వతీ హిందీప్రేమీ నాట్యమండలి

అమలాపురం, డిశంబరు 25:— శ్రీబాలసరస్వతీ నాట్యమండలివారు శ్రీయుత రవణం రామచంద్రరావుగారి అధ్యక్షతను శ్రీబాలసరస్వతీ హిందీ ప్రేమీమండలి వారి ఉచితహిందీ పాఠశాలయందు 24 వ తేదీ సమావేశమై అనేక విషయములను చర్చించిరి. పైనాట్యమండలికి,

శ్రీయుత కోళ్ల ఆదినారాయణగారు అధ్యక్షులుగనూ,

అసులంకేశ్వరరావుగారు కార్యదర్శిగనూ,

బులుసు సూర్యనారాయణగారు సహాయ కార్యదర్శిగనూ ఎన్నుకొనబడిరి.

తదుపరి, శ్రీయుత కె. ఆదినారాయణ, బి. సూర్యనారాయణ, కె. సత్యనారాయణ, కె. వి. సత్యనారాయణ, ఎ. అన్నాజీరావు, ఎ. లంకేశ్వరరావు, కె. యల్. పతిగార్లు హిందీ భాషాభివృద్ధిని గురించిన్నీ, నాట్యమండలివారి కర్తవ్యాన్ని గురించిన్నీ హిందీలో ఉపన్యసించిరి. చాల మంది సభికులు పైమండలికి ఆర్థిక సహాయము చేయుటకు వాగ్దానము చేసిరి.

శ్రీమతిద్రోణం రాజులక్ష్మీబాయమ్మగారి (ఏకైకపుత్రుని మరణము)

శ్రీమతి కళగరపిచ్చమ్మ, శ్రీమతి అయ్యదేవర బాలాత్రిపురసుందరమ్మగారిట్లు వ్రాయుచున్నారు:—శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ (దేశసేవిక) గారి నెరుగని ఆంధ్రమండలము లేదు. పశ్చిమగోదావరిజిల్లా, నర్సాపురం తాలూకా, ముత్యాలపల్లి వీరినివాసము. భర్తగారు ఖటక్ పూర్ టాటాకంపెనీలో ఉద్యోగమందున్నారు. వారచ్చట ఒంటరిగ కాలక్షేపణ చేయుచు, చిన్నతనమందేకమ ఏకైకపుత్రునితో సహా ఈయమను దేశసేవకు పంపినారు. నాటి నుండి నేటివరకు ఎడతెగని కార్యదీక్షతో, (తమ పుత్రుని మనపాకం కమలమ్మగారి యింటనిడి) తాము దేశసేవజేయుచుండిరి. ఇట్టి ఆస్యుత్సాహముతోనున్న వీరి ఉభయులకు దీరని దుఃఖము కలుగజేసినాడాదేవుడు. ఈకుర్రడు చాలా సుగుణవంతుడు. కద్దరు దీక్షాపరుడు. అట్టి ఈ సుగుణపుంజమును కాశీలో తన 14వ ఏట మహమ్మారి (ఐనూచి) యను దేవత తనపాటపెట్టుకొన్నది. ఈ మరణవార్తకు శ్రీలక్ష్మీబాయమ్మ, మనపాకం కమలమ్మగారిని ఎరిగిన స్నేహితులంతా కంటతడిపెట్టనివారులేరు శ్రీలక్ష్మీబాయమ్మ గారికి, వారి భర్తగారి కికమలమ్మగారికి మానానుభూతిని తెలియజేయుచు, నాకుర్రని యాత్మకు శాంతిని ప్రసాదించుగాత యని అప్పరమేశ్వరుని ప్రార్థించుచున్నాము.

పెనుమూడిలో ఘోరమైన అగ్నిప్రమాదం

ఇల్లంటుకుని తల్లి నల్గురుపిల్లలు మరణించారు

(స్వకీయవిలేఖరి)

రేపల్లె, డిసెంబరు 30:—ఇప్పటికి రెండు మయిళ్లదూరములో నున్న పెనుమూడి గ్రామములోని గొల్లపాలెంలో పులను వెంకటస్వామిగారి ఇల్లు దహనమై ఇంటి ఇల్లాలు నలుగురు కుమారులు చనిపోయినారు. వెంకటస్వామిగారు రాత్రిభోజనము చేసి కుప్పలశాలలోకు పోలంవెళ్లినారు. ఇంటిలోవారిభార్య, [20, 25, సంవత్సరాల వారు ఇద్దరు 7, 6, సంవత్సరాలవారు ఇద్దరు మొత్తం నలుగురు కుమారులతో తల్లి భోజనములు చేసి పరుకున్నారు. ఇల్లుయెలాగుట్టుకున్నదో మొత్తం మీద యీసంటలు చెలరేగిన మీదట ప్రజాసమూహం చేరుకొనిచేయునదిలేనందున మంటలు తగ్గినతర్వాత ఇంటిలోఅందరు కాలిపోయి వున్నారు. ఈ ఐదుశవములను రేపల్లె తీసుకొని వచ్చినమీదట పంచాయతీవారు ప్రమాదంవల్లనే అగ్నిప్రజ్వలించినదని అభిప్రాయపడినారు.

వరికుప్పలదహనం

ఈటవునకు చుట్టుపట్లవున్న కుప్పలు రెండు రోజులలో మూడు వాలుగు కుప్పలు దహనము అయిపోయినవి. యీకరువురోజులలో యిలాటి ఘోరములకు ప్రజలు చాలా భీతావహులై వున్నారు.

వయోజనవిద్య

కృష్ణాజిల్లా యువజనసంఘంవారి ఏర్పాట్లు

వుయ్యూరు, డిశంబరు 29:—

కృష్ణాజిల్లా యువజన సంఘాధ్యక్షులు కౌత్రగడ్డ రాజగోపాలరావుగారు యీక్రింది ప్రకటన కావిస్తున్నారు:—

కృష్ణాజిల్లా యువజన సంఘం తరపునవచ్చే పేసంగిలో అనగా మే, జూన్ మాసాల్లో "ఎలమర్రు—జమీగొల్వేపల్లి" గ్రామములందు పెద్దవాళ్లకు చదువుచెప్పే ఉద్యమం సాగించబడుతుంది. క్రొత్తక్రొత్త పద్ధతులతో, విసుగు కలగకుండా కొద్దిరోజుల్లోనే వ్రాయటం, చదవటం వచ్చేటట్టూ, ప్రపంచ పరిస్థితు లన్నీ అర్థం చేసికోగలిగేటట్టూ కార్యక్రమం ఏర్పాటు చేయబడుతుంది. కొద్దో, గొప్పో చదువుకున్నవాళ్లకు వాళ్ల చదువు అభివృద్ధిపరచటానికి కూడా క్రొత్త పద్ధతులు ఏర్పాటు చేయబడతాయి. గ్రామస్థుల కందరకూ యీ కార్యక్రమమందు అభిరుచి కల్గించేందుకోసం మ్యూజిక్ లాంతరు ప్రదర్శనాలూ, రేడియో కార్యక్రమమూ, గ్రామఫోనుపాటలూ, హరికథలూ, బుర్రకథలూ, పురాణములూ, నాటకములూ, సోది, బహిరంగసభలు మొదలైనవి, విజ్ఞానాభివృద్ధి కవసరమైన పద్ధతులతో ఏర్పాటు చేయబడుతాయి.

ఈ ఉద్యమం జయప్రదమవటంకోసం 32 మంది విద్యావంతులైన యువతీయువకులు ఆ ఉద్యమం పూర్తి అయ్యేవరకు ఆ రెండు గ్రామాల్లోనూ పనిచేస్తారు. అప్పుడప్పుడూ విజ్ఞానవంతులగు నాయకులచే అనేక విషయాలపై ఉపన్యాసాలిప్పించబడుతాయి. స్త్రీలకుప్రత్యేక ఏర్పాట్లు కూడా చేయబడతాయి. జిల్లాలోని ఉదారులగు మహాశయులూ, విద్యావంతులైన యువజనులూ, విద్యార్థులూ సంపూర్ణ సహకార మీయవలసినదిగా ప్రార్థన. (స్వ. వి)

పీటరు పెఱుగుదల

గ్లాక్సోవారి నిజమైన కథ

దిగువ చూపిన "గ్లాక్సో శిశువు" లో పీటరును జాన్‌తో చూపినాము. పీటరు అప్పుడు నాల్గు సంవత్సరాల వాడు. జాన్ అరుమాసముల పిల్ల.

ఉపక్రమణిక:—పీటరుపుట్టిన కొద్దికాలమునకే చాలా బబ్బుచేసెను. అతనితల్లి అతనిని ఏమాత్రము పోషించలేకపోయెను. అందుకని పీటరుకు గ్లాక్సో నిచ్చెను. పీటరు అద్భుతముగా స్వస్థతకలిగెను. తర్వాత, అతనికి పండ్లు బాగుగా వచ్చెను. మరియు ఆరోగ్యముగాను బలిష్ఠముగాను పెరిగెను. అతనికి మూడు సంవత్సరాలు యీడు వచ్చువరికి, ఒక ముఖ్యమైన గొప్పశుభము కలిగెను. అతనిచెల్లెలు జాన్ పుట్టెను. పీటరువలెనే ఆమెకుకూడ గ్లాక్సోనే యిచ్చెను. ఆమె ఎంత సుకుమారు చలాకీపిల్ల! ఆమె గ్లాక్సోతో ఎట్లా పెరిగింది!

ఎనిమిదవ అధ్యాయము. పీటరుయొక్క చెల్లెలు పుట్టుక

పీటరు తన పసిచెల్లెలిని చూచుటకు అనుమతింపబడెను. ఆమెను చూచి అతడెంత గర్విస్తున్నాడు!

జాన్, పీటరువలెనే గ్లాక్సోతో ఎదిగెను. "పీటరు అద్భుతముగా ఎదుగుటవల్ల గ్లాక్సోయే వాడవలసి వచ్చెను" అని తల్లి చెప్పినది.

జాన్ తన గాక్సోనే ఎక్కువ ప్రేమించెను. ఆమె ఎక్కువ సంతుష్టిగల పాపగా పెరుగుచుండెను.

వారిద్దరు ఎప్పుడు ఒకరినొకరు పీడుచు, జాన్, పీటర్ని సంతోషముతో ఆడిస్తూ పిలుస్తుంది. అటువంటి చిన్నచెల్లెలు కలిగినందువల్ల పీటరు ఎంతో పెద్దవాడైనాడు.

Glaxo

గ్లాక్సో

బిడ్డలను బలిష్ఠముగా పెంచును.

పిల్లలందరికి ప్రకృతిసిద్ధమగు ఆహారము లేకపోయిన, గ్లాక్సోను ఇవ్వవచ్చును. అది శ్రేష్ఠమైనది. శుభ్రమయినపాలు, ప్రత్యేకముగా పిల్లల సున్నితమైన జీర్ణశక్తికి తగినది.

అఖిలభారత పోస్టల్ అండ్ టెలిగ్రాఫ్ యూనియన్

బందరు బ్రాంచివారి మహాసభ

బందరు, డిసెంబరు 26:— అఖిలభారత పోస్టల్ అండు టెలిగ్రాఫ్ యూనియన్ బందరు బ్రాంచివారి జనరల్ బాడీ మీటింగు నిన్నటి సాయంకాలము బందరు పోస్టు ఆఫీసులో పోస్టుమాస్టరు గారైన శ్రీ పి. ఆదినారాయణ పట్నాయకు గారి అధ్యక్షత క్రింద జరిగెను. ప్రథమమున అఖిలభారత పోస్టల్ అండు టెలిగ్రాఫ్ యూనియన్ యొక్క క్రొత్త డిల్లీలోని కార్యదర్శి గారైన జి. ఏ. స్వాబ్రి గారి అకాల మరణమునకు చింతిల్లుచూ సభవారు సానుభూతి తెల్పుచూ తీర్మానించిరి.

బందరు యూనియన్ తరపున కడలూరులో జరిగిన కాష్ట్రి పోస్టల్ అండు టెలిగ్రాఫు వర్కర్ల మహాసభకు డెలిగేటుగా హాజరైన శ్రీ పి. కేశవరావు నాయుడుగారు (కార్యదర్శి) కడలూరు సభలో చదువబడిన అధ్యక్షోపన్యాసములోని ముఖ్య విషయములను, ఆ సభలో ఆమోదింపబడిన ముఖ్యమైన తీర్మానములను విపులముగా సభ్యుల కెరుకపర్చిరి. తరువాత సభవారు చేసిన తీర్మానములలో ముఖ్యమైన విదిగువ తెలియబర్చబడినవి.

తీర్మానములు

(2) డిపార్టుమెంటల్ ఉద్యోగస్థుల కమూరులకు యీ డిపార్టుమెంటులలో నవుకరీ నిచ్చుటకు ఖాలీలను నూటికి 15 నుండి 50 కి రిజర్వు చేయుట హెచ్చుచేయవలెను. (2) పోస్టల్ అండు ఆర్. యం. యస్. ఉద్యోగుల కుమారులు, బంధువులకూ యీ డిపార్టుమెంటులో ఉద్యోగ అర్హతగలవారి వయస్సు లిమిటును 21 నుండి 25 వరకు హెచ్చు చేయవలెను. (3) డిపార్టుమెంటులో ప్రస్తుతము ఉన్న పింఛను పద్ధతిని రద్దుచేసి ప్రావిడెంటు ఫండు స్కీములను వెంటనే అమలులో పెట్టవలెను. (4) డిపార్టుమెంటులోని మినిస్టీరియల్ ఉద్యోగులకు 55 సం. ముల వయస్సుదాటిన తర్వాత సర్వీసుకాలము పెంపుచేయరాదని ప్రభుత్వమువారిని యీసభవారు కోరుచున్నారు.

గొప్పయింటివారి వివాహము

రిపైర్డు జిల్లా కలెక్టరుగారయిన ఖాన్ బహదూరు జనాబు మహమ్మద్ సాబిదుల్లా ఖాన్ సాహేబ్ బహదూర్ గారి నాల్గవ కుమారుడును, అలిఘర్ విశ్వవిద్యాలయపు పెన్నలాజికల్ ఇన్‌స్టిట్యూటు ప్రిన్సిపాలుగారయిన జనాబు యం. దురానిగారికి బందరులో వైద్యవృత్తిలో ప్రసిద్ధికెక్కినట్టియు, లోగడ బందరు మునిసిపాలిటీ వైస్‌చైరుమన్ చేసినట్టి డా. షేక్ యిమాంసాహేబుగారి కొమార్తెయైన ఇమాంబీ గారిని యిచ్చి బందరులో డా. షేకయిమాంసాహేబుగారి గృహమందు వివాహము అతి వైభవముతో ఈరోజు ఉదయము జరుపబడెను జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు, పురప్రముఖులు మొత్తము సుమారు 400 మంది వివాహ సందర్భమున హాజరయిరి. పెండ్లికుమారునకు, పెండ్లికొమార్తెకు బంధువులు మిత్రులు వివాహ కాలమందు దీవించి బహుమతుల నిచ్చిరి. పెద్దలకందరికి చందనతాంబూలాది సత్కారములు చేయబడెను. (స్వ. వి)

ఆంధ్ర మహిళాగానసభ

రాజమహేంద్రవరము

రాజమహేంద్రవరము, డిసెంబరు 29:— సభ అధ్యక్షురాలు శ్రీమతి నాళం సుశీలమ్మగారిట్లు వ్రాయుచున్నారు:— ఆంధ్రమహిళా గానసభయొక్క అష్టమ వార్షికోత్సవము 1941 సంవత్సరం జనవరి ఆఖరు వారముగాని ఫిబ్రవరి మొదటివారములో గాని జరుగును.

వీణ, ఫిడేలు, గాత్రములలో పోటీచేయదలచినవారు 15 వ తేదీలోపల తెలియపర్చగోరెదము. సభలలో, ఆర్కెస్ట్రాలో పాల్గొనువారు కూడ తెలియపర్చగోరెదము. ఆర్కెస్ట్రాలో పోటిలేదు. (ఒ. వి)

గుంటూరుజిల్లా నాయీబ్రాహ్మణ మహాసభ

నర్సరావుపేట, డిశంబరు 26 — వైసభ నర్సరావుపేట మునిసిపల్ హైస్కూలులో నేడు జరిగినది. సుమారు 200 మంది చుట్టుపక్కల గ్రామాలు నుండి విచ్చేసిరి. జిల్లా అధ్యక్షులయిన మురుగుల సీతారామయ్యగారిని వుపాధ్యక్షులయిన దేవిలగుంట వెంకటప్పయ్యగారిని, కోశాధ్యక్షులయిన తాడికొండ పెద్ద లక్ష్మయ్యగారిని వూరేగింపుతో సభాప్రదేశమునకు తీసుకొనివచ్చి జిల్లా అధ్యక్షులయిన మురుగుల సీతారామయ్యగారి యాజమాన్యమున టపుసు సంఘ యెన్నికలు జరిగెను.

టపుసు సంఘ యెన్నికలలో కార్యనిర్వాహకసంఘ సభ్యులుగా యెన్నుకొనబడినవారు 1 పోట్లూరి సుబ్బయ్యగారు, 2 అట్లూరి రంగయ్యగారు, రావూరి శ్రీరాములుగారు అట్లూరి పెద్ద హనుమయ్యగారు గుంటుపల్లి అంకమ్మగారు, మురుగుల నారాయణగారును యెన్నుకొని అందులో పోట్లూరి సుబ్బయ్యగారు అధ్యక్షులుగను, రావూరి శ్రీరాములుగారు వుపాధ్యక్షులగను, అట్లూరి పెద్దహనుమయ్యగారు కార్యదర్శిగను యెన్నుకొనడమైనది. (ఒ. వి.)

వరంగలు

డిసెంబరు 29:— ఈనగరములో శ్రీ ఆచార్య గద్దె వీరరాఘవస్వామిగారిచే స్థాపింపబడిన ఆర్య వైశ్యసేవాసంఘమువారు నిన్నటిదినము యోగవ్యాయామ బలప్రదర్శనములను శ్రీ ఆకారపు నరసింగ్రశేష్ఠిగారి అధ్యక్షతను జరిపిరి. సంఘ సభ్యులు సరుదక్షిణగా ఒకరజతపతకమును శ్రీ రాఘవస్వామిగారి కొసగిరి. (స్వ. వి.)

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసు నం॥ పుష్య శు॥ చతుర్దశి 1941 సం॥ జనవరి 1 బుధవారం

బు॥ చ రా 1-9 ధ స రా 2-36 శే శర్మ శ్రీ ఉ 7-24 కు హూణసంవత్సరాది.

శు॥ పంచమి జనవరి 2 గురువారం

గు॥ పం రా 2 10 శత తె 4-10 వర్జ్య శ్రీ ప 10-17 మొ 11-59 కు.

ఆంధ్రపత్రిక

1940-వ సం॥ డిసెంబరు 31-వ తేదీ

మంగళవారము

జాతీయ వాంఛితము

ఈ దేశమున మితవాద నాయకులు, బాధ్యత లెరిగినవారని బ్రిటిషు అధికారులు పలుమారు లభినందించుచుందురు; కాంగ్రెసు వాదుల నతివాదులని త్రోసివేయుచుందురు. బ్రిటిషు మంత్రుల యభిప్రాయప్రకారము భారత దేశమునకు సంపూర్ణ స్వాతంత్ర్యప్రతిపత్తి సంగీకరింపవలెననియు, ప్రస్తుతము కేంద్రమున జాతీయప్రభుత్వమును నెలకొల్పవలెననియు, కాంగ్రెసువారు దెలిపినకోరికలు అట్టిఅతివాదప్రేరితమగుమరతులే. అట్టిమార్పుల నిపుడు గోరుటకు, కాంగ్రెసు వాదులు ఫాసిస్టుపరాజయము నంతగాథముగ వాంఛింపకుండుటయే కారణమని గాడ బ్రిటిషు పత్రికలు కొన్ని ఆరోపించినవి. అమెరీగారును, లండన్ పత్రికయునుగూడ, వృద్ధ నాయకులను అపల త్రోచి, ఫాసిస్టు విముఖులగు యువనాయకులు ఇతర ప్రముఖులు, ప్రస్తుత రాజకీయ ప్రతిష్టంభమును తొలగించుటకు ప్రయత్నింపవలెనని యుద్బోధించిరి.

అవియే బ్రిటిషు ప్రజలయందు నిజముగ వ్యాపించియున్న అభిప్రాయము లగునో, వా రెంత పొరపాటు పడుచున్నదియును; నిన్న మితవాదమహాసభయందు గావింపబడిన తీర్మానములవలన దెలియగలదు. సంగ్రామానంతరము రెండు వత్సరములలోగా భారత దేశమునకు అధినివేశ ప్రతిపత్తి నొసగవలెనని వారాతీర్మానములలో గోరియుండిరి. కాని నీ రడిగి అధినివేశ ప్రతిపత్తికిని, కాంగ్రెసువారు గోరుచున్న సంపూర్ణస్వాతంత్ర్యమునకును, ఆచరణయందెట్టి భేదమును లేదు. ఆ విషయమును, తీర్మానము నుపపాదించిన నప్రూగారు స్పష్టపరచిరి. దీనితోపాటు ప్రస్తుతము వెంటనే, కేంద్రమున ప్రజలకు బాధ్యత వహించు జాతీయ ప్రభుత్వమును నెలకొల్పవలెనని తెలిపిరి. ఆర్థిక, సైనిక శాఖలుగూడ శాసనసభలకు బాధ్యత వహించు ప్రజానాయకులకు వరమొసంగవలెనని తెలిపిరి. భారత ప్రభుత్వము దిట్టి మార్పుల గావించినగాని, యుద్ధ కార్యములకు తోడ్పడుచు, ప్రజలలో తగినంత యుత్సాహ మేర్పడదనియు స్పష్టపరచిరి. కాంగ్రెసు జాతీయోపసంఘము పూనాసమావేశమున గావించిన తీర్మానము గూడ నిట్టిదే. కాంగ్రెసువారు, మితవాదులుగూడ, నీ విషయమున పూర్తిగ నేభవించుచున్నారు. బ్రిటిషు ప్రభుత్వము వారా సూచనను నిరాకరించుటవలన, యుద్ధనిర్వహణమునకు భారతీయ నాయకు లొనర్ప దలచిన సహాయమును కాలదన్నినవారైరి. సర్ చిమన్‌లాలు సితల్వాడుగారును డివిసటుల, బ్రిటిషు ప్రభుత్వము వారు తమ వైఖరిని పూర్తిగ వార్చుకొనువరకును, దేశమున నేర్పడియున్న రాజకీయ ప్రతిష్టభనము తొలగజాలదు.

ఎం. ఎన్. రాయ్, ఖరే మొదలగు కాంగ్రెసు చేశిక్షితులై అసంతృప్తులైయున్నవారికిని, నప్రూగారిని బుజ్జగించుటవలన ప్రయోజనములేదు. కాంగ్రెసును, మితవాదులనుగూడ, దేశమున ప్రజలలో కలుగజేయజాలని సంగ్రామోత్సాహమును, ఇట్టివారు గలిగింపగరని తలంచుటకంటె బుద్ధిమాంద్యముండజాలదు. "మా దేశమునకు బ్రిటను స్వాతంత్ర్యము నొసగ సంగీకరింపకున్నపుడు, బ్రిటను స్వాతంత్ర్యరక్షణకు మేమెందుకు ప్రాణము లర్పింపవలె" నని ప్రజలడుగుదో, ఈ రాయి ఖరేప్రభృతులేమి సమాధానము చెప్పెదరు? భారతస్వాతంత్ర్యము నడిగిన మహానేరమునకుగాను, ప్రజానాయకులను బ్రిటిషు అధికారులు ప్రతిదినమును కారాగారశిక్షలకు గురిచేయుచున్న సమయమున, ఈ రాయి ప్రభృతులైనను యేమొగము పెట్టుకొని, ప్రజల సమీపించెదరు? బ్రిటిషు ప్రభుత్వమునకు తోడ్పడవలెనని యెటులు గోరెదరు? ప్రజామానసిక తత్వమును గురించి, ఈమాత్రమైన బ్రిటిషు మంత్రులు దెలియజాలరా!

నప్రూగారు నుడివినటుల, ఈ దేశమున నేర్పడియున్న రాజకీయ ప్రతిష్టంభనమునకు బ్రిటిషు మంత్రివర్గ వైఖరియే కారణము. అల్పసంఖ్యాక వాంఛలకు వారొసగుచున్న విపరీతమగు ప్రాధాన్యము, పాకిస్థాన్ విధానమును తీవ్రముగ ఖండింపకుండుట, ప్రత్యేక సాంఘిక నియోజకవర్గములు, మొదలగు చర్యలన్నియునుగూడ, నీ ప్రతిష్టంభనమును దెచ్చిపెట్టినవి. ఇపుడైనను, వారు భారత స్వాతంత్ర్యము సంగీకరించి, స్వయంనిర్ణయ సూత్రము నమలజరుపుదో, రాజ్యాంగసమస్య సులభముగ పరిష్కార మగును. ఈ విషయమున ప్రభుత్వమువారాలసించినకొలది యును, బ్రిటనునకు గలుగు లాభముండకపోదా, యుద్ధనిర్వహణ ప్రయత్నములు తప్పకకుంటువడి, బ్రిటనునకే నష్టము సంభవించును.

జర్మను సైనిక సంచలనము

జర్మను సైన్యములు ఇటలీని ప్రవేశించుచున్నవని ఇటీవల కొన్నిదినములుగ వదంతులు వ్యాపించుచున్నవి. ఇటాలియను అధికారులు అవి నిరాధారములని త్రోసివేసిరి. కాని బల్గేరియనుండి నేడు వచ్చిన వార్తలు, ఆవదంతులు యథార్థములని ధ్రువపరచుచున్నవి. వానిప్రకారము జర్మనులు అసంఖ్యాకములగు సైన్యములను ఇటలీకి పంపుటయేగాక రుమేనియాయందును బల్గేరియానగర హద్దులందునుగూడ కేంద్రీకరించుచున్నారు.

ఈ సైనిక మార్పులవలన గ్రీసు యుద్ధమున, తాముగూడ పాల్గొనినను గాని, ఇటలీ బయటబడజాలదని జర్మనీ గుర్తించెనని స్పష్టపడుచున్నది. ఆల్బేనియాలో ఇటాలియను పరాజయములు, ఆక్సిసు రాజ్యములప్రతిష్ఠను శిథిలమొనర్చినవి. ఇప్పటివలెనే యుద్ధము మరికొన్నిరోజులు సాగునెడల, ఆల్బేనియా రేవులను గ్రీకుసైన్యము లాక్రమించవచ్చును. అపుడచట ఇటాలియనుసైన్యములు వెనుకకు మరలివచ్చుటకుగూడ నవకాశ ముండదు. ఆల్బేనియా తీరప్రాంతములనుండి ఇటలీదేశమే నిరంతరశత్రువిమానదాడులకు గురియగుచుండును యుగోస్లావియా బల్గేరియాలుగూడ ఆక్సిసు రాజ్యములకు లొంగియుండుస్థితి తప్పును. ఇంతకంటె, జర్మను విజయమునకు బలమగుప్రతిబంధక మింకొకటి యుండజాలదు. అందుచే, హిట్లరు, బల్గేరియా యుగోస్లావియా తాటస్థ్యమును గూడ భంగ రచి ఆ దేశముల మీదుగ గ్రీసులోనికి తన సైన్యముల నడిపించునని పలువురు భయపడిరి. బ్రెన్నరు కనుమద్వారా ఇటలీలోని కీ సైన్యముల సంపుటవలన, నాయుద్రవము తప్పినదని తలంపవచ్చును. బల్గేరియా ప్రధానమంత్రి, తమ తాటస్థ్యమును మార్చుకొనవలసిన అవసరమెద్దియు నిపుడు గలుగలేదని శాసనసభలో ప్రకటించెను. రుమేనియాయందు కేంద్రీకరింపబడుచున్న సైన్యములు, దేశమునగల ప్రజల శాంతిరక్షణకే నని చెప్పుచున్నారు. కాని, బల్గేరియా సరిహద్దులయందు కేంద్రీకరించుకొనిన సైన్యమును హిట్లరు, ఏ సమయముననైనను, బల్గేరియా మీదుగ సలోనికా నాక్రమించుటకుపయోగించుకొనవచ్చును.

జర్మను సైనిక మార్పులు ఇటలీకి సహాయ మొనర్చుటతో నాగునని చెప్పుటకు వీలు లేదు. మధ్యధరా యుద్ధమున జర్మనీ ప్రవేశించుచో, నా సముద్రమునందలి పశ్చిమ ప్రాంతము నుపేక్షింపదు. జిబ్రాల్టరు జలసంధిమీదుగ బ్రిటిషు సైన్యములకు రహదారి స్వేచ్ఛగ నున్నంతకాలము, ఆక్సిసుసైన్యముల పని సుకరము గాజాలదు. అందుచేతనే హిట్లరు స్పెయినును తమ వైపున యుద్ధమునకు దింపు ప్రయత్నము విఫలమైన దాది, పరాసు దక్షిణ తీరపు రేవుల నాక్రమింపగోరుచుండెను. పెటెయిను ప్రభుత్వప్రాతికూల్యముచే నింతవరకీ పని జరిగియుండలేదు. గ్రీసుయుద్ధము విషమమగుచుండుటచే, నిక నీవిషయము నుపేక్షించుటకు వీలు లేదు. అందుచే, పెటెయిను ప్రభుత్వము తనకోర్కెల నంగీకరింపక పోయినచో, మిగిలియున్న ఫ్రాన్సునుగూడ ఆక్రమించుటకు జర్మనీ ప్రయత్నింపవచ్చును.

భారతదేశముపై దండయాత్ర జరుగుచో!

ఆయుధములధరించి పోరాడ నేను సంశయింపను

మౌలానా అజదు ప్రకటనము

అహింస విషయమున

మహాత్ముడు పోయినంతదూరము పోజాలను

అహారులు కాంగ్రెసులో చేరినందును సంతసము

లాహోరు, డిశంబరు 30:—

"భారత దేశముపై రేపు దండయాత్ర జరిగి, నాదేశమును రక్షించుకొనుటకు వేరుమార్గము లేనపుడు ఆయుధములు ధరించి పోరాడుటకు నేను శంకింపను" అని నేటిరాత్రి ఢిల్లీకి బయలుదేరి వెళ్లుటకు పూర్వము కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడగు మౌలానా అబుల్ కలాం అజదుగారు పత్రికాప్రతినిధులతో చెప్పిరి. అహింస విషయమున మహాత్ముడు వెళ్లినంతమట్టుకు తాను వెళ్లజాలదని మౌలానా చెప్పెను.

అహార్ నాయకులకు ఆహ్వానము

అహార్ నాయకులను అజదుగారు హృదయపూర్వకముగా కాంగ్రెసులోని కాహ్వానించిరి. ఇందువలన పంజాబులో కాంగ్రెస్ కార్యక్రమమునకు బలము కలుగునని ఆయన ఆశించెను. తాను సత్యాగ్రహము జరుపగలగులకై జనవరి 10 తారీఖులోగా అన్ని పనులు పూర్తి చేసుకొనునని మౌలానాగారు సూచించిరి. రాబోవు ఏప్రిల్‌లోగా 15 వేలమంది చెరసాలలలోనికి వెళ్లగురనియు, తరువాత మహాత్ముడు నిర్ణయించిన మరలుల నంగీకరించు ప్రతివారు సత్యాగ్రహము చేయవచ్చునని యు కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడు చెప్పెను.

సింధు వ్యవహారములు

ఖాన్ బహద్దూర్ అల్లాబక్షు, డా॥ వైతాన్ గారలు చెప్పినదానిని వినినమీదట, క్రొత్త పరివర్తనల విషయమై తమవైఖరిని స్పష్టము చేయవలసినదని తాను తక్కిన సింధు మంత్రులకు తంతివార్తల నంపియుండెనని ఆయన చెప్పెను. సత్యాగ్రహములో చేరనిచ్చవలసినదని సింధు కాంగ్రెస్ వారు కోరినట్లు కాంగ్రెస్ కార్యక్రమమును తాను అంగీకరింపజాలకుండెనని ఆయన చెప్పెను.

పంజాబులో విజయము

పంజాబుకు తాను వెళ్లిన ఉద్దేశ్యము నెరవేరినందుకు కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడు సంతసించెను అకాలీలు రాజకీయసంస్థ యగు శిరోమణి అకాలీదళములో చేరియుండుటచే కాంగ్రెసులో అధికార పదవులు కలిగియుండ వీలులేదనియు, మజ్లిస్-ఇ-అహారుకు గూడ ఈ సూత్రమే వర్తించునని యు మౌలానాగారు చెప్పిరి. (అ. ప్రె)

అజదు-అల్లాబక్షు సంభాషణలు

నేడు ఉదయము ఖాన్ బహదూరు అల్లాబక్షుగారు కాంగ్రెసు మహాసభాధ్యక్షునితో చాలకాలము మాటాడిరి. ఫలాహారముల తరువాత సంభాషణలు మరల జరిగెను.

రాష్ట్రములో జరిగిన నూతన పరివర్తనముల వలన అజదు ఒడంబడికనియమమై యభిప్రాయ మార్పుకొంటిరా యని ఖాన్ బహద్దూర్ అల్లాబక్షుతో మాట్లాడినపిదప సింధుప్రధాని: ఇతరమంత్రులను అడుగుటకు మౌలానా అజదుగారు సంకల్పించిరని తెలియుచున్నది. అజదు-అల్లాబక్షు సంభాషణల సమయమున సింధురాష్ట్రీయ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడగు డా॥ వైతాను గిద్వానీగారుగూడ నుండిరి. గిద్వానీగారు నేటిరాత్రి అంబాలా వెళ్లుచున్నారు. అక్కడినుండి వార్ధా వెళ్లెదరు.

అల్లాబక్షు ప్రకటనము

అజదు ఒడంబడికను తొలగద్రోయు నుద్దేశ్యము తమకు లేదని సింధు ప్రధానిబిర్ బుందేలీగారును, ఇతర మంత్రులను చెప్పిన మాటను తాను స్వయముగా కాంగ్రెస్ మహాసభాధ్యక్షునకు తెలిపితిని నేటిరాత్రి కరాచీ బయలుదేరి వెళ్లుటకు పూర్వము ఖాన్ బహద్దూర్ అల్లాబక్షుగారు చెప్పిరి. సింధు వ్యవహారముల విషయమై చెప్పుచు హంతకుల మురా నొకదానిని అరెస్టు చేసిన తరువాత సింధు స్థితి చాలవరకు బాగుపడెనని అల్లాబక్షుగారనిరి.

అహారులు కాంగ్రెసులోచేరిరి

అహార్‌నాయకుని ప్రకటన

లాహోరు, డిసెంబరు 30:—

అ. భా. మజ్లిస్-ఇ-అహార్ సంఘాధ్యక్షుడు మౌలానా హబిబుర్ రహమాన్ లూధియాన్వీ, అహార్ సంస్థ కార్యదర్శి మౌలానా దావూద్ గజ్నవీ, పయ్యన్ అతావుల్లాషా బుఖారీ, అబ్దుల్ కయూంగారలు భారతజాతీయ కాంగ్రెసులో చేరినట్లు కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడగు మౌలానా అబుల్ కలామ్ అజదుగారితో మూడురోజులు సంప్రదించిన మీదట అహార్ సంఘ కార్యదర్శి మౌలానా దావూదీగజ్నవీగారు ప్రకటించుచున్నారు. అహార్ నాయకులు దీర్ఘముగా నాలోచించుకొని ఈ నిర్ణయము గావించిరని ఆయన చెప్పుచున్నాడు. మరియు నిర్ణయము గలన మహమ్మదీయులనును, దేశమునను లాభము కలుగునగాక యని మౌలానాగారు నమ్ముచున్నారు.

మౌలానా దావూదీగజ్నవీగారి ప్రకటనలో ఈ క్రిందివిధముగా కలదు:—

భారతదేశ స్వాతంత్ర్యముకొరకును, ఈ స్వాతంత్ర్యమునందు మహమ్మదీయులకు గాఢనమ్మకము కలుగజేయుటకును మేము పదిసంవత్సరములక్రిందట అహార్ పార్టీని స్థాపించి, యింతవరకు సాగించితిమి. ఈ ప్రయత్నము యొక్క ఫలితముగా మహమ్మదీయులు భారతజాతీయ మహాసభయందును, స్వాతంత్ర్యోద్యమమునందును యెల్లపుడు అనేకులు కలిగియుండిరి. ప్రత్యేకతను ప్రోత్సహించుసంస్థలు తాత్కాలికములని మౌలానా హబిబుర్ రహమాన్ గారును నేనును తలచుచుంటిమని యిచ్చట తెలుపుట సంభావ్యము. స్వాతంత్ర్యమునకై జరుగు తుదిపోరాటమునందు అందరము ఒక సంస్థలోనుండి పోరాడుట అవసరమని గూడ మేము తలచియుంటిమి. కాంగ్రెసుయొక్క క్రొత్త కార్యక్రమము ప్రారంభింపబడగానే మౌలానా అబ్దుల్ రహమాన్ గారును, నేనును ఈ విషయమును చాలరోజులు చర్చించి, భారతదేశ స్వాతంత్ర్యమునకు అనేక సంస్థలద్వారా పాటుబడుటకంటె అందరము ఒక సంస్థలో చేరి పాటుబడుటకు సమయము వచ్చినదని నిర్ణయించుకొంటిమి ఈ ఉద్దేశ్యముతో మౌలానా హబిబుర్ రహమాన్ గారును, నేనును కాంగ్రెసులో చేరితిమి ఈ నిర్ణయమును ప్రకటించు లోపలనే మౌలానాగారు డిఫెన్సు ఆర్డినెన్సుక్రింద యుద్ధఖైదీ చేయబడెను. ఆరోజు నేను మౌలానా అతావుల్లా షాబుఖారీ మున్నగు మిత్రులతో నాలోచింపగా మా నిర్ణయమునకు వారు అంగీకారము తెలిపిరి."

అజదుగారు ఢిల్లీ వెళ్లుట

లాహోరు, డిసెంబరు 30:—

కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడగు మౌలానా అబుల్ కలామ్ అజదుగారు నేటిరాత్రి ఫ్రాంటియర్ మెయిలులో ఢిల్లీ బయలుదేరి వెళ్లిరి. (అ. ప్రె)

సత్యాగ్రహము

మ॥ రా॥ సత్యాగ్రహం

250 క్రొత్తపేర్లనుండి ఉన్నవని మహాత్ము డంగీకరింపకపోవటానికి,

టం మంచి

వార్ధా, డిసెంబరు [illegible] నాగపూరు రాష్ట్రీయ కాంగ్రెస్ కమిటీలో వారు పంపిన 250 సత్యాగ్రహుల పేర్లను మహాత్ముడు ఆమోదించెనని నమ్మకముగా తెలియుచున్నది. వీరితోకలిసి యిప్పటికి మధ్యరాష్ట్రీయులలో 1100 మంది సత్యాగ్రహము లనుచున్నారు.

వార్ధా, చందా, నాగపూరు, బంద్రా జిల్లాలలో 16 తాలూకాలనుండి జనవరిలో 200 మంది సత్యాగ్రహము గావించుటకు నాగపూరు రాష్ట్రీయ కాంగ్రెస్ కమిటీవారు అనుమతించిరి. సభ నిన్న జరిగెను. సభికు అన్ని తాలూకాల అగ్రగణ్యులు, కార్యకర్తలు హాజరయిరి. ఎవరు ఏ తారీఖులలో సత్యాగ్రహము చేయవలెనో గూడ సభివారు నిర్ణయించిరి. (అ ప్రె.)

సం॥రా॥ కాంగ్రెస్‌వాది అరెస్టు

అలహాబాదు, డిసెంబరు 30:—

కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ గణేశ్ ప్రసాద్ జయస్వాల్ గారు నేడు డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సుక్రింద అరెస్టు చేయబడిరి. (అ. ప్రె.)

సం॥రా॥ సత్యాగ్రహము

లక్నో, డిసెంబరు 30:—

మీరాపూరు డివిజనునుండి 250 క్రొత్త సత్యాగ్రహుల పేర్లు రాష్ట్రీయ కాంగ్రెస్ కమిటీకి పంపబడెనని తెలియుచున్నది 1700 పైగా కాంగ్రెస్ ప్లెడ్జిలో సంతకము చేసిరని గూడ తెలియుచున్నది. (అ. ప్రె)

పంజాబులో కాంగ్రెస్‌వాదుల అరెస్టు

గుజరన్‌వాలా, డిసెంబరు 30:—

డిసెంబరు 26 వ తారీఖున గావించిన ఉపన్యాసములకై యిరువురు కాంగ్రెస్‌వాదులు డిఫెన్సు రూల్సుక్రింద అరెస్టు చేయబడిరి. (అ. ప్రె.)

పంజాబులో సత్యాగ్రహము

లాహోరు, డిసెంబరు 30:—

అ. భా. కా. కమిటీసభ్యులును, పంజాబు ఎసెంబ్లీ సభ్యులును 1941 వ సంవత్సరం జనవరి మధ్యభాగమున సత్యాగ్రహము గావింతురని తెలియుచున్నది. (అ. ప్రె.)

★ వ్యాఖ్యలు-విమర్శలు ★

ఆదేం కారణమో చెప్పలేంగాని ప్రభుత్వంవారి చర్య లాక్రోశాస్పదము సామాన్యబుద్ధికి అందకుండా, దురూహ్యంగా కన్పించి ప్రతాచారి ఉద్యమం వంగరాష్ట్రానికి సంబంధించిందేగాని దక్షిణదేశానికి అనుకూలమైంది కాదని, దక్షిణదేశానికి పనికివచ్చేట్టు ఆ ఉద్యమ విధానాన్ని మార్చేంతవరకూ స్థానిక సంఘా లేవిన్నీ అందునిమిత్తమై కాపైనా బర్చు చెయ్యరాదనీ మద్రాసు ప్రభుత్వం వారిమ్యాన్ నొక వుత్తరువు చేశారు.

* * *

ఈ వుత్తరువు ఇంతటిఆశ్చర్యం కలిగించటానికి కారణంలేకపోలేదు. సంజీవికామతుగారు నేటి ప్రకటనలో చెప్పినట్టు ఈప్రతాచారి వుద్యమం ఇప్పటికి ఏడేండ్లకు పైగా బెంగాలు, బీహారు, ఆస్సాం రాష్ట్రాల్లో ఆంతటా విద్యాలయాల్లో అమలుబరిపబడటమే కాకుండా, ప్రతాచారి వుద్యమ సంస్థాపకులు శ్రీ దత్తుగారు ఈ రాష్ట్రంలో సంచారం చేసినప్పుడు పర్ మహామహుడ్ పూస్మాన్, సర్ యస్ రాధాకృష్ణన్ మొదలైన పెద్దలచేతను, ప్రబుద్ధులచేతను ఎంతో కొనియాడబడ్డది. వీరు భయాలూ జరిగెనని గ్రాహ్యాణులే కాక, రెండు పక్షాల యూసర్పిటీలకు వైసు ఛాన్సలర్లు

* * *

తక్కినవారి మాటకేం, స్వపరిపాలన శాఖా కార్యదర్శి శ్రీ దిక్షితుగారే పైదాపేటలో ఆమధ్య నోమాటు సభలో ప్రతాచారి ఉద్యమాన్ని మరీమరీ ప్రశంసిస్తూ మాట్లాడారు. అప్పుడావిధంగా ఆక్షేపణలు జిల్లా, ఇంతలో మల్లీ మనసు మార్చుకొని, చన్నీళ్లు చిలకటానికి కారణంయేమిటో అధికారవర్గంవారికే అర్థం కావాలి కాని సామాన్యులు గ్రహించటానికి సాధ్యమయ్యే విషయంకాదు.

అసంగతులాయుంచి, అసలు ప్రభుత్వంవారు సూచించిన ఆక్షేపణే అసంగతమనీ, నిరాధారమైందనీ ఏమాత్రంయోచించినా స్పష్టం కాకపోదు. ప్రతాచారివుద్యమం వంగదేశానికి సంబంధించిందేకాని మనరాష్ట్రానికి పనికిరాదట! ప్రతాచారి వుద్యమావలంబనలు పాడిపాటలు వంగభాషలో వున్నదనీ, ఆడేఆటలు వంగరాష్ట్రానికి చెందినవనీ ప్రభుత్వంవారి వుద్దేశం కాబోలు. ప్రతాచారివుద్యమంలో ఆట, పాటలు ప్రధానమైన అంశంకావచ్చు, కాని అన్నిరాష్ట్రాలకు కూడా అవేపాటలూ అవేఆటలూ వుండాలి అని యెవ్వరూ అనలేదు.

* * *

అసలు వుద్యమస్వరూపంమాత్రం చెడకుండా ఏరాష్ట్రంవారు ఆ రాష్ట్రభాషలో పాటలు వ్రాయించుకోవచ్చునీ, ఆయా రాష్ట్రాలలోవుండే జానపద గీతాలూ, నృత్యాలు అనుసరించవచ్చుననీ శ్రీ దత్తుగారే విశదంగా చెప్పివున్నారు. ఆనిధంగా దక్షిణదేశంలో వుండే తెలుగు, అరవం, కన్నడ, మళయాళ భాషల్లో పాటలు రాయించటానికి ప్రయత్నాలు కూడా జరుగుతూనే వున్నాయి అయితే ఎందుకైనా ముందుగా తొంబరీవుద్యమంలో శిక్షణ పొంది, కొంత అనుభవంగడించి రావటం అవసరం కాదా? అందుకనే కొన్ని స్థానిక సంఘాలు తమ ఖర్చులతో కొందరు యువకులను తంబీసుకో పంపటానికి తీర్మానించాయి. ఇంతలోనే చిచ్చురపిడుగులాటి ఈ వుత్తరువొకటొచ్చింది.

* * *

ఆటపాటల మార్పుతో వుద్యమానికి సంబంధించిన తక్కిన కర్మకలాపం యావత్తూ భారతదేశంలో వుండే ఏ రాష్ట్రానికైనా వర్తింపచేయగల్గుచున్నది. ప్రతాచారి వుద్యమం జాతి, మతభేదాలను పరిగణించకుండా దైహిక, మానసిక శక్తులను వృద్ధిచెయ్యటంతోబాటు, జాతీయభావాన్ని, ఐకమత్యాన్ని, సర్వసమభావాన్ని ప్రోత్సహించటానికి ప్రతాచారి వుద్యమానికి దీటైంది మరొకటి లేదు. సర్వత్రా అంగీకరింపబడిన విషయమే.

* * *

ప్రస్తుతం ఈ రాష్ట్రపు పాఠశాలల్లో అనుసరింపబడుతూన్న బాలభటోద్యమానికి ఈ జాతీయస్వభావం లేకపోవటంచేతనే, ఈ వుద్యమం బస్తీల్లోచదివే విద్యార్థులెవరిలోనో తప్ప పల్లీపట్టణాలకు వ్యాప్తిచెందలేదు. అంగుచేతనే ప్రతాచారి వుద్యమం బాలభటోద్యమంకంటె దేశీయులదృష్టి నింతగా ఆకర్షించటానికి కారణమైంది.

* * *

పైగా, స్కౌటు వుద్యమం పేరు మొదలుకొని, వేషం, భాషాసమస్తం విజాతీయమే దానిలో రాష్ట్రభాషలకుగాని, ప్రత్యేకరాష్ట్రసంప్రదాయాలకుగాని ప్రాముఖ్యం యివ్వబడలేదని ప్రభుత్వం వారు అడిగారా? మరి స్కౌటువుద్యమానికి లేని ఆక్షేపణ ప్రతాచారివుద్యమానికెందుకు రావాలి? ఎక్కడో ఆరువేల మైళ్లదూరంలో పుట్టిన ఆంగ్ల సంప్రదాయంకంటె పొరుగునవుండే వంగసంప్రదాయం మద్రాసుకు వెగటౌతుందా?

* * *

అంతేకాక ప్రభుత్వంవారి వుత్తర్వులో మరొక వింతవైఖరినికూడా శ్రీ కామతుగారు బైటపెట్టారు. వెనక, అనధికార సంఘాలు స్కౌటు వుద్యమాన్ని ప్రారంభిస్తే, అందులో ఏమోవుందని అనుమానించి ప్రభుత్వంవారు తామే స్వయంగా మరో స్కౌటు వుద్యమాన్ని లేవదీశారు. ఆ అనుభవాన్ని బట్టి ఇప్పుడు స్థానికసంఘాలే ఈ వుద్యమాలనుంచకల్పించుకుంటే ఇది కూడదంటున్నారు. అమ్మ పెట్టాపెట్టదు, అడుక్కుతినానివ్వదు అన్నట్టుంది ప్రభుత్వంవారి విధానం.

* * *

వివిధ రాష్ట్రాల యొక్క వ్యక్తిత్వాన్ని కాపాడటమే ప్రభుత్వంవారి వుద్దేశమైనట్టయితే, తక్కిన వుద్యమతత్వం యావత్తు తమకు నచ్చినట్టయితేనూ ఆ సంస్కరణముదనిమిషాల్లో సాధించవొచ్చు. కాని, ప్రభుత్వంవారు చూపిన సాకు మాత్రం నిజమయింది కాదనీ ఇంకేదో అనవసర మయిన అనుమానాలు వారిమనస్సును పీడిస్తున్నవనీ సందేహించాల్సి వస్తున్నది ప్రభుత్వంవారు ప్రతిష్ఠను ప్రధానంగా చూచుకోక ఉత్తరువును పునఃసంహరించుకొని పునరాలోచన చేస్తారని విశ్వసిస్తున్నాం.

* *

అహారులు కాంగ్రెసు వుద్యమాన్ని బలపరచటానికి నిశ్చయించారన్నవార్త జిన్నా సాహెబుగారికి బ్రిటిషు ప్రభుత్వంవారికీ పిచ్చారం గలిగించి వొచ్చుకోలేమోగాని జాతీయాభిమానం కల ప్రజలందరినీ సంతోషపెట్టక తప్పదు. క్రైస్తవులూ సిక్కులూ కాంగ్రెసు ఆశయాలతో ఏకీభవించేవున్నారు. జిన్నాగారి ముస్లిం లీగు మినహాయిస్తే ముస్లిం ప్రజాసామాన్యం చాలావరకు కాంగ్రెసు పక్షమే వహించి వుండటానికి అనేక నిదర్శనాలున్నాయి. అహారుల తీర్మానం వొకటి సిద్ధాంతి మంత్రివర్గాన్ని గురించి అల్లాబక్షుగారి ప్రకటన తెండోది.

చియాంగు కేషేక్ పాలన అంతమొందే సూచనలు లేవు

ప్రదర్శనలు చియాంగుకింగు బలం అధికం కావడానికి అవకాశాలున్నాయి

విశాఖపట్నం

జపాను ఉన్నతాధికారి అభిప్రాయం

ఫుకుప్రాంతంలో క్లిష్టపరిస్థితులు కలుగజేసే ఉద్దేశం జపానుకు లేదు-
జపాను ప్రచురణశాఖామంత్రి ప్రకటన

మాస్కో, డిశంబరు 30:—

జపాన ప్రభుత్వపు యుద్ధ కార్యాలయంలో ప్రచురణశాఖ ప్రధానోద్యోగి టోకియోలో ప్రకటింపబడు నిబిలిషింబన పత్రికకు ఒకవ్యాసం వ్రాయుచు ఈక్రింది అభిప్రాయములను తెలిపిరి:—

చైనాలో చియాంగు కేషేక్ పాలన అంతమొందేసూచనలు ఏమాత్రం కనపడడం లేదు. చైనాయుద్ధం సమస్య నానాటికి క్లిష్టంగ పరిణమిస్తున్నది మార్షలు చియాంగుకేషేక్‌గారి అనుచరులంతా గొప్ప దేశభక్తి ఉన్నతశీలముగల ఉత్తములుగా నున్నారు బ్రిటను అమెరికా ప్రభుత్వాలు మరికొన్ని ప్రభుత్వాలు చైనాకు అన్నివిధాల సహాయము చేస్తున్నాయి. జపానుప్రభుత్వం ఇటలీ జర్మనీలతో ఒడంబడిక చేసుకొనిన పిమ్మట జపాను అంతర్జాతీయ ప్రతిష్టఅధికమగుతుందని పలువురు తలచుచుండిరి కాని ప్రస్తుతపరిస్థితులు గమనించిన జపానుప్రతిష్ట బలములకన్న చంగుకింగు ప్రభుత్వపు బలప్రతిష్టలు అధికమగునని తోస్తున్నది" ఈ వ్యాసాన్ని మాస్కోపత్రికలన్ని ప్రకటించాయి.

పసిఫిక్‌లో జపాన్‌విధానం

జపాను ప్రచురణశాఖామంత్రి ప్రకటన

స్టాకుహోం, డిశంబరు 30:—

స్టాకుహోంలో ప్రకటింపబడు సోషియలు డెమెక్రాటను పత్రిక టోకియో విలేఖరి జపాను ప్రభుత్వపు ప్రచురణశాఖామంత్రి ప్రశ్నింప వారీక్రింది అభిప్రాయమును తెలిపిరి:—

జపాను హక్కులకు భంగం కలుగనంతకాలం పసిఫికు సముద్ర ప్రాంతంలో క్లిష్టపరిస్థితులు కలుగజేయవలెనని ఉద్దేశం జపాను ప్రభుత్వానికి ఎంతమాత్రం లేదు. జపాను ప్రభుత్వంవారు ఇటలీ జర్మనీలతో ఒడంబడిక గావించుకొనియున్నారు. కాని ఏరాజ్యాన్ని ఉద్దేశించిగాని ఈఒడంబడిక జరుగలేదు. జపాను జాతి ఉనికికి అవసరమగు కనీసపు కోరికలు మాత్రమే ఈఒడంబడికలోనిర్వచింపబడినవి. ప్రపంచంలో ప్రతిజాతి సంపూర్ణముగ అభివృద్ధిగాంచడానికి పూర్తి అవకాశాలుండవలెననే జపాను కోరుచున్నది తూర్పు ఆసియాలో స్థిరమగు శాంతి కుదురుటకు నూతన వ్యవస్థ ఏర్పడవలెనని జపాను ఉద్దేశము. జపాను ఆశయములపట్ల బ్రిటను అమెరికాప్రభుత్వములు సానుభూతి ప్రకటింపవలయునని కోరుచున్నాను"

"చైనాసేనల బలం అధికమగుచున్నది"

మాస్కోపత్రిక అభిప్రాయము

మాస్కో, డిసెంబరు 30:

"చైనాసేనల బలంగురించి మాస్కోలో ప్రకటింపబడు రెడ్‌స్టార్ పత్రిక ఈక్రింది అభిప్రాయము ప్రకటించినది:—

చైనాసేనలబలం కడచిన సంవత్సరంన్న ఈసంవత్సరం అధికమైనది. బర్మారోడు తెరవడం, చైనాలో యుద్ధపరిశ్రమలు అభివృద్ధిస్థితియందుండడం దీనికి నిదర్శనాలు. చైనా యుద్ధాన్ని త్వరలో ముగించవలెనని జపానుఉద్దేశం ఫలించలేదు. యుద్ధం దీర్ఘకాలం జరుగుతుందని తోస్తున్నది. అంతేకాకుండా ఈ యుద్ధంవల్ల జపానుబలం క్షీణించవచ్చునని కూడ తోస్తుంది.

యుద్ధంలో మరణించిన చైనా సైనికుల సంఖ్య

టోకియో, డిశంబరు 30 —

కడచిన 11 నెలలలో చైనా జపాను యుద్ధమున 2.0 వేల మంది చైనా సైనికులు మరణించిరనియు, 55 వేల మంది సైనికులు జపాను వశమైరనియు జపాను అధికారులు ఒక ప్రకటన గావించుచున్నారు యుద్ధము ప్రారంభమైనది మొదలు ఇప్పటివరకు 18 లక్షల మంది చైనావారు మరణించిరి.

[illegible]

రూజ్‌వాల్టు ప్రకటన

బ్రిటను సంతృప్తి

జపాను పత్రికల ప్రతికూల విమర్శలు

లండను, డిసెంబరు 30:—

రూజ్‌వాల్టు ప్రకటన బ్రిటను అధికారులకు సంతృప్తి గలుకజేసినది. ప్రపంచంలో ప్రజాయత్తపరిపాలనావిధానానికి ఎదురొచ్చిన విపత్తును రూజ్‌వాల్టుగారు చక్కగ గ్రహించినందులకు బ్రిటను అధికారులు సంతోషించుచున్నారు. దురుద్దేశపరులను తృప్తిపరచడానికి ప్రయత్నించడం నిరుపయోగమైన కార్యమనియు, ఈ యుద్ధంలో ఆక్సను రాజ్యాలకు అపజయం కలుగుననియు, ప్రజాయత్త ప్రభుత్వాలకు అమెరికా యుద్ధసామగ్రి సప్లయి చారుడుగ నుండుననియు రూజ్‌వాల్టుగారు చెప్పినమాటలను ప్రత్యేకముగ గమనింపవలసియున్నదని రూటరు రాజకీయవిలేఖరి తెలుపుచున్నాడు.

జపాను పత్రికల విమర్శలు

టోకియో, డిశంబరు 30:-

రూజ్‌వాల్టుగారి ప్రకటనపై యొయూరి సింథను పత్రిక ఈక్రింది విమర్శ ప్రకటించినది:—

రూజ్‌వాల్టు ప్రకటనవల్ల అమెరికా ప్రభుత్వం యుద్ధానికి చేరువగవచ్చుచున్నట్లు స్పష్టమగుచున్నది. ఈ యుద్ధంలో ఆక్సను రాజ్యాలు అపజయం చెందుతాయనే ప్రకటన బాధ్యత గుర్తెరుగనివారు చెప్పతగిన మాట. రాబోవు సంవత్సరం పరిస్థితులు క్లిష్టరూపం దాల్చినచో అందులకు అమెరికా ప్రభుత్వమే ఎక్కువ బాధ్యత వహింపవలసియుండును.

ఇటలీపత్రిక బెదరింపు

రోము, డిసంబరు 30.—

రూజ్‌వాల్టు ప్రకటనపై గియోర్నేలు డి ఇటాలియను పత్రిక ఈక్రింది విమర్శ ప్రకటించినది:—

ఆక్సను రాజ్యాలవల్ల అమెరికాకు అపాయం కలుగుచున్నట్లు రూజ్‌వాల్టుగారు నటించుచున్నారు. ఆక్సు రాజ్యాలు ఇరువురకు అమెరికావిషయమై ఎంతో సహనం ప్రకటించినవి సహనానికికూడ కొంత అంతం వుంది బ్రిటను అధికారతవల్ల అణిగిపోయియున్న ఐరోపా రాజ్యాలకు విముక్తి కలుగజేయుటకై ఈయుద్ధం సాగింపబడుచున్నది బ్రిటను ఈయుద్ధంలో ఎన్నటికి గెలుపొందజాలదు బ్రిటనుకు అమెరికా సహాయం పంపడం బూడిదెలో నెయ్యిపోసిన విధమున నుండును పైపెచ్చు ఈ సహాయంవల్ల అమెరికాకే అపాయం సంభవించవచ్చును.

అమెరికా పత్రికల విమర్శ

న్యూయార్కు, డిశంబరు 30:—

తానవలంబించిన విధానమును రూజ్‌వాల్టుగారు ఈ ప్రకటనలో సూచించినయెడల, జనవరి 3 వ తేదీన కాంగ్రెసుసభకు పంపు సందేశంలో రూజ్‌వాల్టుగారు పూర్తి వివరాలు తెలుపగలరనియు న్యూయార్కు పత్రికలు వ్రాసినవి.

రూజ్‌వాల్టు సంతృప్తి

వాషింగటను, డిసెంబరు 30:—

వివిధదేశములందలి ప్రముఖులు తన ఉపన్యాసముపై ప్రకటించిన అభిప్రాయాలు రూజ్‌వాల్టుగారికి సంతృప్తి కలుగజేసినట్లు వారి కార్యదర్శి పత్రికా ప్రతినిధులకు చెప్పిరి.

రష్యాసేనలో కొత్త సైనికాధికారులు

మాస్కో, డిసెంబరు 30:—

రష్యాలో భాగాలుగా చేర్చుకోబడిన లిథువేనియా, ఎస్టోనియా, లట్వియా అను రాజ్యాలలో ఇదివరకు సేనాధిపతులుగ నున్నవారు రష్యాసైన్యములో చెప్పితగిన పదవులకు నియమింపబడిరి. వారి పేరు (1) విటుపాస్కసుగారు, (2) జాన్సనుగారు, (3) క్లాన్సుగారు వరలు బాల్టిక్‌రాజ్యాలలో సేనలుగానుండిన మరొక 16 మంది రష్యనుసైన్యములో చేరుట జనవరి నెలలో నియమింపబడిరి

స్పెయినురాజుగ నుండిన ఆల్ఫాన్సోగారు ఇటీవల జెనీవాకు వెళ్లినప్పుడు తీయబడిన చిత్రము.

సోమవారంరాత్రి శత్రుదాడి లేదు

లండను, డిశంబరు 31:—

నిన్న సోమవారం రాత్రి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవటచే కాబోలు బ్రిటను అంతటాగూడా శత్రువిమానదాడి జరగలేదు, లేకపోవటం లండనులో ఆదివారం రాత్రి కొట్టిన్చు దాడివల్ల గలిగిన మంటలను ఆర్పటానికి అవకాశం కలిగింది,

లండను, డిసెంబరు 30:—

సోమవారం సాయంకాలం లండను మీదకు రాత్రి పొద్దుపోవువరకు జర్మను విమానాలు రాలేదు. ఇంగ్లాండులోని ఏ ఇతర ప్రాంతాలలోనుకూడా విమానదాడి జరుగలేదు గాలివాటం సరిగా లేదు మంచుకురుయుట మున్నగు వాతావరణ పరిస్థితుల ప్రాతికూల్యమే కారణం.

గత ఆదివారం రాత్రి వేయబడిన చిచ్చుబాంబులవల్ల ప్రాత భవనములు మాత్రం తగులబడెను. వానిలో ప్రాతపడిన దూలములు వాసాలు ద్వారబంధాలు చాలాకలవు ఆ ప్రాత భవనములు కర్చేరీలుగా ఉపయోగింపబడుచున్నవి. క్రొత్తగా కొలదికాలం క్రిందట నిర్మింపబడిన బిల్డింగులు నిప్పంటుకోలేదు మంటలను ఆర్పుటలో స్త్రీల భటదళములు చాలా సాహసంతో పనిచేసెను ఆ భటదళములకు బాలికలు తేనీరు తెచ్చి యిచ్చుచుండిరి విమానదాడి తీవ్రంగా జరుగుచుండిన సమయంలో క్రింద నున్న విమానస్థావరం ఫిరంగులు గర్జించెను వెంటనే బ్రిటిషువిమానాలు వచ్చెను ఉభయపక్ష విమానాలకు పోరాటం జరిగెను. అటు పిమ్మట విమానదాడి జరుగలేదు ఒక ఫాదరీ ఇంటిలో 400 మంది జనులు దాగియుండిరి ఆ పాదరీగుడికి బాంబు దెబ్బ తగిలెను కాని అచటి జనులు భద్రంగా అచటినుండి తొలగింపబడి రక్షింపబడిరి.

అన్నింటికన్న పెద్దఫాదరీ గుడియందు నెయింటుపాలు కెత్రీడ్రలుకు విమానదాడివల్ల రెండవవారు ప్రమాదం తప్పినది. పైకప్పులోనుంచి గత రాత్రి కొన్ని చిచ్చుబాంబులు పడెను. కాని, వాసాలకు నిప్పంటుకొనక పూర్వం ఆర్పివేయబడెను.

టర్కీలో వరదలు

70 గ్రామాలు కొట్టుకొనిపోవుట

15 వందలమంది మరణించిరి

ఇస్తాంబుల్, డిసెంబరు 30.—

టర్కీలో నిన్న మధ్యప్రాంతములో 1 మైళ్లదూరం 2 మైళ్లవెడల్పు గల పల్లపుజిల్లాలలో గొప్ప వరదలు వచ్చి 70 గ్రామాలకు పైగా కొట్టుకొనిపోయెను. 4 వేల మంది జనులు ఇళ్లువాకిండ్లులేక అల్లాడుచున్నారు 15 వందలమంది విరిగి పడిపోయెను. రహదారి మార్గాలు రైలుమార్గాలు ఛేదింపబడెను టర్కీ అధికారులు ప్రజలకు కావలసిన సహాయము చేయుచున్నారు.

ఇండియన్ ఫైటింగ్ సంఘము

[illegible] బుధవారము 1-1-41 [illegible] గోఖేల్ హాలులో [illegible] బాయి [illegible] అధ్యక్షత వహింతురు,

గ్రీకులు ముందుకు సాగుచున్నారు

మరొక 3 గ్రామములు ఆక్రమించిరి

పెలోనాపై బ్రిటిష్ విమానదాడి

లండను, డిసెంబరు 30.—

బ్రిటిష్ విమానాలు నిన్న పెలోనాపై దాడిచేసెను. బ్రిటిష్ విమానాలు క్షేమంగా మరలివచ్చెను ఇతరవరకును పెలోనాపై 22 పర్యాయములు విమానదాడి జరిగెను.

ఒకబ్రిటిషు విమానం మాత్రము నష్టమైనది ఇద్దరు బ్రిటిషువైమానికులు ఆ కాళగొడుగులతో క్రిందకుదిగిరి.

చిమారావద్ద యీశాన్యంగా పోరాటము

ఏథెన్సు, డిశంబరు 30:—

చిమారాకు ఉత్తరంగా యీశాన్యంగా గ్రీకులు చాలాముందుకు సాగిరి మరొక 3 గ్రామములను గ్రీకులు ఆక్రమించిరి 5 మైళ్ల అడుగుల ఎత్తుగల పర్వతదుర్గమును గ్రీకులు ఆక్రమించిన పిమ్మట ఇటాలియనులను మరింత వెనుకకు గ్రీకులు తరిమివేయగల్గిరి.

ఇటాలియనులను గ్రీకులు తరిమివేయుటలో చాలామంది ఇటాలియనులనుపట్టుకొనిరి క్లిసూరాకు ఉత్తరముగా ఇటాలియను సేనలు క్రొత్తవచ్చినవి. కాని ఇదికూడా వెనుకకు తరిమివేయబడెను. ఇటాలియనులకు చాలానష్టము కలిగెను.

గ్రీసుమీద ఇటలీ విమానదాడి

లండను, డిసెంబరు 30 —

గ్రీసుమీద ఇటాలీవిమానాలు దాడివెడలి నందువల్ల యీగ్రీసు యుద్ధపు రెండవమాసంలో 88మంది మరణించిరి. మొదటిమాసంలో మరణించినవారికంటె యీసంఖ్య తక్కువ అని గ్రీకుప్రభుత్వం ప్రకటించెను. 1,000 మంది ఇటాలియనులు ఖైదీలుగా పట్టుకొనబడిరి. 4 ఫిరంగులు చాలా ఆయుధసామగ్రి గ్రీసులకు చేజిక్కెను ఒక ఇటాలియను పటాలము ఛేదింపబడెను. దాని తాలూకు ఆయుధసామగ్రి వశపరచుకోబడెను.

ప్రోగ్రాడెజాకు పడమరగానున్న కొన్ని గ్రామ స్థానములు ఆక్రమింపబడెను.

బ్రిటిష్ విమానదాడి

వాతావరణం సరిగా లేనందున కొలదిగా విమానదాడి జరిగెను

లండను, డిసెంబరు 30:—

ఆదివారం రాత్రి బ్రిటిష్ విమానాలు గాలివాటం సరిగాలేనందున కొలది బ్రిటిషు విమానాలు మాత్రమే జర్మనీ మీదకును ఫ్రాన్సులోని దండయాత్ర రేవులమీదకును, విమానాశ్రయముల మీదకును దాడి జెడలెను.

జర్మనీలో ఫ్రాంకుఫర్టు మీద బాంబులు వేయబడెను

న్యూజీలాండు ప్రధాని ప్రసంగం

బ్రిటిషు విజయమునకు అనుకూల పరిస్థితులు ఏర్పడినవి

లిబర్టీ, డిశంబరు 30 —

న్యూజీలాండు ప్రధాని ఫ్రేజరుగారిట్లు రేడియోలో చెప్పిరి.

గాలి మనకి అనుకూలంగా వీచుచున్నది బ్రిటిషు సామ్రాజ్యంలోని సాధన సామగ్రి సమృద్ధిగా నున్నది. అందువల్ల మనము తప్పకుండా జయిస్తాము.

జర్మనిసేనలు ఫ్రాన్సునుపూర్తిగా ఆక్రమించునా?

ఆస్ట్రియానుండి ఫ్రాన్సుకు జర్మనిసేనలు పంపబడుచున్నవను వదంతులు

రుమేనియామీదుగ ఆల్బేనియాకు జర్మనిసేనలు

జర్మనినుండి ఇటలీకి యుద్ధసామగ్రి ఎగుమతులు

బెర్లిను, డిశంబరు 31:—

జర్మనిసేనలు అధికముగ రుమేనియాకు పంపబడుచున్నవనియు, ఆస్ట్రియాలోనున్న జర్మనిసేనలు ఫ్రాన్సులోనికి పంపబడినవనియు వార్తలు వచ్చుచున్నవి. ఆస్ట్రియాలో ఉన్న సైనికులు విడాపు నుండి ఎక్కువగ జర్మనిసేనలు ఉత్తర ఫ్రాన్సు ప్రవేశించినట్లు తెలియనున్నది. ఈ వార్తలను బట్టిచూడ వీరి ప్రభుత్వం స్వాధీనంలోవున్న ప్రాంతాలను స్వాధీన పరచుకొనుటకును, ఆల్బేనియాలో ఇటలీ గ్రీసుసేనలకు జరుగుచున్న యుద్ధంలో పాల్గొనడానికిన్ని సిద్ధపరచుకొన్నట్లు ఊహింపబడుచున్నది.

బ్రిటనుపై దాడి

బ్రిటనుపై జర్మనిసేనలు త్వరలోనే దాడివెడలి యుద్ధ ఇనుపరిసమాప్తి గావింపగలనని కొన్నివర్తమానములనుండి జర్మనీలో గొప్ప ప్రచారము ప్రారంభింపబడినది. నిరుత్సాహము సాలైయున్న జర్మనిప్రజలకు ఉత్సాహము కలుగజేయుటకై ఈ ప్రచారము సాగింపబడుచున్నదని కొందరు తెలుపుచున్నారు.

రుమేనియాలో జర్మనిసేనలు

బెర్లిను, డిసెంబరు 30:—

హంగేరీమీదుగ రుమేనియాకు అధికముగ జర్మనిసేనలు పంపబడుచున్నవి. హంగేరి రైలుమార్గములు ఈసేనల ప్రయాణమునకై ఉపయోగింపబడుచున్నవి. జనవరి 1 వ తేదీ నుండి రుమేనియా రైళ్లరాకపోకల తగ్గింపబడునని ప్రకటింపబడినది. రుమేనియాలో నేర్పబడుచున్న సేనలు ఆల్బేనియాకు పంపబడునని యు, అందులకే ఈ ఏర్పాటులు గావింపబడుచున్నవనియు కొందరు తెలుపుచున్నారు. 20 దివిజనులు జర్మనిసేనలు రుమేనియాకు పంపబడునని వదంతులు వ్యాపించినవి. బల్గేరియా సరిహద్దులవద్ద కొంతిసేన జరపరుపబడుచున్నదనుకూడ వార్తలు వచ్చినవి. బుకారెస్టులో జర్మనీసేనలు బసచేయుటకు 6 పెద్దహోటళ్లు ఖాళీచేయబడినవి. రుమేనియాలో కొంతిని స్థాపించుటకై ఆసేనలు పంపబడిన వనియు ఇతరవిధములను ఊహలు అప్రస్తుతమైనవనియు కొందరు నిశ్చయమన్నారు.

ఇటలీకి జర్మనిసేనలు యుద్ధసామగ్రి

బెర్లిను, డిశంబరు 30:—

జర్మనిసేనలు రెండవరు కనుములనదాటి ఇటలీచేరినవనియు, ఒక దివిజను జర్మనిసేనట్రీస్టెకి పంపబడెననియు రూఢివర్తమానము వచ్చినది. బ్రిండిసి, బారిరేవులకు కొన్ని జర్మని విమానములు పంపబడినవి. ప్రతిదినము రైలు మీదుగ విమానపు భాగములు, తుపాకులు, మందుగుండు, టాంకులు, టార్పెడోలు సబ్‌మరైనులు జర్మనినుండి ఇటలీకిపంపబడుచున్నవని రూఢివార్తలు వచ్చుచున్నవి. లిబియాలోను, ఆల్బేనియాలోను జరుగుతున్న యుద్ధమున జర్మని ఎక్కువగ పాల్గొనవచ్చునని ఊహింపబడుచున్నది.

బల్గేరియా తాటస్థ్యము

బల్గేరియా విదేశాంగమంత్రి ప్రకటన

సోఫియ, డిసంబరు 30:—

నేటిదినం బల్గేరియా పార్లమెంటుసభలో బడ్జెటుపై జరిగిన చర్చనందర్భమున ఒక సభ్యుడు మాట్లాడుచు ప్రభుత్వమువారు తమ విదేశాంగవిధానమును స్పష్టముగ తెలుపవలయునని కోరిరి.

విదేశాంగమంత్రి పాపాఫ్‌గారు ప్రత్యుత్తర మిచ్చుచు ఇట్లు చెప్పిరి:—అన్నివిధముల కష్టముగ మనదవలయునని బల్గేరియా ప్రభుత్వమువారు తీర్మానించుకొని యున్నారు. ఈ నిర్ణయమునకు విరుద్ధముగ ప్రవర్తింపవలయునను ఉద్దేశం ప్రభుత్వమువారికి కొంతిమాత్రములేదు కొంతమంది అతివాదులు రష్యాతో ఎక్కువ స్నేహంగ నుండవలెనని కోరుచున్నారు. అతివాదుల మనవాని మినహాగాని విని తాటస్థ్యానికి భంగకరంగా ప్రవర్తింపవలెనను ఉద్దేశం ప్రభుత్వానికి లేదు.

మౌలానాఅజదు

ఢిల్లీరాక

న్యూఢిల్లీ, డిశంబరు 31:—

కాంగ్రెసు అధ్యక్షులు మౌలానా అబుల్ కలాం అజదు యీ ఉదయం లాహోరు నుండి ఢిల్లీకి వచ్చినపుడు అత్యుత్సాహపూరితముగ స్వాగతం మొసంగబడెను ఢిల్లీ కాంగ్రెసు కార్యకర్తలు రిజువన శ్రేణులు, జాతీయ జెండాలతో ఖాదీగార స్వాగతం [illegible] ఆర్. కే సిద్ధాగారుగూడా తాంతియాయగా కరాచీనుండి ఢిల్లీకి రాష్ట్ర పతిని మాడి వచ్చిరి. 10 గంటలకు మౌలానా అజద్‌గారిని మాటాడదలు, మౌలానాగారు యిక్కడ లేకపోవుటవలన [illegible]

బార్డియావద్ద ఇటలీ ఫిరంగికాల్పులు

నేపిల్సుమీద బ్రిటిష్ విమానదాడి

చర్చిలుగారియుపన్యాసం గల కరపత్రములు క్రిందవేయబడెను

రోము, డిసంబరు 30:—

బ్రిటిషువిమానాలు రెండుతరంగములుగా వెళ్లి ఇటలీలోని నేపిల్స్‌నగరంమీద దాడివడలి బాంబులను వేసెను కొన్ని కరపత్రములుకూడా వేయబడెను చాలాభవనములకు నష్టము కలిగెను చాలా జనమునకు హాని కలిగెను. అని ఇటలీప్రభుత్వం ప్రకటించెను.

ఆదివారం రాత్రి యీ విమానదాడిలో ఇటలీని యుద్ధంలో కి మనులోనీ దింపి నాడని నిందించుచు చర్చిలుగారొసంగిన యుపన్యాసం ముద్రింపబడిన కరపత్రములు క్రిందపడవేయబడెను

బార్డియావద్ద ఫిరంగికాల్పు

కెయిరో, డిసెంబరు 30:—

ఉత్తరాఫ్రికాలో లిబియాలో బార్డియావద్ద ఇటాలియనులు ఫిరంగులను ఆదివారం నాడు ఎక్కువగా కాల్చిరి. బ్రిటిషు సేనలకు నష్టమేమియు కలుగలేదు. బ్రిటిషు సేనలు గాయపడుచున్న సైన్యాన్ని తీసుకుపోయుచున్నవి.

ఇటాలియను సేనలు ఉత్తరాఫ్రికాలోనికి వచ్చుటకు మిమీ, డెర్నా, గజాలారేవులలో దిగుచుండును. ఆరేవులపై బ్రిటిషు విమానాలు ఆదివారం దాడివెడలి బాంబులను వేసెను. మిమీలో పెద్దమంటలు లేచెను.

రేపటి సభలు

మదరాసు, డిశంబరు 31:—

గాయకమహాసభ జనవరి 1 వ తేదీ 1 గం. ముగింపు సమావేశం జరుగును. నిపుణుల కమిటీ ఫోటో తీయబడును. సాయంకాలం 3 గంటలకు రత్నస్వామి (కంజీవరం) గాత్రం, శివపడిపేలు ఫిడేలు, బంగారు అయ్యరు మృదంగం, 4-30 గంటలకు జి. ఎన్. బాలసుబ్రహ్మణ్యం-గాత్రం, ప్రఫెసరు వెంకటస్వామి నాయుడు - ఫిడేలు, కోదండరామయ్యరు మృదంగం.

ఫ్రాన్సులో ఆహారముల సప్లయి

పరిశోధకమండలి నియామకము

విచీ, డిశంబరు 30:—

ఫ్రాన్సులో ఆహారపదార్థముల సప్లయి చాలా జటిలమైన సమస్యగాఉంది. అందులకై ఆహారముల సప్లయిడిపార్టుమెంటులో ఇన్‌స్పెక్టరుజనరలు నియమింపబడెను. మంచి ఆహారకరమైనవి ధాతుపుష్టి గలవి అగు ఆహారములను పరిశోధించుటకు ఒక శాస్త్రపరిశోధకకమిటీ నియమింపబడెను.

అమెరికా రాయబారి ఫ్రాన్సుచేరుట

విచీ, డిశంబరు 30:—

ఫ్రాన్సులో విచీ గవర్నమెంటు వద్ద ఉండుటకై అమెరికా సం॥ రా॥ ప్రభుత్వము రాయబారిగా పంపిన ఆడ్మిరలు లీహీగారు అమెరికానుండి పోర్చుగల్లులోని లిస్బనురేవుకు అమెరికా వారలోనుండి దిగిరి.

నాయకుల సమావేశం: యం. యన్. రాయిగారి ప్రతిజ్ఞ

"కాంగ్రెసు వామములను క్రొత్త యెన్నికలలో ఓడింపగలము"

రాజ్యాంగ ప్రతిష్టంభన అంతమొందే విధానం

యుద్ధంలో ప్రభుత్వమునకు సహాయం

కలకత్తా, డిశంబరు 30.—

కలకత్తాలో యం. యన్. రాయిగారు ఆనేకక్షేత్రాంతాలలోని ప్రజాప్రముఖులను ఆహ్వానించి సమావేశపరచిరి. ఈ సమావేశముకు జమ్నాదాసు మెహతాగారు (యం. యల్. ఏ) సర్ హెన్రీ సిడ్నీగారు (యం. యల్. ఏ.) సర్ సుల్తాను అహమ్మదుగారు, మద్రాసు మాజీ, విద్యాశాఖ నడుమంతర మంత్రియగు పాలెట్‌గారు" దీపారు మాజీ ప్రధాని మహమ్మదు యూనసుగారు, మధ్యపరగణాలమాజీ ప్రధాని కున్. బి. ఖేరుగారు, బెంగాలు లెజిస్లేటివు కవున్సిలు ప్రెసిడెంటు సత్యేంద్రమిత్రగారు, అస్సాంరాష్ట్రి ఖజానామంత్రి రోహిణీ కుమార చౌధరిగారువచ్చిరి. సుమారు 50 మందికి పైగా నాయకులు విచ్చేసిరి.

ఈ సమావేశముయొక్క ఉద్దేశములను రాయిగారు క్రిందిరీతిగా వివరించిరి.

1. జాతీ ప్రాముఖ్యమును అణగద్రొక్కరాదు. అందుకై ఇండియాలోని సాధన సంపత్తిని సమకూర్చి పోరాడవలెను.

2 ప్రజా, పక్షనాయకులను వారిని మంత్రులుగా ప్రభుత్వమువారు నియమించునట్లు చేయవలెను.

3. అట్టిరీతిగా క్రొత్తవారిని రాష్ట్రీయ ప్రభుత్వాలలో ఏర్పాటుచేయుటకై దేశములోని వివిధపక్ష నాయకులు ఒక క్రొత్త పార్టీగా ఏర్పాటు చేయవలెను

(4) కాంగ్రెసు పార్లమెంటుసభ్యులు, శాసనసభలలో రాజీనామా నిచ్చి ప్రతిష్ఠ భంగకలుగజేసిరి. కనుక శాసనసభలు ఎన్నికలు తిరిగి జరుగునట్లు చేయవలెను.

(5) ఈ ఎన్నికలు జరిగేలోపుగా తాత్కాలిక మంత్రివర్గము ఏర్పాటు చేయవలెను.

(6) వైస్రాయి కార్యవర్గములో ప్రజాప్రతినిధులువారిని నియమించునట్లు తోడ్పడవలెను.

(7) ఈ దేశములో యుద్ధావసరమైన సహాయకార్యములకు ప్రజలు తోడ్పడునట్లుగా ప్రజాప్రతినిధులను నాయకులు పూనుకొనవలెను.

సభకు రాజాలనందుకు చింతిల్లుచు సర్ జే.పి. శ్రీవాస్తవగారు, నవాబు ఛాత్రాయిగారు, కిల్లికోట రాజాగారు, సర్ మహారాజా సింగుగారు, సర్ గణేశదత్తసింగుగారు సర్ యన్. యన్. టాల్కోరు గారలు శ్యామప్రసాదు ముఖర్జీగారు డా॥ ఆర్. పి. పరంజపెగారు తంతివార్తల నంపిరి.

యం. యన్. రాయిగారి యుపన్యాసం

జాతీతత్వం విజృంభిస్తే ఇండియాకు ప్రమాదకరము కనుక యీ యుద్ధంలో గవర్నమెంటుకు మనం సహాయం చెయ్యవలెను.

కాంగ్రెసుసభ్యులు సహాయం చెయ్యకుండా శాసనసభలోనుండి వెడలిపోయిరి. కాంగ్రెసు వారులకు దేశంలోనున్న పేరుప్రఖ్యాతులు పట్టి బూటకములు శాసనసభులకు తిరిగి క్రొత్తెన్నికలను జరిపిన యెడల కాంగ్రెసుపార్టీవారిని ఎదిరించి అవతలిగా మరొకపార్టీవారు ఎన్నుకోబడగలరనిసవాలు చేయుచున్నాను. అందుకొరకై క్రొత్త పార్టీని ఒక దానిని సమర్థముగా ఏర్పాటు చేసి ప్రజాప్రతినిధులను వారిని రాష్ట్రీయ ప్రభుత్వాలకు మంత్రులుగా తిరిగి నిలబెట్టుటకై యీ డెమొక్రాటిక్ పార్టీ పూనుకొని యున్నది. ఈపార్టీలో ప్రజానాయకులువారా రందరును చేరవలసియున్నారు.

మనము బ్రిటిష్‌వారికి సహాయము మనస్ఫూర్తిగా చేసినను చేయకపోయినను గవర్నమెంటుకు కావలసిన అర్థబలం అంగబలం సమకూరుచునే యున్నది కాని ప్రజాప్రతినిధులను వారు కూడా గవర్నమెంటుకు తోడ్పడునట్లు జయించుటకు భారతదేశములోని ప్రజలందరును ఏకీభవించి సమర్థముగా పోరాడి జయిస్తారు. (ఆ. ప్రె)

జాతీయైక్యతకు హిందీభాష ఒక సాధనము

ఆంధ్ర రాష్ట్ర హిందీ మహాసభ

శ్రీ మోటూరి సత్యనారాయణగారి అధ్యక్షత

(స్వకీయవిలేఖరి)

అనంతపురము, డిసెంబరు 30:— 12 వ ఆంధ్రరాష్ట్ర హిందీ మహాసభ నిన్న సాయంకాలము అనంతపురములో పీస్ మెమోరియల్. హాలునందు జరిగినది. దక్షిణభారత హిందీ ప్రచారసంఘ కార్యదర్శి శ్రీ మోటూరి సత్యనారాయణగారు అధ్యక్షతవహించిరి. దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు ప్రారంభోపన్యాసము గావించిరి. ప్రతినిధులును, భాషాభిమానులును సమావేశమునకు వచ్చియుండిరి. హిందీ భాషావిషయక సమావేశము ఈ ప్రాంతములలో ఇదియే ప్రప్రథమము.

కార్యక్రమ ప్రారంభమునకు పూర్వము కారంచేడు సమాజ బాలికలు దేశమాతాస్తవము గావించినపిదప శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్యగారు సమావేశ ప్రాముఖ్యతను గురించియు, కార్యక్రమమును గురించియు సంక్షిప్తముగా తెలియచేసి అధ్యక్షులకు, ప్రారంభకులకు, పుష్పగుచ్ఛములు సమర్పించిరి.

ఆహ్వానము

అనంతపురము జిల్లాబోర్డు అధ్యక్షులగు శ్రీ ఎ. రాయప్పగారు ఆహ్వానసంఘాధ్యక్షులుగ ప్రతినిధులకును, సభాసదులకును స్వాగత మర్పించుచు హిందీలో ఈ క్రిందివిధమున నవధ్యసించిరి.

"నాయకు లనేకులు కారాగార నిర్బంధమునకు గురియగుటచే అధికోత్సాహముతో జరుగవలసి యుండిన సభకు లోపము కల్గినది. సహకారోద్యమముగానీ, అసహకారోద్యమము గానీ, ఆంధ్రభాషా పోషకోద్యమము గానీ, హిందీ ప్రచారకోద్యమముగానీ ఇటువంటి జాతీయోద్యమము లన్నింటియందును శ్రద్ధాభక్తులతో పనిచేయువారు కొద్దిమంది మాత్రమే గలరు. కాబట్టి హిందీ ప్రచారము రాజకీయములతో సంబంధము లేకున్నను నిర్వాహకులు రెంటికిని సంబంధించినవా రగుటవల్లను, అందులో అనేకులు జైళ్ల కేగుటవల్లను ఉత్సాహలోపమునకు కారణమైనది. ముఖ్యముగా మాజిల్లా జాతీయులగు శ్రీ కల్లూరి సుబ్బారావుగారు బయట ఉండి యుండినచో ఏ లోపము లేక జయప్రదముగా సాగియుండెడిది. కాని కారాగారమునకే విద్యాభివృద్ధికి ఎక్కువ అవకాశము లుండుటచే అచ్చట గూడ అనేకులు హిందీ పఠించు చుందురు.

భిన్న భాషలవారు ఒకచో సమావేశమైనపుడు అన్యోన్య సంభాషణలకు ఒక సమానభాష అవసరము. ఇపుడు అది ఇంగ్లీషుగా ఏర్పడినది. కాని రాజకీయోద్యమములలో ఇంగ్లీషు రాని వారు అనేకు లుండుటచే వారికి చాల యిబ్బందిగా నున్నది. ఇంగ్లీషు నేర్చుకొనుట పరభాషయగుటవల్లను ధనభారమును చేతను కష్టసాధ్యము. హిందీ కేవలము సంస్కృత రూపాంతరమే కనుక వ్యాకరణాది విషయములలో సులభగ్రాహ్యమగుట వల్లను, సామాన్యముగా అందరికీ కొంతకు కొంత పరిచిత మగుటవల్లను నేర్చుట సులభము. వ్యవహార వ్యాపారవిషయములందు హిందీ చాలమందికి అలవాటు పడినది కాబట్టి లిపి మాత్రమే నేర్చవలసియుండును. వ్రాతభాషకు సాధనమే గనుక అందుకు ఎక్కువప్రాధాన్య మవసరమని నా అభిప్రాయము. కాని లిపికూడ నేర్చుట మంచిది. కనుక అనవసరముగా వెళ్లబుచ్చు కాలమును కొంత వినియోగించినచో ఈ భాషలో పాండిత్యమే సంపాదించవచ్చును. గనుక సభాసదులు ఈ విషయమై శ్రద్ధతీసుకొన గోరుచున్నాను.

సమావేశమునగల లోపముల మన్నించి కార్యక్రమమును జయప్రదముగా సాగింప గోరుచున్నాను అని తెలిపిరి.

దేశభక్తుని ప్రారంభోపన్యాసము

దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు సభాప్రారంభమును గావించుచు ప్రచార విషయమై విపులముగా తెలియజేసిరి.

దేశభాషలను పోషించిన విజయనగరరాజులు రాజ్యమేలినట్టియు, పెద్దనాది కవిపుంగవులు వెలసినట్టియు ఈ రాయలసీమలో హిందీభాషా ప్రచారసమావేశము జరుగుట ఎంతయు ఆనందదాయకము. తొలుదొల్త కాంగ్రెసు కార్యక్రమములందు ఆంగ్లవిద్యా ప్రవీణులే పాల్గొనుచు సామాన్యజనులకు అందులో పాల్గొను అవకాశం లేకుండెను. ప్రజాసామాన్యులలో జాతీయ ప్రబోధము కలుగనిచో జాతైక్యత గాని, స్వాతంత్ర్య సంపాదన గాని దున్నాస్థయని గ్రహించి మాన్య శ్రీ గాంధిగారు నాయకత్వము నధిష్ఠించిన తోడనే అధిక సంఖ్యాకులు మాటలాడుచున్న హిందీభాషను ప్రాముఖ్యమునకు తెచ్చి భాషాప్రచారమునకు పునాదివేసిరి. ఉత్తర హిందూస్థానములో, కొన్నిచోట్ల రూపాంతరములతో వాడుకలోనున్నను, హిందీభాష సర్వులకును పరిచితము గనుక దాక్షిణాత్యులలో ఎక్కువగా ప్రచారము చేయదలచి దక్షిణభారత హిందీ ప్రచారసంఘమును మద్రాసులో ఏర్పరచిరి. భాషావ్యాప్తికి అప్పటినుండి యు వివిధరీతుల ప్రయత్నము జరుగుచున్నది. ఆంధ్రదేశము అందులో మేల్బంతిగా నుండుటకు సాగినది. కొంతకాలమునకు కేవలము ఒక కేంద్రమునుండి ప్రచారము జరుగుటకంటే ప్రాంతీయ సంస్థల నేర్పరచుట మంచిదని తలచి ఆంధ్ర, తమిళ, కర్నాటక, కేరళసంఘములు జాతీయంటిని ఏర్పరచి పరీక్షలు మాత్రము కేంద్రసంఘమువారే నిర్వహించుచున్నారు. ఇప్పటికి ఒక లక్షమంది ఇరువదివేలమంది అందులో కృతార్థులైరి. ఈ ప్రచారభారమంతయు నేటి సభాధ్యక్షులు వహించి జయప్రదముగా నిర్వహించుచున్నారు. హిందీభాషా ప్రచారమును, ఈ ప్రాంతమునగూడ, విరివిగా సాగింపు నుద్దేశముతో జరుగుచున్న, ఈ సమావేశమును సంతోషముతో ప్రారంభించుచున్నాను అనిన్నివిడిచిరి.

అధ్యక్షభాషణము

దక్షిణ భారత హిందీ ప్రచారసంఘ కార్యదర్శి శ్రీ మోటూరి సత్యనారాయణగారు స్ఫూర్తిదాయకమగు వాణిలో జాతీయోద్యమమునకును, హిందీభాషకును గల సంబంధములను గురించియు, హిందీ భాషాప్రచార ఉద్దేశములు మొదలగువిషయములు సవిస్తరముగా తెలియపరచుచు, ఈ క్రిందివిధముగా నుడివిరి.

ఈ సభాధ్యక్షపదవి శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రిగారు వహించవలసియుండెను గాని కారణాంతరములచే వారు రానందున వారితరపున మిత్రుల కోరికపై ప్రతినిధిగా నిర్వహించుటకు అంగీకరించితిని.

హిందీవ్యాప్తి నిర్మాణకార్యక్రమములో నొకటి

రాజకీయ జాయకులందరూ కారాగారమునకు వెళ్లుచుండు యిట్టి భీమనిశట పరిస్థితులలో హిందీ ప్రచారమును, ప్రచారసంబంధ సమావేశములు అవసరమా, ఉచితమా అనుట చర్చింపదగినది. ఈ సమయమున ప్రతివారును సత్యాగ్రహములోదిగి పనిచేయుట గూడ ధర్మమను భావన కల్గును. బహుమంది పెద్దలు ఆయుద్యమములో మిళితమైయున్నపుడు చిన్నలు గూడ అదే సర్వోత్కృష్టమని భావించుట సర్వసాధారణము. కాని యుద్ధములలో తనలాన్నయోధులకు పరికరములాది సహాయసంపత్తి సమకూర్చుటకై ప్రతివారును ఎట్లు నిమగ్నులై యున్నారో అదేరీతిగా స్వాతంత్ర్యోద్యమములో పనిచేయువారికి మనము సహాయసంపత్తి సమకూర్చుట మనవిధియైయున్నది. ఈ ఉద్యమము ఇతర దేశముల వాటికంటె భిన్నమైనది. ప్రజాశక్తులను విజృంభింపచేసుకొని ఉత్సాహమును పెంపొందించుట ఇందలితత్వము. అందుకొరకే గాంధిగారు నిర్మాణ కార్యక్రమమును నమ్మినవారే సత్యాగ్రహమున కర్హులని నిర్వచించిరి. ఆ నిర్మాణ కార్యక్రమములో హిందీభాషా వ్యాప్తికూడ ఒకటియైయున్నది. కాబట్టి దీన్ని నిర్వహించినచో దేశీయోద్యమములకు విద్రోహి పెంపగినవార మగుదుము.

దేశీయైక్యసాధనము

నిర్మాణ కార్యక్రమమునకు హిందీ ప్రచారమునకు సంబంధమేమియను ప్రశ్న ఉదయించును. జాతీయైక్యత దేశాభిమానము కల్గించుట నిర్మాణ కార్యక్రమ ఉద్దేశము. ఐక్యత, సహకారము లేనిచో స్వాతంత్ర్యం అసాధ్యము. ఐక్యత కల్గించుటకు భాష ఒకసాధనము.

మనదేశములో ముఖ్యమైనవి 13 భాషలు. అందులో దక్షిణదేశములో మాట్లాడు నాలుగు భాషల ప్రజలును 7 కోట్లమంది, బెంగాలీ, అస్సాం, ఒరియా, మాట్లాడుపూర్వభాగప్రజలు 6 కోట్లు, గుజరాతీ, సింధు, మహారాష్ట్రీయు మాట్లాడు పశ్చిమభాగమున 4 కోట్లు జనులు గలరు. మిగిలిన మధ్యప్రాంతము ఉత్తర దేశములందు 22 కోట్ల ప్రజలకు హిందీభాష వ్యాపించియున్నది. పంజాబీకూడా హిందీభాషా అనురూపమే. భాషాభేదములవల్ల కొన్ని కొన్ని ప్రాంతములు మనకు క్రొత్తగా అనుపడుచున్నవి. కాబట్టి ఏకభాషయైనచో అన్యోన్య సహకారము పెంపొంది జాతీయతకు, జాతీయైక్యతకు, దేశాభిమానమునకును సాధకము కాగలదు. విజ్ఞానము సంస్కారము వృద్ధికాగలదు. అన్నిప్రాంతములకును వ్యవహారింపగల సమానభాష యొకటి లేనిచో ఐరోపాలోవలె భాషాప్రయుక్త రాష్ట్రములు స్వేచ్ఛాస్వాతంత్ర్యము లభిలషించుచు ఐక్యతాపేక్షత్యాగ కారణములు కాగలవు. అట్టి పరిస్థితి సంభవింపకుండ ప్రయత్నపడవలెను. మొదట మాతృభాషాభిమానము పెంపొందించుకొన్నచో తర్వాత దేశీయభాషపై ఆదరప్రేమలు గలుగుట కుపకరించును. అప్పుడు ప్రాంతీయబంధనములు త్రెంచుకొని దేశము నాది అను భావము రగుల్కొనగలదు.

ఐక్యతా ప్రయత్నములు

భిన్న ప్రాంతముల కనన్యోన్య సంబంధము కల్గించుటకు మనదేశములో పూర్వకాలమునుండి యు ప్రయత్నములు జరిగినవి వారు నాటిన ఐక్యతా భావములను బలపరచి పెంపొందించుటచే లాభకారిగాగలరు. ఒకేవిధ ధర్మాన్ని విజ్ఞానాన్ని, సంస్కారాన్ని వ్యాపింపచేయుటకై వేదకాలమునుండి బౌద్ధులు, మహమ్మదీయులు, ఇంగ్లీషులుకూడ ప్రయత్నించిరి. ఈ ప్రచారమునకు ఎక్కువగా సంస్కృతభాష ఆసాకారమిచ్చినది. తర్వాత మతప్రచారము, జ్ఞానప్రచారమును శంకర వల్లభాది ఆచార్యులు ఆప్పటి యుగ పరిస్థితి ననుసరించి సాగించిరి. ఇప్పుడు ఇంగ్లీషు నేర్చనివారివలెనే ఆ కాలములో ఆయా భాష నేర్చనివారిని పరిహసించిరి. ఈ ప్రచార ఫలితముగ సంస్కృతము, అరబ్బీ, పారసీ, భాషా పదములు ఎక్కువ తక్కువలుగా దేశీయభాషలలో మిళితమై దేశీయ భాషకు ప్రోత్సాహము కలిగెను. కాని పాశ్చాత్యపాలనా ప్రారంభముతో దేశీయ భాషలకు ప్రాధాన్యము తగ్గినది. ఆంగ్లేయభాష రాజభాషగ వ్యవహరింపబడుటచే మాతృభాషలపై ఏవగింపుగల్గినది. బుద్ధిమంతులును ఉచ్చ తరగతులవారును ఆ భావ నిష్ఠనిచుటచే ప్రజా సామాన్యమున కవకాశము లేకపోయెను. అందువల్ల రాజవర్గములకును, ప్రజలకును సంబంధము లేకపోయినది.

జాతీయోద్యమములవల్లనో మరే కారణములతోనో ప్రజలలో స్వతశ్శక్తి వికాసములు ప్రజ్వరిల్లుచున్నవి. వాటిని దేశ హితమునకు ఉపయోగించుకొనుటకు ప్రజా భాష అవసరము. అట్టి భాష హిందీ తప్ప వేరులేదు. ఎందుకనగా హిందీకిని సంస్కృతమునకును అవినాభావ సంబంధము కలదు. ఇతర ప్రాంతీయ భాషలకు కూడ చాలమటుకు సంస్కృత జన్యములే. లేక సంస్కృత పదములు విరివిగా కలవి. ఆ వాదినుండియు మనవిజ్ఞానము ఆ భాషలో నిమిడియున్నది. ఈ సంబంధమేగాక బౌద్ధ, మహమ్మదీయ విజ్ఞానములు కూడ హిందీలో ఇమిడియున్నవి. కనుక వాటినన్నిటిని పురస్కరించుకొని జాతీయ సౌధము నిర్మింప వీలు గలదును.

హిందీ - హిందూస్థానీ

కొంతకాలముగా, కాంగ్రెసు ప్రభుత్వము వహించినప్పటినుండియు, హిందూస్థానీ అను పదము వ్యావకమునకు వచ్చినది. హిందీ-హిందూస్థానీ పదములలో ఏది యుక్తము యేది కాదను వివాదము సమంజసము గాదు. సంస్కృతపదములు అధికముగా నున్నచో హిందీ అనియు, పార్శీ అరబ్బీ పదములు ఎక్కువగా నున్నచో హిందూస్థానీ అనియు పిలుచుచున్నారే గాని మరే భేదమును కాన్పించదు ఇతర పదములు చేరిన హిందూస్థానీని అంగీకరించుట జాతిసత్వసూచక మగునని యు కాన మన విజ్ఞానమునకు ఆయువుపట్టయిన సంస్కృతపదములుగల హిందీయే వాడవలెనని కాశీ,పూనా పండితు లనేకులు అభిప్రాయపడుచున్నారు. కాని ఈ సంకుచిత దృష్టిని విశాలదృష్టి కనుబరచుట ఉచితమని తోచుచున్నది. ఎందుకనగా ఆనుదినజీవితములోని వాడుకపదములు అనేకములు చేరియుండుటచే వాటిని ఇప్పుడు తొలగించుటచే సంకటపరిస్థితి ఏర్పడగలదు. అదియునుగాక పదజాలమును హెచ్చుచేసుకొని భాషా విస్తరణకు దోహదమొసగుట ఉదార జాతీయచిహ్నము. కాబట్టి ఈ సంకుచితాభిప్రాయములకు చోటివ్వకూడదు.

ఈహిందీ ఉద్యమమునకు భాషాప్రచారమే ముఖ్యాశయము కాదు. దీనికితోడు జాతీయ ప్రచారముకూడ అవసరము. దానికి హిందీ ఒక పరికరము, శక్తివంతమగు సాధన.

ఈప్రచారము ఈప్రాంతములో తక్కువగా నున్నది. కావనిరిగా సాగవలసియున్నది. కాబట్టి ప్రాంతీయప్రచారకులను తయారు చేయగల హిందీ విద్యాలయ మొకటి స్థాపించుటకు అంధ్ర రాష్ట్ర సంఘమువారు ప్రయత్నించవలెను. దక్షిణభారత ప్రచారక సంఘమువారిందుకు తోడ్పడగలరు. అప్పుడే ప్రచారము ఉత్కృష్ట పద్ధతులలో సాగగలదు. నాకీ అవకాశమిచ్చినందుకు మనః పూర్వక వందనములని ముగించిరి

తర్వాత స్థానికప్రచారకులగు శ్రీ చంద్రుభట్ల అప్పన్నశాస్త్రిగారు గత సంవత్సరములో జరిగిన ప్రచార ఫలితములను వివరించిరి. ఫిబ్రవరి, ఆగష్టు, నవంబరు నెలలలో జరిగిన పరీక్షలలో 140 మంది కృతార్థులైరనియు అందులో ప్రప్రథముగా ఉన్నతి పరీక్షా కేంద్రముగూడ ఏర్పడబడినదనియు అందులో విశారదకు వెల్లిన నలుగురిలో ముగ్గురు ఉత్తీర్ణులైరని తెల్పుటకు ముదావహముగనున్నదని తెలిపిరి. మహాసభా సమావేశము అంతటితో ఆపివేసి తీర్మానములు మరునాటికి నిలిపివేసిరి.

అఖిలభారత రాజకీయ, ఆర్థిక సభ

మైసూరుసమావేశ సమాప్తి

వచ్చేసంవత్సరం బొంబాయిలో డా॥ వంగల శివరాం అధ్యక్షత

మైసూరు, డిసెంబరు 30:— ఇక్కడ మూడురోజులనుంచి జరుగుతున్న అఖిలభారత రాజకీయ, ఆర్థికసభసమాప్తిఅయినది. వచ్చే సంవత్సరం యీసభను బొంబాయిలో లక్నో విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా॥ వంగల శివరాంగారి అధ్యక్షతను జరుప తీర్మానించిరి.

ప్రొఫెసర్ టి సాగారు ఒక విందుసందర్భంలో మాట్లాడుతూ మ్యూనిసిపలుకౌన్సిళ్లలోను, స్థానికసంస్థలలోను భిన్నభిన్నపక్షము లుండుట మంచిదనిన్ని, వాటివల్ల మంచి ప్రయోజనమున్నదనిన్నీ తమ అభిప్రాయంగా చెప్పిరి.

(ఆ. ప్రె.)

ఆంధ్ర క్రైస్తవుల సభ

నంద్యాలలో జనవరి 4, 5 తేదీలందు జరుగును. డా॥ వి. కె. జాను, బారట్లా, ఎం. ఎల్. సి. గారు అధ్యక్షత వహింతురు.

మితవాదుల మహాసభ

(8-వ పేజీ తరువాయి)

ఆటంకంకాదో, బ్రిటిషు ప్రభుత్వాన్ని యెలా బాధించదో, కొంతవరకు ఫాసిజం, నాజీజంను ఎలా ప్రోత్సహించదో నాకుబోధపడడంలేదు, అని డా॥ పరాంజిపైగారన్నారు.

శాసనోల్లంఘనము లేదా, సాత్వికనిరోధమును ఒక ఆదర్శంగా దేశానికి కాంగ్రెసు బోధించడం మంచిదికాదు; అసందర్భమైనది, ప్రజాక్షేమానికి విరుద్ధమని పరాంజిపైగారన్నారు

సత్యాగ్రహులను ప్రభుత్వం చూచేవిధమును కూడ డా॥ పరాంజిపైగారు విమర్శిస్తూ, వారిని ఏ విధంగానూ కఠినంగా చూడగూడదన్నారు. సత్యాగ్రహులను ప్రభుత్వం అనవసరంగా కఠినంగా చూడకుండుటట్లు మితవాదులు చేయాలని డా॥ పరాంజిపైగారు ఉపన్యాసం ముగించారు

తీర్మానాన్ని ఆమోదిస్తూ, సత్యాగ్రహులు జన్మతః నేరస్థులంగారు, వారిని ఇప్పటికంటె మర్యాదగా చూడాలని రాయబహదూరు యస్. యల్. డేగారన్నారు.

తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

దేశరక్షణగురించిన తీర్మానం

దేశరక్షణగురించి ఈక్రింది తీర్మానాన్ని డా॥ హృదయనాథ కుంజ్రూగారు ప్రతిపాదించారు:—

"ప్రభుత్వంయొక్క దేశరక్షణ విధానం పూర్తిగా మార్చాలని జాతీయ మితవాద మహాసభ ఎప్పుడూ అడుగుచున్నదే. ఇండియాభద్రతకు తగిన సన్నాహాలు జేయడానికి (1) ప్రజలకు నమ్మకం కలిగిన భారతీయసభ్యులకి దేశరక్షణశాఖ అప్పగించబడవలెను; (2) ఇండియా రక్షణ సైన్యములు సంపూర్ణజాతీయపద్ధతిని యేర్పాటు చేయవలెను. అని ఈయుద్ధం జరుపుపరిచిందని అభిప్రాయపడుచున్నది. యుద్ధసామగ్రిఉత్పత్తిచేయుటలో కొంతపురోగమనం జరిగిందనిగుర్తించుచూ, ఇతర విషయములలో విధానంపట్లపూర్తిగాఅసంతృప్తి పొందియున్నది. (అ) సైన్య, నౌకా, విమాన దళములను భారతీయమయ మొనర్చు విధానం తక్షణమే అనుసరించవలెను. (ఆ) యోధ అయోధజాతుల విభేదంలేక, అన్నివర్గములనుండి సయిన్యమునకు చేర్చుకొనవలెను. అని ముఖ్యంగా కోరుచున్నది."

తీర్మానాన్ని అంగీకరించవలసిందని సభవారిని కోరుతూ, జాతీయభద్రతా సమస్యలనుగురించి తక్షణమే శ్రద్ధతీసుకొనుట అవసరమని కుంజ్రూగారన్నారు. ఇండియా ఇంగ్లాండుమీద రక్షణకు ఆధారపడితే ప్రమాదమని ప్రస్తుత యుద్ధం నిరూపించింది మధ్య ప్రాచ్యరంగంలో ఇండియా చాలా ముఖ్యమైనది. ప్రాతస్థితులు మారాయి విధానం మారాలి. దేశరక్షణ ఏర్పాటులను భారతీయమయస్తగక మొనర్చవలెనన్నారు. ఇండియాను స్వరక్షణ సమర్థ మొనర్చుట ఇంగ్లాండుకు కూడ లాభకరమన్నారు. బి. బి. రాయి, వి. వి. వెంకట్రామన్, బి. యన్. రాయి చౌదరిగార్లు తీర్మానాన్ని బలపరిచిన మీదట, అది ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

పారిశ్రామికాభివృద్ధి

యుద్ధము, పారిశ్రామికాభివృద్ధి గురించి డా॥ పి. నియోగిగారు ఈ క్రింది తీర్మానాన్ని ప్రతిపాదించారు.

పరఫరాశాఖను ఇటీవల పునర్మించిన ప్పుడు పెద్ద ఉద్యోగాలలో భారతీయులు లేకుండజేసినందుకు ఈ జాతీయ మితవాద మహాసభ గట్టిగా అధిక్షేపిస్తున్నది. భారతీయుల నమ్మకం పొందడానికిగాను దాన్ని భారతీయమయ మొనర్చవలెనని కోరుచున్నది.

"ప్రస్తుత పరిస్థితులను అవకాశం తీసుకొని దేశ పరిశ్రమలను అభివృద్ధి పరచుట ముఖ్యమని ఇండియా రాష్ట్రీయ ప్రభుత్వములకు ఈ ఫెడరేషను గట్టిగా చెప్పుచున్నది. ఇందుకుగాను ప్రభుత్వ ఆర్థికవిధానంగా తగినట్లు మార్చవలెను. ప్రధాన రసాయనిక, మెండలగుపరిశ్రమలనుస్థాపించుటకు, విస్తరించుటకు ప్రత్యేక కృషి చేయాలి. క్రొత్త పరిశ్రమలు భారతీయుల అధికారం,పరిపాలనలో ఉండాలి.

"చిన్నరకం పరిశ్రమలు స్థాపించుటలో ప్రత్యేక శ్రద్ధతీసుకొనవలెను. నౌకాని ర్మాణ, విమాన, మోటారు ఉత్పత్తి పరిశ్రమలను ఈదేశంలో అభివృద్ధి చేయడానికి అన్ని చర్యలు తీసుకొనవలసిందని ఈఫెడరేషను కోరుచున్నది.

"ఇండియాసరుకుకు క్రొత్తమార్కెట్లు కనిపెట్టుటకుగాను ఎక్కువమంది ట్రేడు కమిషనర్లను నియమించుటకు ఇండియా ప్రభుత్వం నిర్ణయించుట మెచ్చుకొంటూ, యుద్ధంవల్ల దెబ్బతగిలిన వస్తువులకు క్రొత్తమార్గాలు అన్వేషించుటకు తీవ్రప్రయత్నములుచేయాలన్నారు.

ప్రొ॥ యం. డి ఆల్టేకరు శాంతిబాధరాయి, యస్. పి. జాను, బి జే. ప్రాపుగార్లు తీర్మానాన్ని బలపరిచారు. సభవారు తీర్మానాన్ని అంగీకరించారు.

దేశాంతర భారతీయులు

దేశాంతర భారతీయులను గురించి అధ్యక్షుడు ప్రతిపాదించిన ఈ క్రింది తీర్మానం చర్చలేకుండా ఆమోదింపబడింది.—

"దేశాంతరి భారతీయులకు జరిగే అన్యాయాలనుగురించి ఈ ఫెడరేషను చేసిన తీర్మానాలను మళ్లీ ధృవపరుస్తూ, వారి నిష్టూరాలను తొలగించడానికి ప్రయత్నాలను ఏమాత్రం సడలించకూడదని ప్రభుత్వానికి తెలుపుచున్నది

పౌరశిక్షణ

మహిళామహాసభ తీర్మానములు

సాంఘిక శాసనములు

శెంగుసూరు, డిసెంబరు 30:— ఇక్కడ మూడురోజులనుంచి జరుగుచున్న 15 వ ఆ. భా. మహిళా మహాసభ యీసాయంత్రంతో పూర్తిఅయినది. పౌరశిక్షణను గురించినవివేదిక సంగీకరించి, పౌరధర్మ పరిజ్ఞానము యొక్క ప్రాముఖ్యాన్ని యీ నివేదిక వివరిస్తూ పౌరధర్మశాస్త్ర ప్రాథమిక సూత్రాలను పిల్లలకు నేర్పవలెననిన్నీ, అందువల్ల పిల్లలు స్వార్థసంతో మభాజనస్వత్వాలను విడిచిపెట్టి కుటంబజీవితమునందు సుఖముగ నుండగలరనిన్నీ ఆ నివేదికలో సూచించిరి. విశ్వవిద్యాలయాలు డిగ్రీపరీక్షలకు పౌరధర్మ శాస్త్రాన్ని విచ్ఛికపత్రీయ విషయంగా చేయవలెననిన్నీ, యీ శాస్త్రమును, దీనితో సంబంధంగల యితర శాస్త్రములతో భాగంగా చేయవలెననిన్నీ యీ నివేదికలో సూచించిరి.

అధ్యక్షుని ఉపసంహార వాక్యాలు

శ్రీమతి రామేశ్వరీనెహ్రూ సభను ముగింపు చేస్తూ ప్రతినిధులంతా సేవాధర్మభావాన్ని అభివృద్ధి చేసుకోవాలని విజ్ఞప్తిచేసిరి. ప్రతినిధులందరును తాము నివసించే ప్రదేశాలలో యీ సభలో చేసిన తీర్మానాలను ఆచరణలో పెట్టటం విధిగాయెంచి పనిచేయవలెననిన్నీ విజ్ఞప్తి చేసిరి

ఉపాధ్యక్షుల ఎన్నిక

వచ్చే సంవత్సరానికి, మీర్జా ఇస్మేలు పతి, రామారావు పతి, శ్రీమతి విజయలక్ష్మి, పండిట్, యస్. సి. ముఖర్జీ పతి, అమ్ముస్వామినాథన్ పతి, శారదాబెన్ మెహతా పతిగారలు ఆర్గురు ఉపాధ్యక్షులుగా నెన్నుకోబడిరి.

భారతీయుల క్షేమం కాపాడడానికి అవసరమైన చర్యలను ప్రభుత్వం గట్టిగా తీసుకొనుచున్నందుకు హర్షిస్తున్నది.

"దక్షిణాఫ్రికాలోని ఏజెంటుకు హైకమిషనరు హోదా యిచ్చినందుకు హర్షిస్తూ, ఇతర అధికారులలో కూడా అలాంటి హైకమిషనర్లను నియమింపగోరుచున్నది. ఆ ఉద్యోగాలకు అధికారులను నియమించకూడదు, ప్రజాజీవితంలో పాల్గొనే భారతీయులనే నియమించాలని కోరుచున్నది."

సంస్థానములలో సంస్కరణలు

భారతీయ సంస్థానాలలో సంస్కరణల గురించిన ఈ క్రింది తీర్మానాన్ని అధ్యక్షుడు ప్రతిపాదించగా, సభ ఆమోదించింది:—

"పౌర, రాజకీయ స్వాతంత్ర్యములను సహజంగా న్యాయంగా భారతీయ సంస్థానప్రజలు కోరుచున్నవాటిపట్ల జాతీయ మితవాద మహాసభ సానుభూతి ప్రకటించుచున్నది. ప్రజలకు ఆస్తి, అసామీభద్రత, వాక్స్వాతంత్ర్యము, పత్రికాస్వాతంత్ర్యము, సంఘస్వాతంత్ర్యము, బాధ్యతాయుత ప్రభుత్వము నకు నాందీగా ప్రతినిధి ప్రభుత్వము ఇవ్వవలసిందని సంస్థానాధీశులని ఈ ఫెడరేషను కోరుచున్నది."

జనాభా లెక్కలు

జనాభాలెక్కలనుగురించి మన్మథనాథ సేనుగారు ప్రతిపాదించిన ఈ క్రింది తీర్మానాన్ని ఫెడరేషను ఆమోదించింది:—

"లెక్కలు తీసేవారు సరిగా ప్రానేటట్లు ప్రజలు సహాయపడాలనిన్నీ దొంగ జాబితాలు ఎక్కువ లెక్కలు లేకుండునట్లు అధికారులతో సహకరించాలనిన్నీ ఈ ఫెడరేషను కోరుచున్నది.

"వివిధ సంఘములనుండి ఎన్నుకొనబడిన ఎన్యూమరేటర్లు కలిసి లెక్కలు తీసేటట్లు ఏర్పాటుచేసి, పరిపూర్ణ లెక్కలు ఏర్పడేటట్లు ప్రభుత్వం చూడాలి. తర్వాత పరీక్ష లెక్కద్వారా కడపటి లెక్కలను పరిజూడాలి.

"జనాభా కార్యములలో నేరములకు ప్రాసిక్యూషనుగురించి సెన్ససుచట్టం సవరించాలి ప్రాసిక్యూషన్ చేయదలచినవారికి తనిఖీచేయుటకు అవకాశమివ్వాలి.

"మాయాలు హిందువు లని చెప్పుకొనేవారిని సెన్ససుఅధికారులు జీవాత్మవాదులుగా వ్రాయడం గమనించవలసి యున్నది

"కులమును తెలుపుటలో హిందువులకు మహమ్మదీయులకు భేదంచూపించడం తప్పు, దుష్టఫలితములు గలుగజేయునని ఫెడరేషను భావిస్తున్నది"

ఫెడరేషను నియమావళిగురించిన తీర్మానము ఒకటిచేయబడింది. వచ్చే సమావేశస్థలమును కాన్పూరు త్వరలో నిర్ణయించును. సభవారిని, అధ్యక్షుని ప్రశంసిస్తు జే యన్. భానుగారు వందనము లర్పించారు.

అధ్యక్షునివ్వస్తివాక్యలు

అందుకు జవాబిస్తూ, ప్రతినిధులు తమకు చేసిన సహాయాన్ని అధ్యక్షుడు చందావర్కరుగారు ప్రశంసించారు. అమితవాదులు అల్పసంఖ్యాకులేయయినా, వారిది సిద్ధాంతాలు గలపక్షం, ఏకాలానికి ఆ గొడుగుపట్టేది కాదు. కేవలం గెలుపునకే గాక, ఆటకొరకే తాము ప్రజాహిత జీవితంలో ఆటగాళ్లవలె వర్తించుచుండిరి.

కాంగ్రెసుమంత్రులు ఎన్నిపొరపాట్లుచేసినా, వారు ప్రజాప్రతినిధులు గాబట్టి, అవినంగానే పనిచేసారు గాబట్టి, ఆ మంత్రివర్గాలను ప్రజలు సంతోషించారు. "వారు మా స్వంతిమంత్రులనే మేము ఎప్పుడూ భావించేవాండు", అని వారన్నారు. ప్రజలకు సేవజేయగలవారే మార్గము చూపగలవారని అన్నారు.

సాంఘిక శాసనములు

ఈసభ మధ్యాహ్నం [illegible] ప్తికాక ముందు ఉదయం సమావేశమై [illegible]డు అస్పృశ్యతమీద, వివాహము తద్విచ్ఛేదనము విచారించటానికి నియమింపబడ్డ ఉపసంఘాల నివేదికల నంగీకరించారు. డా॥ దేశముఖ్‌గారి బిల్లులు రెండు వివాహవిచ్ఛేదానికి, అస్పృశ్యతా నివారణకి సంబంధించినవి లోపాలతో గూడి ఉన్నవని న్యాయశాస్త్రజ్ఞులైన భర్తనుండి వేరవటానికి, విడాకులకు వేరేవేరే రెండు బిల్లులుండటం మంచిదని యీ సభవారు రభిప్రాయపడ్డారు ఇకను పిల్లలను దగ్గరుంచుకొని పోషించే విషయంలో సాధారణంగా తల్లిహక్కును పాటిస్తూ కోర్టువారే తమ విచక్షణ ప్రకారం నిర్ణయించవచ్చన్నారు అస్పృశ్యతా నివారణవిషయంలో యీ మహిళాసభ ప్రతినిధులు సభ్యులుంతాగూడా యీ మచ్చను తొలగించటానికి ప్రయత్నించటం ధర్మంగాయెంచి పనిచేయాలని తీర్మానించారు.

(ఆ. ప్రె.)

సాంఘికసఖ్యత ప్రాథమికవిద్య తీర్మానము

శెంగుసూరు, డిశంబరు 29:— నిరక్షరాస్యతను తొలగించి బాలబాలికలందరికి ప్రాథమికవిద్య ఉచితంగా నేర్పి సాంఘిక సంఖ్యత పెంపొందించవలెనని ఆ. భా. స్త్రీ మహాసభయందు తీర్మానించబడెను.

నిన్నను ఉపసంఘంవారు దాఖలుచేసిన సాంఘిక సఖ్యతనుగూర్చిన నివేదికను సభవారు ఆమోదించిరి. ఆనివేదికయందు సాంఘిక వైషమ్యములు పెరుగుచున్నందుకు విచారం తెల్పుచు స్త్రీలు ఐకమత్యం పెంపొందించుటకు తోడ్పడవలెననియు, యీపనివారి సహజకృత్యమనియు సాంఘిక విద్యాసంస్థలకు ప్రభుత్వవారు మునిసిపాలిటీలు గ్రాంటులివ్వకూడదనియు, పత్రికలు సాంఘికపక్షపాతి ప్రచారం చేయరాదనియు తెలుపబడెను.

మాంటిసరై విద్యావిధానం యింకను ఎక్కువగవ్యాపింప చేయవలెను శ్రీమతి కజిన్సుగారి తీర్మానం అంగీకరించబడెను.

శ్రీమతి ఊర్మిళా మెహతాగారు వచ్చేయేడు కార్యదర్శిగను, శ్రీమతి బిల్లి మోరియాగారు కోశాధికారిగను ఎన్నుకొనబడిరి.

నరమునిసిపాలిటీవారు సభాధ్యక్షురాలికి ప్రతినిధులందరికి సన్మాన మొసంగిరి.

యుద్ధము జీవితభీమా

ఈ యుద్ధసమయములో ప్రజలకు భీమాయందనమ్మకము కల్గినది. కాని స్వయముగా వాటి స్థితి తెలుసుకొన్నగాని బాగుగా విశదమగాదు.

యూర

లయ ... ప మార్కెట్టు

(హా ... స్పెషల్ కేబిల్)

లండను, డిసెంబరు 30 —

ఇవ్వాళ వ్యాపారం అంతి విస్తారంగా జరగ లేదు. అడపా తడపా కొన్ని కొనుగోళ్లు మాత్రం జరిగాయి. అయినా, ప్రభుత్వంవారు, క్రొత్త 2½ వడ్డీ యుద్ధపు ఋణపత్రాలకు, 3 వడ్డీ నేషనల్ బాండులకు ప్రకటించినమరతు లవలన, ప్రభుత్వంవారు, చవుకవడ్డీరేటు పద్ధతినే ఇకమీదగూడ అమలు జరుపదారని వ్యాపారస్థులకు స్పష్టమైనది. దానివలన, రూజవెల్టు అధ్యక్షుడు బ్రిటనకు సహాయం విషయమై కావించి నత్రసంగమములవలన, ప్రభుత్వపత్రాలధర కిలవు గానేవుంది. ప్రభుత్వపత్రాలధర నేడు అంతినిక రంగాలేదుగాని, పారిశ్రామిక షాటాలధరలు మాత్రం కొంచెం హెచ్చినవి.

మద్రాసు లోహపు మార్కెటు

(స్వకీయవిలేఖరి)

మద్రాసు, డిసెంబరు 31.—

సుబ్బలీగెలు:—80/85 పౌనులచుట్ట రూ 19-8-0

అంకుమలూరు లేకులు:—డోరియా లేకులు 6 9, 10, × 24 గేజి హండ్రెడు వెయిటు, రూ 1[illegible]-0-0

పాడాలేకులు:—26 గేజి హండ్రెడ్ వెయిటు రూ 19 0-0

,, 24 గేజి రూ 17-0-0

మెటల్ షీట్సు గుండ్రనివి చదరమైనవి

(హండ్రెడ్ వెయిట్)

... యస్. గుండ్రనివి	3/16	24-0-0
డిటో	1/4	18-0-0
డిటో	5/16	17-0-0
డిటో	3/8	16 8-0
డిటో	½ నుండి ½	16-0-0
డిటో	1 నుండి 1½	13 0 0

యం. యస్. చదరమైనవి:—

(హండ్రెడు వెయిట్)

డిటో	3/16	20-0-0
డిటో	½	16-8-0
డిటో	5/16	15-0-0
డిటో	3/8	14-0-0
డిటో	½ నుండి 1½	13-8-0

కడ్డీలు (హండ్రెడు వెయిట్)

బలకకడ్డీలు	¾ × ¾	1[illegible]
డిటో	1 × 3/16	13-0-0
డిటో	1/4 నుండి ¾ × 1 నుండి 3	11-8-0
స్క్వేడిమ్‌కడ్డీలు	1 × ½ నుండి 4 × ½	39-0-0
ఆక్సిల్ కడ్డీలు	1½ నుండి 2	15-0-0

(ఉక్కు లేకులు బారంవెల)

కట్ట 1 కి 2 లేకులు	బా. 1-కి	59-0-0
డిటో 3 లేకులు		66-0-0
డిటో 4,5 లేకులు		66-0-0
డిటో ,,		
డిటో 6 లేకులు		74-0-0
డిటో 7, 8 లేకులు		76-0-0
డిటో 9, 10 లేకులు		80-0-0
డిటో 11 నుండి 12 లేకులు		83-0-0
డిటో 13 లేకులు		85-0-0

వేరుసెనగలు

చెన్నపురి, డిసంబరు 31:—

(581 పౌనుల బారు 1 కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

బెస్టిక పప్పు ఆఫీసురకం		20-4-0
ప్లానిక రకం	రూ	19-12-0

గ్రామఫోనుగోలు

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు కలది 1-కి) పాండిచ్చేరి అందు కడలూరు కడప, పొద్దుటూరు రెడి 43-0-0 43-8-0

చెక్కురకం 43-8-0 47 0-0

టెంకాయనూనె కాండి కొచ్చిరకము 500 పౌనులు కలది వెల

కొలంబో 61-0-0

అనుదినం (వెల్ డిలివరి) ఎక్సు వెలరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు కలది 77-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, డిసెంబరు 31

ఉయ్యూరు చక్కెర కర్మాగారము స్టాకులేదు

మనిలా బస్తా 1-కి 27-8 9

ప్యారీ 27-2-9

కాన్పూరు స్టాకులేదు

మదరాసు వెండి బంగారు ధరలు

చెన్నపురి. డిసెంబరు 31

పవరను 1-కి (టోపుధర)	28-7 6
పవరను 1-కి (చిల్లరధర)	28-7 6
మింటులబార్ గోల్డుతులము 1-కి రెడి	41 13 3
,, (వా)	41 15 0
గోల్డుమూసా తులము 1-కి	41 5 3
సీసపుండి తులము 100-కి రెడి	63 0 0
పండి ,, (వా)	62 2 0
పండితులము 1-కి	0-10 3

వ్యాయామక్రీడలు

కేశర్ శింగు మెమోరియల్ ఆల్ ఇండియా టూర్నమెంటు

కర్నూలు, డిశెంబరు 8.—

పైటూర్నమెంటు సంబంధములో జరిగిన పందెములు యాంత్రిక తెలుపబడినది

హాకీ -

పి. డి. కాలేజి (అంతర్భాగము) కర్నూలు జట్టు (బి) ని ఆట ఒక గోల్సుతో ఓడించిరి.

ఫార్టు ఆర్. యల్స్ వారు రమణా బాది లటిక్ క్లబ్‌వారు నాలుగు ఒక గోల్సుతో ఓడించిరి.

గైడింగుస్టార్, (కర్నూలు) పు పోర్టు ఆర్. యల్స్. (సి) పు జరిగిన హాకీలో పెరి ఒకగోలు చేసినందున యేలాటి నిర్ణయానికు రాక మరి యొకతేదికి వాయిదా వేయబడెను.

ఫుట్‌బాల్

ఇలెవ్వెన్ హంటర్సు (కర్నూలు) జిల్లాబోర్డు జట్టును మూడుగోల్సులతో ఓడించిరి.

సర్పెంట్సు క్లబ్ (బళ్లారి) కేపరి యునైటెడ్ క్లబ్బును ఏడు గోల్సులతో ఓడించిరి

* * *

ఆంధ్ర ఛాంపియను షిప్ టెన్నిస్ పోటీ పందెములు

గుంటూరు, డిశంబరు 28. —

ఆంధ్ర ఛాంపియన్ షిప్ టెన్నిస్ పందెములలో ఈ క్రిందివారు గెలుపొందిరి-

(1) టి ఏ రామారావు, వి నరసింహారావు వోడించెను-

6 4 6: 4

(2) యం జానకిరామయ్య, యం యస్ అప్పారావును వోడించెను-

6-2, 6-2.

3. ఆర్. ఆంజనేయులు బి. జాగిభూషణమును వోడించెను.

4 6: 9 7: 5 4 (అంతటఆగిపోయెను)

4 టి. కె. రామనాథం ఏ-మాధవరావును వోడించెను-

6 1: 6 2

డబుల్సు

1. యం. జానకిరామయ్య, రామారావు గార్లు. యం. యస్. తిలక్ చెలపతిరావుగార్లను వోడించిరి.

6-4:6-3

2. టి కె రామనాథం, చెన్నకేశవులు యం. యస్, అప్పారావు పార్టనర్‌ను వోడించెను 6-1, 8-6

3. వి, మాధవరావు పార్టనర్, బి.సి.హెచ్, నారాయణమూర్తి పార్టనరును వోడించిరి, 6 3 6-1,

4, టి, ఏ, రామారావు, మాధవరావు, వి, కె,యస్,అప్పారావు, బి, దత్తుగార్లను వోడించిరి, 6-1: 6-2, (స్వ, వి,)

* * *

గుంటూరు, డిసెంబరు 29:—

ఆంధ్ర ఛాంపియన్ షిప్పు టెన్నిసు పందెములలో నిన్న ఈ రోజున ఆడిన ఆటలలో ఈ క్రిందివారు గెలిచిరి.

1 ఏ. మాధవరావు పార్టనర్, మోతే కృష్ణారావు పార్టనర్‌ను వోడించిరి. 4 6: 6-2 6-4.

2 వి మాధవరావు పార్టనర్, యం. జానకిరామయ్య పార్టనర్‌ను వోడించిరి. 6-4. 6-4

3 టి. కె రామనాథం పార్టనర్, ఏ మాధవరావు పార్టనర్‌ను వోడించిరి. 6-3 6-0.

4 యం. ఆర్. అప్పారావు పార్టనర్ ఎ. మాధవరావుపార్టనర్‌నువోడించిరి.6-4. 7-5,6-3

టెన్నిసు సింగిల్సు

1 యస్ భుజంగరావు, ఆర్. ఆంజనేయులను ఓడించెను. 6-2: 6-1.

2. టి కె రామనాథం యం. యస్. బన్ ఆచారిని ఓడించెను 6-1: 6-3.

వెటరన్ సింగిల్సు

1. వి. వి. సుబ్రమణ్యం, యస్. అప్పారావును వోడించెను 7-0: 6-2.

కోడిపందెములను పోలీసువారు ఆపుట

డిసెంబరు 27:— కాకినాడతాలూకా బిక్కవోలు మేడపాడు గ్రామంలో చేటిరోజున, సుమారు 6వేలమంది ప్రజలు వేలకొలది డబ్బుతో కోడిపందెములు జరుపుటకై సిద్ధముగా నుండగా బిక్కవోలు పోలీసువారు వంటనేవెళ్లి సదరు పందెములు జరుగకుండా ఆపుచేయించినట్లు తెలియుచున్నది (ఉ. వి)

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, డిసంబరు 30 —

బొంబాయి ప్రత్తిమార్కెటు నేడు త్వరగా ముగింపబడినది. ధరలీ క్రిందివిధముగా ఉన్నవి:— రూ. అ. పై

బోచ్ న్యూ జూలై-ఆగస్టు (1941)	181-4 0	
ఏప్రిల్-మే	187-0-0	
రూ డిసం-జనవరి (1941)	152 0 0	
,, మార్చి	153 8 0	
,, మే	155 2-0	
బెంగాల్ డిసం-జనవరి ,,	126 12 0	
,, మార్చి	126 4	
,, మే	127-8-0	
గ్రోచ్ (ఏప్రిల్-మే) అత్యధికధర	187-8-0	
,, అత్యల్పధర	180 12 0	

ఆంధ్ర ఆస్తిక మహాసభ

మతధర్మము యాదార్థ్యము

శ్రీ కాళేశ్వరరావుగారి సందేశము

(స్వకీయవిలేఖరి)

బెజవాడ, డిశంబరు 29:—

నేడిచట సమావేశమైన ఆంధ్ర ఆస్తిక సభ సభ్యుల సంఘాధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారి కరాగారమునకు వెళ్లుటకు ముందు యీ సభ జరుగుటకు గోరుచు యీ క్రింది సందేశము నొసంగిరి —

అధికక్రమ కోర్చి, ఆంధ్రదేశము యొక్క వివిధ ప్రాంతముల నుండి విజయవాడలో జరుగు ఆంధ్ర ఆస్తికమహాసభకు దయచేసిన ప్రతినిధులకు స్వయముగా స్వాగతమిచ్చు అవకాశము నాకు లేకుండ బోవుచున్నది నేను దైవకార్యము మీదనే, అనగా ఎలుబది కోట్ల భారతీయులకు స్వాతంత్ర్యము, కడుపునిండ అన్నము, బట్ట-సంపాదించు మహాయజ్ఞములో కారాగృహమునకు బోవుచున్నాను.

ఆహ్వాన సంఘమువారి కోరికపైన ఈస్వాగత సందేశమును మహాసభ కొరకు విడిచిపెట్టగోరుచున్నాను. మన భరతవర్షము పుణ్యభూమి; భక్తి జ్ఞాన వైరాగ్యముల కాలవాలము. పాశ్చాత్య నాగరికతకు కేవలము బహిర్గతమైన గురాకాపూర్ణమైన పశుబలముమీద ఆధారపడి, మానవకోటినాశనము గావించుచున్నది. భరతవర్షమే గాంధి మహాత్ముల్లద్వారా సత్యము, అహింస-అను నిర్మల సందేశమును ప్రపంచమున కిచ్చుచున్నది భరతవర్షము స్వాతంత్ర్యము పొందినగాని, ఇతర దేశములు ఈ సందేశమును లక్ష్యము చేయవు భరతవర్షముయొక్క స్వాతంత్ర్యము భారతీయులకే కాక మానవ కల్యాణమునకు అవశ్యకము భరతవర్షములో ప్రపంచములోని గొప్ప మతములన్నియు నేడు గలవు. ఈ మతములను మతస్థాపకులు, మానవులు ఈశ్వరుని కనుగొనుటకు, ధర్మపరాయణులు కలుటకు, శాంతిని పొందుటకే ఉద్దేశించిరి కాని, యీ మతముల పేర, మతగ్రంథముల పేర ఐక్యత, శాంతి పోగొట్టుటకు మాత్రము కలహములు చెలరేగుచున్నవి.

ఆర్థికకృత్తివిభజన కొరకు కొకప్పుడే కులమతకులములు నేడు అభివృద్ధికి, ఐక్యతకు అడ్డము వచ్చు సంకెళ్లైనవి.

కులములవల్ల ప్రయోజన మేమియు లేదు! గాపున భరతవర్షమునందు కావలసినది కులములు రూపుమాసిపోవుట; మతముల ఐక్యత. అన్ని మతములలోగల పునాది సత్యములు ఒకటే ఆ పునాది సత్యముల (ముఖ్యసిద్ధాంతములు) ఐక్యతను బాగుగా తెలిసికొని అన్ని మతములయందును సమానత్వము, గౌరవము చూపి, పరిశుద్ధమైన ఆస్తికతను, దైవభక్తి ఉత్తమమైన ఏకేశ్వరోపాసనను ప్రజలలో వ్యాపింపజేయుట మన దేశమునకు చాల అవసరము.

ఈ యుద్దేశముతో శ్రీ రాజా రామమోహనరాయలు ఉపనిషత్తులను, భగవద్గీతను, బుద్ధుని త్రిపిటకములను, ఏసుక్రీస్తు బోధలను ప్రజల భాషలలోనికి భాషాంతరీకరించి వీటియొక్క వ్యక్తమను ప్రకటించి, ఈ యైక్యతమీదనే బ్రాహ్మ సమాజమును స్థాపించియున్నారు.

మతగ్రంథములయొక్క మహోయమును పరమధ్యేయమును తీసుకొనవచ్చును. వాటివలన; భావోద్రేకమును, ఆత్మోన్నతిని పొందవచ్చును. కాని,ఏగ్రంథమును యీయుసంరక్షమైన అభివృద్ధిలో పరమ ప్రమాణముగ అంగీకరించరూడదు. అటులనే ఏ మతస్థాపకుని, ఆచార్యుని పరమ ప్రమాణముగా అంగీకరించరూడదు. మూఢ నమ్మకములను వదలివైచి, సాంఘిక విషయములను మత సత్యముల నుండి వేరుచేయవలెను.

మత ధర్మములు, సిద్ధాంతములు హేతువు మీదను, ప్రకృతి శాస్త్రముమీదను ఆధారపడి, అన్ని కాలములకు, అందలు మానవులకు, ప్రవర్తించినచో, అనుభవసిద్ధముగా నుండవలెను. అప్పుడే మతములు ఒకటితో నొకటి కలహించుటకు మాలుగా భరతవర్షమను ఉద్యానవనములో చక్కని సువాసన నిచ్చు పుష్పములుగా నలయును.

హిందూ ప్రస్థానత్రయముయొక్క ఈశ్వరుడు సర్వవ్యాపి అను సిద్ధాంతము, ముసల్మాను మతముయొక్క ఏ. కేశ్వరోపాసనము, క్రైస్తవ మతముయొక్క ఈశ్వరుడొకడు అను విశ్వాసము, బౌద్ధ మతముయొక్క అహింస, యింద్రియ నిగ్రహము ప్రేమ అందలు మానవులు అనుష్ఠించవలసిన శాశ్వత ధర్మములు. కనుక భారత జాతీయ పునర్నిర్మాణము లోన, ముందు జరుగవలసిన ధర్మసంస్థాపనలోను కులభేదములకతీతమై సర్వమతములను సమన్వయము చేసి, ఏకేశ్వరోపాసనను, మానవ సమానత్వమును, సోదరత్వమును అనుష్ఠించి బ్రహ్మ సమాజమునకు (బ్రాహ్మ ధర్మమునకు) యెంతో అవసరము గలదనియు, మన మీసభలు చేయుట దేశమునకు యెంతో లాభదాయకమనియు మనవి చేయుచున్నాను మహాత్మా గాంధి మన దేశములో వ్యాపింప జేయుచున్న సత్యములు కూడ యివే ఆస్తిక మహాసభ జయప్రదముగా జరుగుగాక!

విమానకొనుగోలుకు మరి రెండు లక్షలు

మదరాసు, డిశంబరు 30:—

మదరాసు యుద్ధనిధినుండి విమానాలు కొనుటకు మరి రెండు లక్షలు ముత్తుమీద యిప్పటి వరకు 5½ లక్షల రూపాయలు పంపబడెను.

బ్రిగేడియరు జి. బి. కృష్ణారావుగారు
మదరాసు గవర్నరు సమిటీరీ, కార్యదర్శి.

సబు రిజిస్ట్రారులసభ

ఇబ్బందులగూర్చి విచారింపగోరుట

మదరాసు, డిశంబరు 30—

దక్షిణరాష్ట్రపు సబు రిజిస్ట్రారుల సభ నేడు యం 11 గంటలకు బార్జిటవుస్టు రిజిస్ట్రారు కచేరియందు శ్రీ. టి. పి. వెంకట్రాంగంపిళ్లగారి అధ్యక్షతను జరిగెను సబురిజిస్ట్రారుల సంఘం అధ్యక్షులగు వి. యం. ఏకాంబరరావుగారు స్వాగతోపన్యాసము నొసంగుచు, యీ సంఘం 17 సంవత్సరంలక్రిందట స్థాపింపబడిన దనియు, ఒక్క సంవత్సరంతప్ప ప్రతియేడు సభ జరుగుచునే యున్నదనియు, సబురిజిస్ట్రారులకున్నయిబ్బందులన్ని అధికారులకు ఎరింగించి అవి తొలగించుకొనుటకు పాటుబడుటకై యీసంఘమువారు అందరు సబు రిజిస్ట్రారులు చేరి బలపరుపవలెననియు కోరిరి.

అధ్యక్షులు తమ ఉపన్యాసమునందు, సంఘీభావమే బలమనియు, సబురిజిస్ట్రారులు అన్ని జిల్లాలవారు చేరి ఐకమత్యంతో పనిచేసి తమ యిబ్బందులను తొలగించుకొని న్యాయమగు హక్కులు సంపాదించవలెననియు సలహాచేసిరి.

తీర్మానములు

తరువాత సభలో యీ దిగువతీర్మానములు అంగీకరించబడెను.—

పింఛను కమ్యూటేషను పద్ధతి తిరిగి ప్రభుత్వమువారు అమలుజరుపవలెననియు, జిల్లారిజిస్ట్రారులను డైరెక్టుగా క్రొత్తవారిని నియమింపరాదనియు, అదివర కొకసారి 2వ భాషటెస్టుప్యాసయినవారు జిల్లారిజిస్ట్రారుగ నియమింపబడినపుడు, తిరిగి అటెస్టు వ్యవహారాలను నిర్బంధము తొలగించవలెననియు, సబురిజిస్ట్రారుల యిక్కట్టులను విచారించి సర్వసబ్ రిజిస్టరణలను డిఫార్సుచేయుటకు ఒక విచారణ సంఘమును నియమింపవలెననియు, లేదా ఒక రాయబారవర్గమును పంపుటకు ప్రభుత్వమువారు అనుమతించవలెనని కోరుచును తీర్మానించబడెను. జిల్లా సబు రిజిస్ట్రారుల సంఘము లేర్పరచి వాటిని ఈ సంఘముయొక్క శాఖలుగ చేయుకొని, ప్రతిసంఘములు ఎన్నుకొనుచుండవలెననియు సంఘ నియమావళి మార్చుచు వేరొక తీర్మానం గావించబడెను.

శ్రీ ఏకాంబరరావుగారు అధ్యక్షునకు సభ్యుల కందరకు వందనము లర్పించుటతో సభముగిసెను.

భారత కన్యావిద్యాలయం

తామ్రము

నెల్లూరు, డిశంబరు 29 —

పై విద్యాలయపు వ్యవస్థాపకురాలు శ్రీమతి యామినీపూర్ణతిలకమ్మగారు ఇట్లు వ్రాయుచున్నారు: —

యీ విద్యాలయము 1922 లో సంఘసంస్కరణ కొరకు మద్రాసునందు స్థాపింపబడి 1935 లో ఆరోగ్యనిలయమగు తాంబ్రమునందు మద్రాసు నివాసస్థులకు అన్నిపక్షములకు చేరదగు పుదారస్వభావుల సహాయముచే యిప్పటికి 1½ రంగములను విద్యాలయ భవన నిర్మాణము కొరకు సంపాదించడమైనది.

వర్షములవల్ల ఇచ్చట నిర్మింపబడిన పాములు పడిపోయినవి.

కావున ఆపాకల పునరుద్ధరణ, శాశ్వతభవన నిర్మాణముకొరకు ఆంధ్రమండలముల సాహాయ్యమపేక్షించి ప్రథమమున నెల్లూరునకు వచ్చితిని. చిరకాలాభిమానులు, వుదారహృదయులు, దేశ, సంఘ సేవాపరాయణులను నెల్లూరుపౌరులు యీ దరిద్రనారాయణ సేవకు తోడ్పడి, ఆర్థముగ సాయమొనర్చి, యీ వుద్యమమునకు ప్రోత్సాహ మొసగుదురని కోరుచున్నాను.

జయప్రకాశ నారాయణగారు

వార్ధాగండ్, డిశంబరు 30 —

ఏ. ఎ. సి. విదేశాంగశాఖ కార్యదర్శి డా॥ బాలకృష్ణ కేస్కర్ గారును, శ్రీ జయప్రకాశ నారాయణ్ గారును నేడు మహాత్మాగాంధి చూస్తారు. (ఆ. ప్రె)

మహారాష్ట్ర సత్యాగ్రహుల 2వజాబితా

మహాత్ముని అనుమతిపొందుట

పూనా, డిసెంబరు 29:—

ఈ మహారాష్ట్రమ తిలవరండి 800 మందికిపైగా సత్యాగ్రహంచేయుటకు కిష్టపడిన కాంగ్రెసువారల పేర్లుల రెండవజాబితా మహాత్మాగాంధిగారికి అమోదింపబడెను.

సత్యాగ్రహం తిరిగి జనవరి 6వ నేదీనుండి మొదలుపెట్ట అనుమతి బడిసిన సత్యాగ్రహులు పదరు నూరుమాసములవరకు సత్యాగ్రహం చేయగలరని తెలుస్తున్నది.

ఈమారు జరుగు సత్యాగ్రహంలో విశేషమేమనగా సత్యాగ్రహి యుద్ధవ్యతిరేక కేకలు మాత్రమే సత్యాగ్రహం చేయునపుడు చేయవలె నయా, ఎవరేని బహిరంగసభలో ఉపన్యసింప ఉద్దేశ్యముండేయెడల మొదటిరోజున సభలో యుద్ధవ్యతిరేకనినాదము చేయకుండా ప్రసంగం మాత్రం చేసి మరుసటిరోజు యుద్ధ ప్రతికూల నినాదంతో సత్యాగ్రహం చేయునటులు నిశ్చయింపబడినది.

సత్యాగ్రహోద్యమం ప్రారంభ మయినవెంటనే సత్యాగ్రహులు పూర్తిపట్టికి జిల్లామేజిస్ట్రేటుకు అందజేయబడును. తరువాత ప్రతి సత్యాగ్రహి, తా నేస్థానమున ఎన్నడు సత్యాగ్రహం చేయునది జిల్లాకలెక్టరుకు తెలుపు జిల్లాకలెక్టరు యిచ్చేనోటీసు ఒకేరీతిగా నందులకొక నమూనా ప్రతి సత్యాగ్రహికి యివ్వబడును

ధర్మపాలు సింగు అరెస్టు

లాహోరు, డిసెంబరు 29:—

సుజ్రవ్వాలా సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీధర్మపాలు సింగు సుగారు దేశరక్షణ నిబంధనలు 129 క్రింద సుజ్రవ్వాలాలో అరెస్టు చేయబడిరి. (ఆ. ప్రె)

జపాను యుద్ధంలోకి దిగాలి

అయిర్లాండుకు అమెరికాసరకులు సప్లయిచేస్తే

లండను, డిసంబరు 29:—

ఇటలీలోని ప్రభుత్వపక్ష పత్రిక యగు జర్నలు-డి-ఇటాలియా అనుపత్రికలో సీనియరు గయాడాగా రిట్లు వ్రాసిరి: —

అయిర్లాండుకు అమెరికనునావలమీద అమెరికానుండి ఆయుధసామగ్రులు సప్లయి చేయబడిన యెడల జర్మనీ-ఇటలీ-జపాను ఒడంబడికప్రకారముగా జపాను కూడా అమెరికాతో పోరాడుటకు పూనుకొనవలెను.

సంధిప్రయత్నం: ఇటలీ విముఖత్వం

అమెరికా జోక్యం అనర్థకమైనది

"జయించాలి లేదా నశించాలి"

—ఇటలీ ప్రజ్ఞి.

రోము, డిసంబరు 29 —

ఇటలీలోని పోపాలోడి రోమా అను పత్రిక యిట్లు వ్రాయుచున్నది

"మేము యుద్ధంలో జయించాలి లేదా నాశనంకావాలి" అంతేగాని, సంధిరాయబారములు సాగించుటకు అవకాశాలేదు. అమెరికా యిట్టి సంధిరాయబారములకు పూనుకొనుటకు వీలులేదు. వెనుకటి మహాసంగ్రామంలో అమెరికా ప్రెసిడెంటను విల్సను పూనుకొని సంధిమరతులను నిర్మయించుటవల్లనే తత్ఫలితంగా యీసంగ్రామం బయలుదేరింది. ప్రస్తుతం జరుగుచున్న సంగ్రామం రెండు ప్రత్యక్ష విరుద్ధ శక్తులకు జరుగుచున్న యుద్ధం. రాజీ అవకాశం ఎంతమాత్రం లేదు.

హాకుగారి రాజీసూచన

పూనా, డిశంబరు 30:—

ఫజలులు హకుగారు, బెంగాలు ప్రధాని తాను యిదివరకు చేసిన శాంతిప్రయత్నములకు కొందరు ఆపార్థము చేసికొనిరనియు, ముస్లిములీగు మంత్రుల శాంతిసూచనలు చేయుచున్నారని సూచించినపుడు యిదివరకు అట్టి ప్రయత్నములన్నిలీగు దేయు లేదనికాదు. ప్రాతివిమతం మరచి క్రొత్తగ కృషి సేసినచో, లీగుకి ఖ్యాతిరచ్చువని అట్లు సూచించితిననిరి.

జిన్నాగారిని పూనాగారమ్మని తాను తంతి పంపినను వారికను జబాబు వ్రాయలేదు. అంతకుమించి ఈ విషయం యిపుడేమియు చెప్పజాలననిరి. (ఆ. ప్రె)

శ్రీ గీతగోవిందకాలక్షేపము

కలిని రామన్నపెట్టి, రామానుజకూటము, (24, నారాయణ ముదలీవీధి, మదరాసు.)

శ్రీ జయదేవస్వామివారిచే విరచితమైన గీతగోవింద మనెడు అష్టపదులను తాత్పర్యములతో 1941 సం॥జ వరిసెల 1-వ తేది ఉదయం 7 గం॥ ముదలు 8 30 గ॥ వరకు రాధాదేవి విశ్లేషాన తాపము. స్వర్ణస్థులైన బ్రహ్మశ్రీ శ్రీనివాసభాగవతస్వాములవారి కుమారుడైన కె రాజగోపాలరావుగారి. ఏ., భాగవతులవారిచేత నుపన్యాసముగా పైనుదహరింపబడిన గ్రంథమందు ఏలాటి ప్రవేశకట్టనము, లేక ఉచితముగా కాలక్షేపము జరుపబడును.

దగ్గు
కోరింత దగ్గు
బ్రాంకైటిస్
ఉబ్బసము మరియు
సకలమైన శ్వాసకోశవ్యాధుల
మీదను



అమోఘముగా
పనిచేయును
ఎలెంబిక్
గ్లైకోడిన్
టెర్ప్ వసాకా
పడిశెమును దగ్గును కుదుర్చును.

ఇండియాను విభజించాలి

అహమ్మదాబాదులో జిన్నాగారి ప్రసంగము

హిందువులు ముస్లిములు స్నేహంగా ఉండడానికి అదేమార్గమట

అహమ్మదాబాదు, డిశెంబరు 29:—

"హిందువులు" ముస్లిములు స్నేహితులుగా, అనుకూలంగా ఉండి, తమ తత్వానికి తగినట్లు అభివృద్ధిపొందడానికిగాను ఇండియాను విభజించాలి, అని ఇవాళ సాయంత్రం ఇక్కడసభలో ఉపన్యసిస్తూ అన్నారు.

హిందువులు యావత్తు ఇండియాను పొందడానికి యత్నిస్తే, వారు యావత్తూ పోగొట్టుకొంటారు. అటుగాక ముస్లిములకు మూడోవంతు ఇస్తే, తక్కిన 2/3 వంతు వారికి దక్కును. హిందూరాష్ట్రాలలోని ముస్లిం అల్పసంఖ్యాకులు అమితమైన అనుభవిస్తూఉంటారు. ముస్లిం అధిక సంఖ్యాకులు గల రాష్ట్రాలు స్వాతంత్ర్యం సంపాదించుకోడానికి ఆటంకం కలిగించరు, అని జిన్నాగారన్నారు. హిందూ రాష్ట్రాలలోనున్న ముస్లిములను పాకిస్తాను ఏర్పడగానే అక్కడికి అమాంతంగా రావలసిన దని తాను కోరుట లేదన్నారు. తాను కోరే దేమనగా, పాకిస్తాను ఈవరకే యేర్పడియున్న ముస్లిము అధిక సంఖ్యాక రాష్ట్రాలపై హిందూ అధిక సంఖ్యాకులుగల కేంద్ర ప్రభుత్వ అధికారము ఉండకూడదు. ఏమైన కేంద్రప్రభుత్వ భావము చచ్చిపోయింది, దాని మళ్లీ లేవనెత్తితే, హిందూ అధికసంఖ్యాకులు కలిగిన కేంద్రప్రభుత్వ సహాయంతో ముస్లింరాష్ట్రాలను నడపడం అసాధ్యం కాబట్టిన్నీ, అన్నివిధాల ముస్లిం అధికసంఖ్యాక రాష్ట్రాలు కేంద్రప్రభుత్వసామంతులుగా ఉండవలసివస్తుంది గాబట్టిన్నీ, ముస్లిములు దాన్ని ప్రతిఘటిస్తారని జిన్నాగారన్నారు.

ఈ యావత్తు ఉపన్యాసంలో హిందూ రాజ్యము యేర్పడవలెనని హిందూమహాసభ స్పష్టంగా మాటుగా చెప్పేసింది. ప్రజాస్వామ్యం, సమష్టిని యోజకవర్గములు, శాసనసభలో యున్నకొనబడిన సభ్యులకు బాధ్యతగల జాతీయ ప్రభుత్వమంటూ కాంగ్రెసు నుట్లాడుతుంది. నికరమైన అర్థంలో ప్రజాస్వామ్యమన్నది ప్రపంచంలో ఎక్కడకూడా లేదు. ఇంగ్లాండులోనైనా, పాలకతరగతే పరిపాలించేది. ఇక ఇండియాలో అలాంటి ప్రజాస్వామ్యం కూడ సాధ్యపడదు మతం సంగతి అటుండ, సాంఘికంగా, సభ్యతారీత్యా, హిందువులకు, ముస్లిములకు సమష్టిసంగతులు ఏమీలేవు ఇక, ఇంగ్లాండులోని వారు మాత్రము కలపటం ప్రజాస్వామ్యాన్ని అయినా ఇండియాలో అనుష్ఠించడానికి కావలసిన జాతీయ స్వరూపము, జాతీయ సంకల్పప్రదర్శనము ఏదీ? అని జిన్నాగారన్నారు.

పైగా, ఎన్నుకొనబడిన శాసనసభ్యులకు బాధ్యతగలిగిన జాతీయప్రభుత్వము శాశ్వతమైన హిందూ అధికసంఖ్యాకుల చేతిలోనివల్లనే ఏర్పడగలదు ముస్లిములు ఇతర స్వల్ప సంఖ్యాకులు పూర్తిగా హిందూరాజ్యం కనికరముపై ఆధారపడవలసియుంటుంది. అలాంటిస్థితి గాంధీగారికైనా సంతోషంగానుంటుందా యని జిన్నాగారన్నారు.

ఒక సమష్టి కుటుంబములోని ఇద్దరు ఏకోదరులకూడా కలిసి జీవించడానికి అసాధ్యమయ్యే పరిస్థితులు కలుగుతవి. అలాంటప్పుడు వేర్లుపోవడమువల్ల గారిద్దరిమధ్య శాంతి పోహార్దము ఏర్పడుతుంది. ఒక కుటుంబములోని ఇద్దరు సోదరులు అలా ప్రవర్తించేటప్పుడు సంధ్యాతి మతము, సంఘశీలత లో ఇంకా అనేక ముఖ్య విభేదాలుగలిగి శాంతంగా నివసించడానికి వీలులేదు గాబట్టి ఇండియా పంపకమును ఎందుకు వద్దనాలి. అని జిన్నాగారు అడిగారు.

జిన్నాగారు ఇవాళ అహమ్మదాబాదు చుట్టూ గ్రామాలు చూచివచ్చి ఇవాళరాత్రి బొంబాయికి వెళ్లారు.

రుమేనియాను జర్మను సేనలు

ఆంధ్రపత్రిక

1940 సం. డిసెంబరు 31 తేది మంగళవారము

భారత రాజ్యాంగ: మితవాదసభ తీర్మానము

యుద్ధానంతరం అధినివేశ ప్రతిపత్తి ఇవ్వాలి

కేంద్ర ప్రభుత్వమును జాతీయ మొనర్చాలి

మితవాద మహాసభ తీర్మానములు

యుద్ధమున సహాయం, శాసనోల్లంఘనకు స్వరితావసరం తెలుపుట

భాషాప్రయుక్త రాష్ట్రాలుండవలెనని సోమయాజులుగారు తెలుపుట

కలకత్తా, డిశంబరు 30 —

యుద్ధము, దేశరక్షణ, రాజ్యాంగప్రణాళిక, ప్రత్యేక నియోజకవర్గములు, శాసనోల్లంఘనము, పారిశ్రామికాభివృద్ధి, దేశాంతర భారతీయులు, జనాభా లెక్కలు మొదలగు విషయములగురించి డజనుకు పైగా తీర్మానములు ఆమోదించిన తర్వాత ఇవాళ సాయంత్రం భారత జాతీయ మితవాదమహాసభ సమావేశము ముగిసింది.

అన్ని తీర్మానములు ఇవాళ 7 గంటలకుపైగా జరిగిన బహిరంగసమావేశములో పూర్తిగా చర్చింపబడి, ఆమోదింపబడినవి.

1941 సంవత్సరమునకు ఫెడరేషను అధ్యక్షుడుగా వి. యన్. చందావర్కరుగారిని, కార్యదర్శులుగా, యం. డి. ఆల్టేకరు, ఆర్ ఆర్. బఖాలే, యం. సి. భరూచాగార్లను ఎన్నుకొన్నారు.

రాజ్యాంగ ప్రణాళికను గురించిన పి యన్. సప్రూగారి తీర్మానాన్ని మితవాదమహాసభవారు మార్పు లేకుండా అంగీకరించారు.

సమావేశ వివరములు

జాతీయ మితవాద మహాసభవారి బహిరంగ సమావేశము ఇవాళ మధ్యాహ్నం 12-30 గంటలకు ఇండియన్ అసోసియేషన్ హాలులో ప్రారంభమైంది. వి. యన్. చందావర్కరుగారు అధ్యక్షత వహించారు.

సానుభూతి తీర్మానము

మహాసభకు ప్రధాన కార్యదర్శిగా విశ్వనాథ ప్రసాదు (అలహాబాదు), దక్షిణ మహాసభ (మద్రాసు) కార్యదర్శి రావూరి సాంబు పి యస్. వైద్యా, వి. పి వైద్యా, కాజీ కలీముద్దీను (బొంబాయి) వెంకటసుబ్బయ్య (మధురాంతకం), కొల్లెంగోడు రాజా, పండితి హరిశ్చంద్రగోస్వామి (కలకత్తా) గార్ల మరణమునకు సంతాప సానుభూతి తీర్మానాన్ని అధ్యక్షుడు ప్రతిపాదింపగా సభ వారందరు నిలచి ఆమోదించారు.

ఫెడరేషనుకు ఈసంవత్సరం అధ్యక్షుడుగా నుండి విరమించుచున్న డా॥ ఆర్. పి. పరాంజపైగారికి తమ సానుభూతి ప్రకటించారు

తర్వాత నిన్నసాయంత్రం వినయనిర్ణయసభ అంగీకరించిన పదయూను తీర్మానాలను సభవారు చర్చించి ఆమోదించారు.

రాజ్యాంగమును గురించిన తీర్మానము

గౌ॥ పి. యన్. సప్రూగారు ఇండియా భవిష్యరాజ్యాంగ ప్రణాళిక గురించి ఈక్రింది తీర్మానం ప్రతిపాదించారు. —

"భారతజాతీయ మితవాదమహాసభ అల్పసంఖ్యాకుల న్యాయమైన కోర్కెలను తృప్తిపరచదలచినను, వైస్రాయిగారు గత ఆగస్టులో చేసిన ప్రకటన రాజ్యాంగ పురోగమనాన్ని ఆపివేట్టడానికి ఆ అల్పసంఖ్యాకులకు అధికారము ఇస్తున్నదని అభిప్రాయపడుచున్నది డొమినియను ప్రతిపత్తికన్నీ, డొమినియను కార్యాచరణకున్నూ భేదమున్నదని అమెరికాగారు తెలిపినందుకు అధికారపడుతున్నది ఇండియాలో బ్రిటిషు శాశ్వతలని వారు పేర్కొన్నవి ఇతర డొమినియనులు అనుభవించే స్వాతంత్ర్యాన్ని ఇండియా పొందడానికి శాశ్వతంగా ఆటంకంగా ఉండవచ్చునని తీవ్రభయము ప్రజలకు కలిగింది

"అధినివేశ ప్రతిపత్తి ఇండియా అనుభవించేటట్లు ఇంతకుముందు చేసిన దానికంటె ఎక్కువ బ్రిటిషు ప్రభుత్వము ఏమీ చేయలేదని వైస్రాయిగారి ఇటీవల చేసిన ప్రకటన జాతీయ మితవాద మహాసభ అంగీకరించదు యుద్ధం తుగిసిన తర్వాత రెండుసంవత్సరాలకు మునుపుండా డొమినియన్ స్టేటు శాసనమున నిర్వచింపబడిన డొమినియను ప్రతిపత్తి, కార్యాచరణాధికారము ఇండియాకు ఇవ్వబడునని నిర్దిష్టముగా ప్రకటించవలెనని మితవాద మహాసభ కోరుచున్నది

పైగా, ఇంతలోపల సంపూర్ణంగా జాతీయ స్వరూపము పొందుటకు కేంద్రప్రభుత్వమును పునర్నిర్మించవలసి యున్నదని జాతీయ మితవాద మహాసభ అభిప్రాయపడుచున్నది వైస్రాయి దాని రాజ్యాంగపు పద్ధతిని అలాంటి కార్యనిర్వాహక వర్గము, కేంద్రశాసనసభలు ఆమోదించే ఏ విధానములోనైనా బ్రిటిషుప్రభుత్వము సాధారణంగా జోక్యం పుచ్చుకోనకూడదు కేంద్రశాసనసభలు దేశపురమ్మున ఉద్భవించిన జాతీయులతో నిండియుండి"

నియోజకవర్గాలు ఏర్పాటు చేసి, ఈ చిక్కును బ్రిటిషు ప్రభుత్వం కల్పించింది వారు బాధకరంగా స్వతంత్రపాలన ఇవ్వబడలేదు ఇది సంభవించింది. ఈ వాయిదాకు పద్ధతిని బ్రిటిషు ప్రభుత్వం మానివేయాలి ఇండియా రాజ్యాంగము స్థిరంగా ఏర్పాటు చేయబడుతున్నది, ఇంతకాలంలో అధికారం భారతీయులకు ముఖ్యపరచబడుచున్నదని బ్రిటిషు ప్రభుత్వం ప్రకటించాలి

కాంగ్రెసు, ముస్లింలీగులకంటె ఎక్కువగా బ్రిటిషు ప్రభుత్వమే ప్రస్తుత రాజ్యాంగ ప్రతిష్టంభనకు కారణమని సప్రూగారన్నారు. అంగ్లో అమెరికను యూనియన్, ఫ్రాంకో - బ్రిటిషు యూనియన్ సాధ్యపడినప్పుడు, ఇండో బ్రిటిషు యూనియన్ యెందుకు సాధ్యంకాదు? అని సప్రూగారు అడిగారు.

ప్రొఫెసర్ ఆర్. హెచ్. కేల్కరు (పూనా) గారు తీర్మానాన్ని ఆమోదిస్తూ, గత యుద్ధంలో మాంటాగ్యూగారు ఇండియా రాగలిగారు ఇప్పుడు అలాంటిది ఎందుకు సాధ్యంకాదు? అధికారంబదిలిపెట్టడానికి నిజంగా యిష్టంలేదని అనుమానం కలుగుతున్నదని అన్నారు

భాషాప్రయుక్త రాష్ట్రవిభజన జరగాలి

ఆంధ్రదేశానికి చెందిన సి ఆర్. సోమయాజులుగారు తీర్మానాన్ని బలపరుస్తూ, భారతీయ రాజ్యాంగ ప్రణాళిక కేంద్రంలో జనాభా మీద ఆధారపడిన ఫెడరల్ రకంగా ఉండాలనీన్నీ, ఆర్థికంగా స్వయం సమర్థులైనే రాష్ట్రాలు భాషాప్రయుక్తంగా నిర్మించాలనీన్నీ చెప్పారు 1935 చట్టంలో ఫెడరల్ పద్ధతి బాధ్యతాయుత ప్రభుత్వానికి వ్యతిరేకమైనది గాబట్టి అన్నిపక్షాలు దాన్ని ఖండించాయి. దేశంలోని అన్ని ముఖ్యరాజకీయపక్ష ప్రతినిధులుగల కమిటీ ఒకటి రాగల ఫెడరల్ రాజ్యాంగ ప్రణాళికను తయారు చేయవలెనని సోమయాజులుగారన్నారు

మార్పు ఏమీ లేకుండ తీర్మానం ఆమోదింపబడింది.

సమష్టి నియోజకవర్గము

లుండాలి

పాకిస్థాను, హిందూస్థాను రెండు వనికిరావు

ప్రత్యేక నియోజకవర్గములగురించి డా॥ ఆర్. పి. పరాంజపైగారు ఈ క్రింది తీర్మానాన్ని ప్రతిపాదించారు:—

"ప్రజలలో అన్నివర్గాల క్షేమాన్ని రక్షించడానికి ఈ ఫెడరేషను సర్వసిద్ధంగా ఉన్నా, జాతి మత వివక్షతలేని ప్రజాస్వామ్యమే భారత రాజకీయ పరిణామ పరమావధిగ నుండవలెనని భావిస్తున్నది గాబట్టి, సాంఘిక నియోజకవర్గములు ప్రస్తుత సాంఘిక నిర్ణయము స్థిరంగా ఉండేదాకా తొలగిపోవడానికి వీలుపుచున్నది అయినా ఈ సంస్కారము ప్రస్తుత స్థితిగతులలో రక్షణమే జరపడం సాధ్యంకాదు కాబట్టి, ప్రత్యేక సాంఘికనియోజకవర్గాలని తొలగి చదవానికి కొంతకాలం వరకు మాత్రమే రిజర్వుస్థానము లుండుట్లు సమష్టి నియోజకవర్గములు ఏర్పాటు చేయుటకు క్రమేణ చర్యలు తీసుకొనవలసిందని భావిస్తున్నది

"ఇండియాను పాకిస్థాను, హిందూస్థానుగా విభజించవలెనని నూచించే పక్షమానికి భంగం కాబట్టి అందుకు గట్టిగా అభిప్రాయపడుతున్నది ఫెడరల్ రకంగా ఉండక తప్పనిసరియైనా, శేష పరిపాలనకు, రక్షణకు మాత్రం ఒకటే ప్రభుత్వముగ నుండవలెనని అభిప్రాయపడుచున్నది"

తీర్మానమును ప్రతిపాదిస్తూ, ప్రత్యేక సంఘ నియోజకవర్గములను ప్రవేశపెట్టిన కథ తెలిసి, రాజకీయములలో ఎలాగ ప్రవేశపెట్టడం చాలా తప్పు, అలాచేసిన విషమఫలితాలను ఇప్పుడు చూస్తున్నాము డా॥ పరాంజపైగారన్నారు సాంఘికనిర్ణయంలో ఏ ప్రజా స్వామ్య పద్ధతి ప్రకారంకూడ పొందలేనట్టి అనుకూలాన్ని ముస్లీములు పొందారు నిజమైన ప్రజాస్వామ్యం గా ఇండియా మారడానికి ఈనిర్ణయము శాశ్వతమైన ఆటంకంగా ఉన్నదని పరాంజపైగారు చెప్పారు సాంఘికవిషయమును అణచివేసి ప్రత్యేక సంఘ నియోజకవర్గములు పనికిరావని నిర్మొహమాటంగా ఒకటేసారి చెప్పడానికి సమయం వచ్చిందని అన్నారు అల్పసంఖ్యాకులను కడిపం గాయడాన్ని అనుకోవడంలేదు సంఖ్యగబట్టి వారికి వత్తిడాకంటె ఎక్కువ ఉదారంగానే చూడగోరుచున్నాము అని డా॥ పరాంజపైగారన్నారు.

వివిధవర్గములు, జాతులు మతములు కలిసియుండేది ఒక్క ఇండియాలోనేకాదు; అయినా ఏవాగరిక దేశంలోకూడా,1935 ఇండియాచట్టంలోని విచిత్రపద్ధతిలేదు కెనడా, దక్షిణాఫ్రికాలో ప్రత్యేక నియోజకవర్గములను ప్రవేశపెట్టవలెనని బ్రిటిషువారు ఎప్పుడైనా అనుకొన్నారా? అని జే. యన్ బానుగారు తీర్మానాన్ని ఆమోదిస్తూ అడిగారు

యన్ యన్ వర్మగారు తీర్మానాన్ని బలపరిచారు. తర్వాతిమార్పు ఏమీ లేకుండ తీర్మానం అంగీకరింపబడింది.

యుద్ధంలో సహాయంచెయ్యాలి

తర్వాత యుద్ధమునుగురించి ఈ క్రింది తీర్మానాన్ని సర్ చిమన్లాలు సెటాల్వాడ్‌గారు ప్రతిపాదించారు.—

నిరంకుశ దౌర్జన్యానికి బలియైనవారిపట్ల ఈ ఫెడరేషను తన సానుభూతిని తెలిపి ప్రకటిస్తూ, నష్టమైన స్వాతంత్ర్యాన్ని వారు తిరిగి త్వరలోనే సంపాదించుకొనగలుగుదు రని నిండు విశ్వాసంతో నున్నది

దురాక్రమణను ప్రతిఘటించుటకు బ్రిటను, తత్సంబంధమయిన దేశాలు గ్రీసు, పోలాండు చేస్తున్న సాహసయత్నములను మెచ్చుకొంటూ, వాటి ఆహారత్యాగములు విజయమందునని నమ్ముచున్నది.

ప్రజాస్వామ్య భవిష్యత్తున్ను, ఇండియా స్వాతంత్ర్యమున్ను నియంతృత్వ పరాజయముతోనే లంకె కలిగియున్నవి గాబట్టి, యుద్ధ నిర్వహణమందు ఇండియా హృదయపూర్వకముగ సహాయపడవలెని ఫెడరేషను భావిస్తున్నది అయినా ఇండియాపట్ల ప్రభుత్వవిధానం మార్చి ప్రజలలో ఉత్సాహం కలిగించితేకేకప్ప యిండియా ప్రజలు తగినంతకృషి చేయజాలరని కూడా భావిస్తున్నది

బ్రిటనుకు సహాయం చేయాలని చెప్పినప్పుడు బ్రిటన్‌ను అభిమానించడానికి గాక, స్వాభిమానంవల్లనే అలా చెప్పుచున్నామని తీర్మానాన్ని ప్రతిపాదిస్తు, సర్ చిమన్లాలు సెటాల్వాడుగారన్నారు యింగ్లాండు కూలిపోతే, యిండియాకు ఇప్పుడున్న పాటిస్వాతంత్ర్యం పోతుందనుటలో ఏమాత్రం సందేహంలేదు కేవలం స్వలాభంకొరకే, ఇంగ్లాండు ఈ యుద్ధాన్ని జయప్రదంగా సాగించేటట్లు, ఇండియా సహాయపడాలన్నారు. అటుపక్క సంగతి గత 120 సంవత్సరాల పరిపాలనలో, చేయదగిన విధంగా ఇండియాను ఆత్మరక్షణకు ఇంగ్లాండు తయారు చేయలేదు అందువల్లనే, యుద్ధంలో బ్రిటనుకు హృదయపూర్వకంగా సహాయం చేసేందుకు కావలసిన మానసికస్థితిని కలిగించాని తీర్మానం కడభాగమున చెప్పాము, అని సెటాల్వాడుగారన్నారు.

కుంజ్రూగారి విమర్శ

గౌ॥ డా॥ హృదయనాథ కుంజ్రూగారు తీర్మానాన్ని ఆమోదిస్తూ ఇట్లన్నారు: దేశంలో తమ పక్షంగా ప్రభుత్వం ఉత్సాహం కలిగించలేక పోయింది. యుద్ధంవల్ల? జర్మనీ, ఇటలీ, జపానులపట్ల భారతీయులకుపక్షపాతం ఉన్నదని కాదు కేవలం అంతరపరిస్థితులవల్లనే. ప్రజలమనస్సు ప్రభుత్వం గ్రహించి, ఈ యుద్ధం తమ యుద్ధమే అని ప్రజలు అనుకొనేటట్లు చేయాలి; ఆత్మరక్షణకు తయారగుచున్నట్లనిపించాలి, స్వాతంత్ర్యయుద్ధంవల్ల త్వరలో తాము స్వాతంత్ర్యం అనుభవించగలమని తోపించాలి కాని, దురదృష్టవశాత్తు బ్రిటిషుప్రభుత్వము అనుసరిస్తున్న సంకుచిత విధానంవల్ల ఇండియా చాలావరకు విరుద్ధమయింది ఈ సందర్భమున దేశరక్షణగురించి కుంజ్రూగారు ప్రస్తావించారు ప్రజాస్వామిక దేశాలపట్లనే ఇండియా సానుభూతి ప్రదర్శిస్తూ ఉన్నా, ఇండియాపట్ల బ్రిటిషు అధికారుల వైఖరి మారకపోతే, యిండియా చేయగలదేమీ చేయదని తమ అనుమానం అని కుంజ్రూగారన్నారు

యన్ సి భరూచా, పరమేశ్వరనాథ సప్రూగార్లు తీర్మానాన్ని బలపరచారు సభవారు తీర్మానాన్ని అంగీకరించారు

శాసనోల్లంఘనకు విచారము

శాసనోల్లంఘనమును గురించి ఈ క్రింది తీర్మానాన్ని డా॥ పరాంజపైగారు ప్రతిపాదించారు —

దేశంలోని క్లిష్టపరిస్థితిని మరింత చిక్కుపరుస్తుంది గాబట్టి, కాంగ్రెసు శాసనోల్లంఘనమును తాత్కాలికంగా ఈ ఫెడరేషను విచారిస్తున్నది

"కొంతమందికి అతి కఠినమైన విధించినందుకు కూడ ఈ ఫెడరేషను విచారిస్తున్నది దేశమంతటా గత జరిగినయిదీలను జాగరూకతగా చూడవలసి దని ఈ ఫెడరేషను కోరుచున్నది"

మొదట వ్యక్తులకుమాత్రమే పరిమితం కాంగ్రెసు శాసనోల్లంఘనము ఇప్పుడు అతి విస్తృతమయి, దేశాన్ని ఊహించజాలని అగాధానికి దింపుతున్నదని డా॥ పరాంజపైగారన్నారు ఇప్పటిదేశ, కాల, పరిస్థితులనుబట్టి, శాసనోల్లంఘనం వంటి చర్య బొత్తిగా అసందర్భమని అన్నారు ఇండియా ఇప్పుడు ప్రత్యక్షంగా యుద్ధంలోకి కాకపోవచ్చు గాని, ఈ యుద్ధ పర్యవసానానికి, ఇండియాకు అనిచ్ఛన్న సంబంధమున్నది అందువల్ల యుద్ధం జయప్రదంగా సాగించడానికి అటంకంగా ఉండేదేదైనా, బొత్తిగా జాతీయ విరుద్ధమైనదన్నారు

బ్రిటిషు ప్రభుత్వాన్ని బాధపెట్టదలచలేదు, జాలిజు, పాపిజం జయింపజాలని కోపడం లేదని గాంధీగారన్నారుగాని, యుద్ధరూపి జయప్రదంగా సాగడానికి శాసనోల్లంఘనము యెలా

(6 వ పేజీ చూడుడు)

హిందూ మహాసభ భావి కార్యక్రమము

మధుర సభా తీర్మానము

అస్పృశ్యులకు సమాన హక్కులు

హిందువులకు సావర్కారుగారి ఉద్బోధ

సభ సమాప్తము

మధుర, డిశంబరు 30 —

హిందూ మహాసభవారి కార్యక్రమమును గూర్చి మధుర సభనారు కేడొక ముఖ్యతీర్మానము గావించిరి సైన్యము, నావికాదళము, విమానదళములలోనికి సాధ్యమైనంత మంది హిందువులు ప్రవేశింపవలెననియు, హిందువులు యుద్ధసామగ్రిని తయారు చేయుటకును, యంత్రములు తయారు చేయుటకును తగిన తర్ఫీదు పొందవలెననియు, పాఠశాలలలో నిర్బంధ సైనిక శిక్షణ ఉండవలెననియు, రామసేవలు నిర్మింపబడవలెననియు, విదేశ దాడులను, దేశములో ఆరాజకమును ప్రతిఘటించుటకు హిందువులు యెక్కువగా సివిక్ గార్డులుగాను, విమాన రక్షణ సిబ్బందిగను చేరవలెననియు తీర్మానము కోరెను ఈ సివిక్ గార్డులు జాతీయోద్యమమునకు ప్రతికూలము గాను, హిందువుల క్షేమమునకు ప్రతికూలము గాను ఉపయోగింపబడరాదని తీర్మానము కోరెను విదేశస్తులను బాయికొటుచేసి, గ్రామ పరిశ్రమలను స్థాపింపవలెను గాబోవు జనాభా లెక్కలలో హిందువుల సంఖ్య సరిగా తెల్పుటకు యేర్పాటులు చేయవలెన కొండజాతివారుకూడ హిందువులలో చేర్చబడవలెను అని తీర్మానము కోరెను

సావర్కారుగారి ప్రతిపాదనము

ఈతీర్మానము అధ్యక్షుడు ప్రతిపాదించెను సభవారు ప్రారంభింపగల ప్రత్యేకచర్యలో పాల్గొనజాలనివారు ఈకార్యక్రమము సఫలం చేయవచ్చునని సావర్కారుగారు చెప్పిరి. హిందువులలో శుద్ధీకరణమునకు జె దినవారైనను హిందువులగా తాము రిజిస్టరు చేసుకొనవలెనని ఆయన చెప్పెను.

తీర్మానము ఏకగ్రీవముగా నామోదింపబడెను.

క్రిమినల్ ట్రైబ్సు ఆక్టు

క్రిమినల్ ట్రైబ్సు ఆక్టు అమానవము, అవమానకరమునను శాసన మగుటచే వెంటనే దానిని రద్దు చేయవలెనని మరియొక తీర్మానము కోరెను దక్షిణ దేశమునందలి కల్లరులు, మరవర్లు, ఆంధ్రదేశమునందలి ఏకారులు, దొమ్మరులు, శబరులు పూర్వమునుండియు క్షత్రియజాతులుగా నుండిరనియు, చోళ, విజయనగరరాజుల కాలమున సేవలో ఎక్కువగా పాల్గొనుచుండిరనియు తీర్మానము తెలిపెను

తీర్మానము ఆమోదింపబడెను

హిందువులకు అభిమానము

హిందూ యజమానులు, హిందువులకు అభిమానము జూపి పనులివ్వవలెననియు, గృహపరిశ్రమలు స్థాపింపవలెననియు, హిందువులు హిందూదుకాణములనుండే కొనవలెననియు మరియొక తీర్మానము గావింపబడెను

క్షత్రజాతులు, క్షత్రజాతులు కానివారు

క్షత్రజాతులకు క్షత్రజాతులు కానివారికి చూపబడుచున్న వివక్షణను తొలగింపవలెను. ప్రతిరాష్ట్రమునందు హిందువులు తమ సంఖ్యకు తగినట్లుగా సైన్యములో ప్రాతినిధ్యమును సంపాదింపవలెను అని మరియొక తీర్మానము కోరెను

హిందూధర్మదాయముల నేర్పరుపవలెను

హిందూ విజ్ఞానశాస్త్రపరమునకను, హిందూ సంస్థలనిర్వహణ మునకును ట్రస్టులేర్పరుపవలెను. సామాన్యవిద్యతో బాటు హిందూవైజ్ఞానిక విద్య పాఠశాలలలో నేర్పగవలెను. హిందువులు పెద్దగానున్న తావులలో యితరమతముల తోడికి జనులనుమార్చు పాఠశాలల నేర్పరచవలెనని వ్యవహారు, అని మరియొక తీర్మానము కోరెను

స్వస్తికాచిహ్నము

ప్రస్తుతము హిందూసభవారు ఉపయోగించుచున్న స్వస్తికచిహ్నము ప్రాచీన స్వస్తికవలె లేకుండుటచే దానిలో మార్పులు చేయుటకు ఒక కమిటీ యేర్పరుపబడెను

అస్పృశ్యతా నివారణము

హిందూసంఘమునందు అస్పృశ్యతను తొలగించుటకై హిందువులు తీవ్రప్రయత్నములు గావింపవలెను ఇతరహిందువులతో బాటు అస్పృశ్యులనువారికి పాంథుకు, పౌరహక్కు, రాజకీయహక్కు లొసగవలసిన అవశ్యకతను ప్రజలకు తెలుపవలెను, అను తీర్మానమును అధ్యక్షుడు స్వయముగా ప్రతిపాదించెను. హిందువుల వందరిని సమానముగాచూచుట హిందూపథి ఆవశ్యకమనియు, అన్ని వ్యవహారములలోను అస్పృశ్యులకు సమాన హక్కు లొసగవలెననియు సావర్కారుగారు చెప్పిరి తీర్మాన మామోదింపబడెను.

సైనిక పాఠశాల స్థాపనము

పిలైనస్థలము లన్నిటియందును మిలిటరీ పాఠశాలను, నౌకా విమానపాఠశాలను స్థాపింపవలెనను తీర్మానము అంగీకరింపబడెను

అధ్యక్షునికి వందనములు

కొత్తగా కార్యదర్శిగా నెన్నుకొనబడిన డా॥ వరదరాజులు నాయుడుగారు తమిళములో మాటాడుచు సవర్కారుగారు దేశమునకై చేసిన మహత్యాగము నుగ్గడించి ఆరోగ్యము సరిగా లేకపోయినను ఆయన యింకేదూరము వచ్చి సభా కార్యక్రమమును జయప్రదముగా నిర్వహించు టెంతయు ముదావహమని ఆయన చెప్పెను. ఈ క్లిష్ట సమయమున మహాసభలో చేయుచున్న వారందరు తోడ్పడవలెనని ఆయన కోరెను. రామసేవ్ వాంటీరు దళముల సేవను కొయాయుగా గుర్తించిరి

సవర్కా, సగ్గారి లాంగ్రోం

మధురస

తా

కే

బా

క్రిపి నాయక దామోదర సవర్కారుగారు ఉద్బోధించిరి పాకిస్థాను కోరుచుండిన మహమ్మదీయులు తమ సంస్థపట్ల మంచి కట్టుదిట్టము లేర్పరచుకొని దేశములో గొప్ప ప్రచారము సాగించుచుండిరి. ఈ కారణమున హిందువులకు పాకిస్థాను మహోపద్రవ కారిగా నుండెను. హిందూవిజ్ఞానమునకు ఆశ్రయములను పాకిస్థాను వేరుపరుచుగా నుండెను. హిందువులందరు ఒకసంస్థలో నేర్పడైనతప్ప హిందువులకు ముక్తిలేదు. మహమ్మదీయులు సరోగుణకై హిందూదేశమునకు చెలువలనున్న మహమ్మదీయ రాజ్యములవైపు తమ దృష్టులు నిలుపుచుండిరి. కాని హిందువులకు హిందూస్థానము తప్ప తోడ్పడగల దేశమేదియు లేదు. హిందూ ఉద్యమము హిందూస్థానములలోనికి గూడ వ్యాపింపజేయవలెను హిందూసభ యేర్పడినప్పటినుండియు హిందువులలో ఉత్సాహము కాలక్రమేణ వృద్ధియగుచుండెను. హిందువులు తమ పుణ్యమును మేలు వృద్ధిచేసి హిందూస్థానమును హిందువులదనట్లు చేయవలెను. భారతదేశమునుయొక్క ఏకత్వమునకు భంగము కలుగకుండ చేయవలెను. హిందూ సంఘటనము కొరకును, హిందూమతస్థాపనకొరకును యెట్టి త్యాగమునకైనను హిందువులు వెనుదీయరాదు అని సవర్కారుగారు చెప్పిరి.

హిందూస్థాన్ జిందాబాదు అను కేకలు మారుమ్రోగుచుండ సభ సమాప్తమయ్యెను. సేకుస్థలలో 20 వేలమంది యుండిరి.

సభాంతమున బరోడా అర్యకన్యాశాలయు వారికలు వ్యాయామ ప్రదర్శనము గావించిరి.

ఈ సభవారు నేటి ఉదయము రహస్యముగా శ్రీ సవర్కారుగారి అస్వస్థతను పురస్కరించి జబ్బులవల మరుగుగా సభా పనిచేయజాలరన్న శ్రీ పరాంజపైగారి సహాయము చేయుటకు డా॥ మూంజే గారిని ప్రెసిడెంటుగా డా॥ శ్యామప్రసాదు ముఖర్జీగారి నెన్నుకొనిరి మధుర మహాసభ నిర్వహించడము డా॥ వరదరాజులు నాయుడుగారు ఈ సంవత్సరము జనరల్ కార్యదర్శిగా నెన్నుకొనబడిన అస్తోష్ లాహిరీగారున, జీ వి కేటికారుగారును కార్యదర్శులగాను, లాల్ జారాయణదత్తుగారు కోశాధికారిగాను, డా॥ మూంజే, సర్ మన్మథనాథముఖర్జీ, భాయ్‌పరమానందు, దివాన్ బహదూర్ శాస్త్రి, ఎల్ బి. భోపట్‌కారు, కర్దీకారులు ఉపాధ్యక్షులుగను ఎన్నబడిరి

శాబోవు సభ బీహారులో జరుగును.

(ఆ. ప్రె)

Printed & Published by Sambhu Prasad, at the Andhra Patri, Press 6 & 7, Thambu Chetty St, Mac s.